# యెహోషువ గ్రంథ ధ్యానము

రచయిత :

**టి.పి. వరప్రసాద రెడ్డి**

పబ్లిషర్స్ :

**షాలోమ్ క్రిస్టియన్ అసెంబ్లీ**

1/183, విద్యానగర్, JNTUC పోస్టాఫీసు,

అనంతపురము - 515 002. (ఏ.పి.), సౌత్ ఇండియా

సెల్ : 9440285883, 9440669494

# విషయసూచిక

1) యెహోషువ గ్రంథము
2) యెహోషువ గ్రంథ పరిచయము
3) యెహోషువ గ్రంథ విభజన
4) 1అ. పాలస్తీనా ప్రవేశమునకు యెహోషువ మరియు ప్రజల సిద్ధపాటు
5) 2అ. దేశమును వేగుచూచుట
6) 3అ. ప్రయాణ ప్రారంభము-ప్రజలు యాజకులు యోర్దానును దాటుట
7) 4అ. యాజకులు యోర్దానును దాటుట - యోర్దాను తిగిరి గెట్లమీద పారుట
8) 5అ. పాలస్తీనాలోని గిల్గాలు పట్టణములో ప్రవేశించుట
9) 6-12అ. పాలస్తీనాను పట్టుకొనుట
10) 6-8 అ. 3 మధ్య దేశములను పట్టుకొనుట
11) 6అ. యెరికో పట్టణమును పట్టుకొనుట
12) 7అ. హాయిలో ఓడిపోవుట - పాపముచే పట్టుబడుట
13) 8అ. హాయి పట్టణము పట్టబడి తగులబెట్టబడుట
14) 9-10అ. 13 దక్షిణ దేశములను పట్టుకొనుట
15) 9అ. ఇశ్రాయేలీయులు మోసపోయి గిబియోనీయులతో సంధి చేసికొనుట
16) 10అ. 13 దక్షిణ దేశములను పట్టుకొనుట
17) 11అ. 15 ఉత్తర దేశములను పట్టుకొనుట
18) 12అ. పట్టబడిన దేశముల వివరములు
19) 3) 13-19 అధ్యా. పాలస్తీనాను పంచుకొనుట
20) 13అ. యోర్దాను అద్దరిని రూబెను, గాదు, మనష్షే అర్థగోత్రములకు స్వాస్థ్యము
21) 14అ. కాలేబుకు స్వాస్థ్యము పంచుట
22) 15అ. యూదా గోత్రికులకు స్వాస్థ్యము పంచుట
23) 16అ. ఎఫ్రాయిము గోత్రికులకు స్వాస్థ్యము పంచుట
24) 17అ. మనష్షే అర్ధ గోత్రికులకు స్వాస్థ్యము పంచుట
25) 18అ. బెన్యామీను గోత్రికులకు స్వాస్థ్యము పంచుట
26) 19అ. మిగిలిన ఆరు గోత్రములకు స్వాస్థ్యము పంచుట
27) ఇశ్రాయేలీయులు యెహోషువకు స్వాస్థ్యమిచ్చుట
28) 4) 20-24అ. పాలస్తీనాలోని ప్రత్యేకతలు
29) 20అ. 6 ఆశ్రయ పురములను ప్రత్యేకించుట
30) 21అ. లేవీయులకు 48 పురములను ప్రత్యేకించుట
31) 22అ. యోర్దానుకు తూర్పువైపు వున్న 2 1/2 గోత్రికుల ప్రత్యేకత
32) 23అ. యోర్దానుకు పడమర వైపున వున్న 9 1/2 గోత్రికుల ప్రత్యేకత
33) 24అ. యెహోషువ ప్రత్యేకత - ప్రజల ప్రత్యేకత
34) గమనిక :- పాలస్తీనాలో స్వాస్థ్యముగా పొందిన రాజ్యములలో స్వాధీనపరచుకొనని పట్టణముల వివరములు చెప్పబడినవి

# యెహోషువ గ్రంథము

మోషే పంచకాండముల తరువాత యెహోషువ నుండి ఎస్తేరు వరకు 12 పుస్తకములు ఇశ్రాయేలీయుల చరిత్రను తెలుపుతాయి. యెహోషువ గ్రంథము పంచకాండములకు ఇశ్రాయేలీయుల చరిత్రను కలుపుచున్నది. మూడు ముఖ్యమైన యుద్ధముల ద్వారా కనానును జయించుట ఈ పుస్తకము యొక్క సారాంశము. యెహోషువ నాయకత్వంలో దాదాపుగా 31 మంది శత్రురాజులతో ఇశ్రాయేలీయులు యుద్ధము చేసి జయించిరి. రాజు, రాజ్యము అను పదములు ఈ గ్రంథమందు 120 సార్లు కనబడతాయి. విజయము సైన్యబలము మీద కాదుగాని, దేవుని మీద ఉన్న విశ్వాసము, దేవుని వాక్యమునకు, దేవుని చిత్తమునకు లోబడుట ద్వారా సాధ్యము అని ఈ పుస్తకము నిరూపించుచున్నది. కనానును జయించుటలో ఇశ్రాయేలీయుల నాయకుడు యెహోషువ అయినప్పటికి నిజముగా జయమిచ్చిన వాడు దేవుడే అని ఈ గ్రంథము తెలుపుచున్నది.

ద్వితీ 31:7-8వ మోషే యెహోషువను పిలిచి నీవు నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. యెహోవా ఈ ప్రజలకిచ్చుటకు వారి పితరులతో ప్రమాణము చేసిన దేశమునకు నీవు వీరితో కూడా పోయి దానిని వారికి స్వాధీన పరచవలెను. నీ ముందర నడుచువాడు యెహోవా, ఆయన నీకు తోడైయుండును. ఆయన నిన్ను విడువడు, నిన్ను ఎడబాయడు. భయపడకుము. విస్మయమొందకుమని ఇశ్రాయేలీయులందరి యెడల అతనితో చెప్పెను.

## 1-5 అధ్యాయములు – పాలస్తీనాలో ప్రవేశము

యెహోషువ మొదటి అధ్యాయములో 1) నీవు లేచి 2) నీవును ఈ జనులందరు ఈ యొర్దాను నదిదాటి 3) నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి అన్నాడు. దేవుని ఆజ్ఞ లేవాలి, దాటాలి, వెళ్ళాలి. ఆలాగే యెహోషువ ప్రజలు ప్రయాణమునకు సిద్ధమయ్యారు. యెహోషువ రెండవ అధ్యాయములో ఇద్దరు వేగులవారిని దేశము చూచి రమ్మని పంపాడు. వారు ప్రయాణమై వేశ్యయైన రాహాబు ఇంట చేరి దేశమును వేగు చూచారు. రాహాబు యెహోవా రక్షణయందు విశ్వాసముంచినది. వేగువారిని కాపాడి తన ఇంటి వారి రక్షణకై వేడుకొన్నది. వారిచ్చిన ఎర్రని దారమును కిటికీకి కట్టినది. యెహోషువ మూడవ అధ్యాయములో ప్రయాణము ప్రారంభించి మందసమును మోయుచు యాజకుల కాళ్ళు యొర్దాను నడుమనుండగా ప్రజలు యొర్దానును దాటిరి. యెహోషువ నాల్గవ అధ్యాయములో యాజకులు యొర్దాను నదిని దాటిరి. నది మునుపటివలె గట్ల మీద పొరలి పారెను. యెహో 4:8 వచనములో యాజకులు నిలిచిన నది నడుమ పన్నెండు

రాళ్ళు జ్ఞాపికలుగా తెచ్చి యాజకులు బసచేయు చోట గిల్గాలులో పాతిపెట్టిరి. యెహో 4:9వ యెహోషువ నిబంధన మందసమును మోయు యాజకుల కాళ్లు యోర్దాను నడుమ నిలిచిన చోట పండ్రెండు రాళ్లను నిలువబెట్టించెను. యెహోషువ ఐదవ అధ్యాయములో కనానులోని గిల్గాలులో ప్రవేశించిరి. కత్తి దూసిన సేనాధిపతిగా ప్రభువు కనిపించగా యెహోషువ సాష్టాంగ పడ్డాడు. నీవు నిలిచిన భూమి పరిశుద్ధమైనదని నీ చెప్పులు విడువవలెనని దూత చెప్పగా యెహోషువ తన చెప్పులు విడిచిపెట్టాడు. దీని భావము సేవా జీవితమునకు పరిశుద్ధత ముఖ్యమని గుర్తించాలి. నీ చెప్పులు విడుచుట నీ ఉద్దేశములను విడిచి దేవుని చిత్తప్రకారము సేవ చేయాలి.

## 6–12 అధ్యాయములు : పాలస్తీనాలోని 31 దేశములను పట్టుకొనుట

యెహోషువ ఆరవ అధ్యాయములో రాహాబు ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నుండి వచ్చినప్పుడు యెహోవా ఎర్ర సముద్రపు నీరును ఏలాగు ఆరిపోచేసెనో, యోర్దాను తీరమున నున్న అమోరీయుల యిద్దరు రాజులైన సీహోనుకును ఓగుకును ఏలాగు నిర్మూలము చేసితిరో ఆ సంగతి మేము వింటిమి, మేము వినినప్పుడు మా గుండెలు కరిగిపోయెను అన్నది (యెహో 2:10-11). యెహో 24:11-12లో యెహోవా మీరు యోర్దాను దాటి యెరికో దగ్గరకు వచ్చినపుడు యెరికోకు యజమానులగు అమోరీయులు పెరిజ్జీయులు కనానీయులు హిత్తీయులు, గిర్గాషీయులు, హివ్వీయులు యెబూసీయులనువారు మీతో యుద్ధము చేయగా నేను వారిని మీ చేతికప్పగించితిని. యెరికోలో యుద్ధము చేయకయే పట్టణము చుట్టూ తిరిగి కేకలు వేయుచు, బూరలు వూదుట ద్వారా యెరికో ప్రాకారము పడిపోయినది. పట్టణము పట్టబడినది. ఏడవ అధ్యాయములో ఆకాను శపితమైన వాటిని దొంగిలించి తీసుకొన్నాడు. యెహోషువ యుద్ధ విషయమై ప్రభువుకు ప్రార్థించి ఏ రీతిగా చేయాలో తెలిసికొన్నవాడు కాదు. కనుక ఆకాను అను ఒకడు అవిశ్వాసమును బట్టి, శపితమైన వాటిని తీసుకొని పాపము చేసినందున పాపమును బట్టి హాయి మీదకు యుద్ధమునకు వెళ్ళి ఓటమిపాలైరి. తదుపరి ఆకాను కుటుంబము, అతనికి కలిగినది, అతని శపితమైన సంపాదన అంతయు నాశనమాయెను. ఎనిమిదవ అధ్యాయములో ప్రభువు నడిపించినట్లు యుద్ధము చేయగా దేవుడు హాయిపై జయమిచ్చుటను గమనించాలి. తొమ్మిదవ అధ్యాయములో గిబియోనీయులు సంధి చేసికొనుటకు రాగా గిబియోనీయులతో సంధి విషయమై యెహోషువ దేవుని ప్రార్థించి దేవుని చిత్తము తెలిసికోవాలి. దేవుని సెలవులేకయే గిబియోనీయులతో సంధి చేసుకొనుట తప్పు. పదియవ అధ్యాయములో దక్షిణ దేశపు ముఖ్యులగు ఐదుగురు రాజులను మిగిలిన దక్షిణ దేశపు రాజులందరిని

ఓడించి, సంహరించి ఆ రాజ్యములను పట్టుకొన్నాడు. ప్రార్థించి సూర్యచంద్రులను ఒక దినము ఆపాడు. పదకొండవ అధ్యాయములో ఉత్తర దేశపు రాజులందరిని ఓడించి, సంహరించి ఆ రాజ్యములను పట్టుకొన్నాడు. పండ్రెండవ అధ్యాయములో పట్టబడిన 31 రాజ్యముల పేరులు చెప్పబడినవి. దేశమును పట్టుకొనుట ముగించబడినది.

## 13–19 అధ్యాయములు – పట్టబడిన రాజ్యములను పంచిపెట్టుట

పదమూడవ అధ్యాయములో యొర్దానుకు తూర్పువైపున ఉన్న రెండున్నర గోత్రములకు ముందుగా మోషే ఇచ్చిన స్వాస్థములు చెప్పబడినవి. పదునాల్గవ అధ్యాయంలో యూదా గోత్రీయుడగు కాలేబుకు స్వాస్థ్యము ఇవ్వబడినది. పదునైదవ అధ్యాయంలో కాలేబు జయము మరియు యూదా గోత్ర స్వాస్థ్యము చెప్పబడినది. పదహారవ అధ్యాయంలో ఎఫ్రాయిము గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (5వ) చెప్పబడినది. పదిహేడవ అధ్యాయంలో మనష్షే అర్ధగోత్రమునకు స్వాస్థ్యము పంచుట (1వ) చెప్పబడినది. పదునెనిమిదవ అధ్యాయంలో బెన్యామీను గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (11వ) చెప్పబడినది. పంతొమ్మిదవ అధ్యాయములో జెబూలూనీయులకు కలిగిన స్వాస్థ్యము పండ్రెండు పట్టణములు, ఇశ్శాఖారీయులకు కలిగిన స్వాస్థ్యము పదిహేడు పట్టణములు, ఆషేరీయులకు కలిగిన స్వాస్థ్యము ఇరువది రెండు పట్టణములు, నఫ్తాలీయులకు కలిగిన స్వాస్థ్యము పందొమ్మిది పట్టణములు. దానీయులకు కలిగిన స్వాస్థ్యము పదునెనిమిది పట్టణములు చెప్పబడినవి. పండ్రెండు గోత్రములకు స్వాస్థ్యము పంచి పెట్టబడి ముగించబడినది.

## 20–24 అధ్యాయములు – పాలస్తీనాలోని ప్రత్యేకతలు

20వ అధ్యాయములో నరహంతకుల కొరకు ఆరు ఆశ్రయ పురములను ప్రత్యేకించుట కలదు.

21వ అధ్యాయములో లేవీయులకు 48 పట్టణములు వాటి పొలములు ప్రత్యేకించబడి ఇవ్వబడినవి.

22వ అధ్యాయములో రెండున్నర గోత్రముల ప్రత్యేకత. గొప్ప బలిపీఠము – 10వ.

23వ అధ్యాయములో తొమ్మిదిన్నర గోత్రములవారు ఈ దేశజనములను హత్తుకొనకుండా ప్రభువుతో ఐక్యముగా వుండుట అను ప్రత్యేకత – 13వ.

24వ అధ్యాయములో ఇశ్రాయేలీయుల చరిత్ర – యెహోషువ ప్రత్యేకత – ప్రజల ప్రత్యేకత.

**ముగింపు :–** ఈ దినములలో యెహోషువ వంటి ధైర్యశాలులు, సూర్యుడా నీవు నిలువమని ప్రార్థనాశక్తి చేత సూర్యచంద్రులను ఆజ్ఞాపించగలవారు, కాలేబువలె నిండు మనసుతో

దేవుని అనుసరించు విశ్వాస వీరులు కావాలి. నిర్ణీత రాబడి లేకయే కేవలము దేవునిపై ఆధారపడి సేవచేసిన లేవీయులు, అహరోను సంతతి వారిని గూర్చిన విషయాలు యెహో 14, 15, 20, 21 అధ్యాయములలో చూడగలము.

ఈ గ్రంథము ధ్యానించు నిన్ను దేవుడు అటువంటి పరిచర్యకై పిలిస్తే నీవు సంతోషముగా అంగీకరించగలవా ?

స్వాధీనపరచుకొనకుండ విడిచిపెట్టిన పట్టణముల ద్వారా కలిగిన నష్టము చివరలో చెప్పబడినది.

## యెహోషువ గ్రంథ పరిచయము

మోషే చనిపోయిన తరువాత దేవుడు యెహోషువతో నీవు మరియు ఇశ్రాయేలీయులు యోర్దాను నదిని దాటి పాలస్తీనాలో ప్రవేశించమని క్రీ.పూ. 1400లో సెలవిచ్చాడు. యెహోషువ గ్రంథము 1-5 అ.లో పాలస్తీనాలో ప్రవేశించిరి. యెహోషువ మరియు ప్రజలు 1వ అధ్యాయములో సిద్ధపడి 2వ అధ్యాయములో వేగులవారు రాహాబు యింట దిగి దేశమును వేగుచూచి 3వ అధ్యాయములో పాలస్తీనాకు ప్రయాణమై 4వ అధ్యాయములో యోర్దాను నీరు ఏకరాసిగా నిలువగా నదిని దాటి 5వ అధ్యాయములో పాలస్తీనాలోని గిల్గాలులో ప్రవేశించిరి.

**6-12లో పాలస్తీనాలోని పట్టణములను పట్టుకొనిరి.** 6-8 అధ్యాయాలలో కనాను దేశమందలి 3 మధ్య పట్టణములగు 1) యెరికో 2) హాయి 3) బేతేలులను పట్టుకొనిరి. 9వ అధ్యాయములో యెహోవ సెలవు లేక గిబియోనీయులతో సంధి చేసికొనిరి. రెండవ సమూయేలు 21వ అధ్యాయములో గిబియోనీయుల ద్వారా సౌలు కుటుంబమునకు నష్టము కలిగెను. 9-10 అధ్యాయములలో దక్షిణ దేశములోని 13 పట్టణములు / రాజ్యములను, 11వ అధ్యాయములో ఉత్తర దేశమంది 15 పట్టణములను / రాజ్యములను పట్టుకొనిరి. 12వ అధ్యాయములో పట్టబడిన 31 పట్టణములు / రాజ్యముల వివరములు కలవు.

**13-19 అధ్యాయములలో గోత్రములవారిగా పట్టణములు పంచి పెట్టబడెను.**

లేవీయులకు ఏ స్వాస్థ్యము ఇవ్వబడలేదు. ముందుగా యెహోవా తానే వారికి స్వాస్థ్యమని సెలవిచ్చెను. (13:33వ) 13:14,33వ ప్రకారము యెహోవాకు అర్పించిన హోమములే వారికి స్వాస్థ్యము. ఏ స్వాస్థ్యములేని లేవీయులు నివసించుటకు పురములు వారి పశువుల మేతకు పొలములు ఇవ్వబడినవి. యోర్దాను తూర్పున రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రములకు 13వ అధ్యాయములో స్వాస్థ్యము పంచిపెట్టబడెను. సంఖ్యాకాండము 13వ అధ్యాయములో యూదా గోత్రమునుండి దేశమును వేగుచూచి మంచి సమాచారము

తెచ్చిన కాలేబుకు హెబ్రోను స్వాస్థ్యముగా 14వ అధ్యాములో పంచిపెట్టబడెను. 15వ అధ్యాయములో యూదా గోత్రమునకు, 16వ అధ్యాయములో ఎఫ్రాయీము గోత్రమునకు, 17వ అధ్యాయములో మనష్షే అర్ధ గోత్రమునకు, 18వ అధ్యాయములో బెన్యామీను గోత్రమునకు, 19వ అధ్యాయములో మిగిలిన ఆరు గోత్రములకు స్వాస్థ్యములు పంచిపెట్టబడెను.

**20-24 అధ్యాయములలో పాలస్తీనాలోని ప్రత్యేకతలు కలవు.**

20వ అధ్యాయములో ఆరు ఆశ్రయ పురములు యోర్దాను తూర్పువైపున 1) బేసేరు 2) రామోతు 3) గోలాను. యోర్దాను పడమటి వైపున 4) కేదెషు 5) షెకెము 6) హెబ్రోను ప్రత్యేకించబడినవి. 21 అధ్యాయములలో లేవీయులకు 48 పట్టణములు ప్రత్యేకించబడెను. 22వ అధ్యాయములో యోర్దానుకు తూర్పున ఉన్న రెండున్నర గోత్రముల ప్రత్యేకత కలదు. 23వ అధ్యాయములో యోర్దానుకు పడమట నివసించు తొమ్మిదిన్నర గోత్రముల వారికి ప్రత్యేకత చెప్పబడినది. 24వ అధ్యాయములో ఇశ్రాయేలీయులగత చరిత్ర చెప్పబడి యెహోషువ ప్రత్యేకత, ప్రజల ప్రత్యేకత, యెహోషువ మరణము సమాధి చెప్పబడినవి. పై సంగతులన్నీ 30/25 సంవత్సరముల కాలములో అనగా క్రీ.పూ. 1400-1370/1375 వరకు జరిగినవి. యెహోషువ 110 ఏండ్ల వయసు కలవాడై మరణించి 24:33 వచనము పాతిపెట్టబడ్డాడు. యెహోషువ గ్రంథమును జయముల గ్రంథముగా తలంతురు. కాని పంచిపెట్టబడిన పట్టణములను స్వాధీనపరచుకొనని వాటి విరములు ఈ గ్రంథము చివరలో చెప్పబడినవి. విశ్వాసులు తమ జీవితములో ఆలాగున వుండకూడదని నేర్చుకొందము.

## యెహోషువ గ్రంథ విభజన

గ్రంథకర్త : యెహోషువ  కాలము : క్రీ.పూ. 1400-1375/1370

అధ్యాయముల విభజన 5+7+7+5=24 అధ్యాయములు

### 1) 1-5 అ. పాలస్తీనా ప్రవేశము

1 అ. పాలస్తీనా ప్రవేశమునకు యెహోషువ మరియు ప్రజల సిద్ధపాటు (11వ)

2 అ. దేశమునువేగుచూచుట (1వ)

3 అ. ప్రయాణ ప్రారంభము. ప్రజలు యాజకులు యోర్దానును దాటుట (17వ)

4 అ. యాజకులు యోర్దానును దాటుట - యోర్దాను తిరిగి గెట్లమీద పారుట

5 అ. పాలస్తీనాలోని గిల్గాలు పట్టణములో ప్రవేశించుట (9వ)

## 6-12 అ. పాలస్తీనాను పట్టుకొనుట

6-8అ. 3 మధ్య దేశములను పట్టుకొనుట

6 అ. యెరికో పట్టణమును పట్టుకొనుట (20వ)

7 అ. హాయిలో ఓడిపోవుట - పాపముచే పట్టుబడుట (13వ)

8 అ. హాయి పట్టణము పట్టబడి తగులబెట్టబడుట (21వ)

9 అ. ఇశ్రాయేలీయులు మోసపోయి గిబియోనీయులతో సంధిచేసికొనుట (14,15వ)

10 అ. 13 దక్షిణ దేశములను పట్టుకొనుట (42వ)

11 అ. 15 ఉత్తర దేశములను పట్టుకొనుట.

12 అ. పట్టబడిన దేశముల వివరములు.

## 3) 13-19 అ. పాలస్తీనాను పంచుకొనుట

13అ. యొర్దాను అద్దరిని రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రములకు స్వాస్థ్యము

14అ. కాలేబు స్వాస్థ్యము పంచుట (13వ)

15అ. యూదా గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (20వ)

16అ. ఎఫ్రాయీము గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (5వ)

17అ. మనష్షే అర్థ గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (1వ)

18అ. బెన్యామీను గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (11వ)

19అ. మిగిలిన ఆరు గోత్రములకు స్వాస్థ్యము పంచుట (49వ)

ఇశ్రాయేలీయుల యెహోషువకు స్వాస్థ్యమిచ్చుట (50వ)

## 4) 20-24 అ. పాలస్తీనాలోని ప్రత్యేకతలు

20అ. 6 ఆశ్రయ పురములను ప్రత్యేకించుట (9వ)

21అ. లేవీయులకు 48 పురములను ప్రత్యేకించుట (41వ)

22అ. యొర్దానుకు తూర్పువైపున వున్న 2 1/2 గోత్రీకుల ప్రత్యేకత (29వ)

23అ. యొర్దానుకు పడమర వైపున వున్న 9 1/2 గోత్రీకుల ప్రత్యేకత (6-11వ)

24అ. యెహోషువ ప్రత్యేకత (15వ) - ప్రజల ప్రత్యేకత (24వ)

గమనిక :- పాలస్తీనాలో స్వాస్థ్యముగా పొందిన పట్టణములలో స్వాధీనపరచుకొనని పట్టణముల వివరములు చెప్పబడినవి.

## 1) 1–5 పాలస్తీనా ప్రవేశము

1) 1అ. పాలస్తీనా ప్రవేశమునకు యెహోషువ మరియు ప్రజల సిద్ధపాటు (11వ)
2) 2 అ. దేశమును వేగుచూచుట (1వ)
3) 3 అ. ప్రయాణ ప్రారంభము– ప్రజలు యాజకులు యోర్దానును దాటుట (17వ)
4) 4 అ. యాజకులు యోర్దానును దాటుట – యోర్దాను తిరిగి గట్ల మీద పారుట
5) 5 అ. పాలస్తీనాలోని గిల్గాలు పట్టణములో ప్రవేశించుట (9వ)

## 1వ అధ్యాయము (3+3+3+3+3+3= 18వ)

**అంశము :– పాలస్తీనా ప్రదేశము యొక్క ప్రవేశము.**

1–9వ యెహోషువ సిద్ధపాటు – 10–18వ ప్రజల సిద్ధపాటు (11వ)

**1–9వ యెహోషువ సిద్ధపాటు :–**

**1–3వ. పాలస్తీనా సరిహద్దులు :– యెహోషువకు దేవుని ఆజ్ఞ. వాగ్దానము :–**

1వ మోషే మృతినొందాడు. ఎంతటివారైనా మృతినొందాలి. మరొకరు రావాలి. దేవుడు తన పరిచర్య కొరకు నూను కుమారుడు ముందుగా మోషే పరిచారకుడుగా ఉన్న యెహోషువను ఎన్నుకొన్నాడు. ఎవరైనా ముందు పరిచారకుడుగా ప్రారంభించి తర్ఫీదు పొందాలి. తరువాత దేవుడు తాను వాడుకొను వారిని ఎన్నుకొంటాడు. ప్రతి విషయంలో తానే సెలవిస్తాడు. **ద్వితీ 31:7.** దేవుని ద్వారా బోధించబడినవాడై యెహోషువను పిలిచి నీవు నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. యెహోవా ఈ ప్రజలకిచ్చుటకు వారి పితరులతో ప్రమాణము చేసిన దేశమునకు నీవు వీరితో కూడపోయి దానిని వారికి స్వాధీనపరచవలెను అని చెప్పాడు. సంఖ్యా 13:16లో మోషే నూను కుమారుడైన హోషేయకు యెహోషువ అను పేరు పెట్టెను. హోషేయ, యెహోషువ అను పేరుకు యెహోవా రక్షించును అని అర్థము. గ్రీకు భాషలో యేసు అనునది హెబ్రీ బాషలో యెహోషువ. 2వ. దేవుని ఆజ్ఞలోని మూడు భాగములు. 1) నీవు లేచి, 2) నీవు ఈ జనులందరు ఈ యోర్దాను నదిదాటి 3) నేను ఇశ్రాయేలీయులకిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి అన్నాడు. దేవుని ఆజ్ఞ లేవాలి, దాటాలి, వెళ్ళాలి. 3వ. మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చుచున్నానను దేవుని వాగ్దానము ఎంత గొప్పదో చూడగలము. ఆది 13:14–17లో అబ్రాముతో యెహోవా ఇదిగో నీ కన్నులెత్తి నీవు ఉన్నచోట నుండి ఉత్తరపు తట్టు దక్షిణపు తట్టు తూర్పు తట్టు పడమర తట్టును చూడుము.నీవు లేచియీ దేశము యొక్క పొడుగున వెడల్పున దానిలో

సంచరించుము. అది నీకిచ్చెదనని అబ్రాముతో చెప్పెను. అలాగే మనకును ఇచ్చును, మనతోను స్పష్టముగా చెప్పెను. ప్రక 3:21.

**4-6వ. యెహోషువకు దేవుని వాగ్ధాన వివరము-దేవుడు బలపరచుట:-** లెబానోను మొదలుకొని యూఫ్రటీసు నది వరకును హిత్తీయుల దేశమంతయు పడమట మహా సముద్రము వరకును మీకు సరిహద్దు అని స్పష్టముగా చెప్పాడు. 5 వాగ్ధానముగా నీవు బ్రదుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేకయుండును. నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడైయుండును అన్నాడు. 6 నిన్ను విడువను నిన్ను ఎడబాయను, నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన యీ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవని ధైర్యపరచాడు.

**7-9 వ. ధర్మశాస్త్ర ప్రాముఖ్యత :-** యెహోషువకు దేవుని తోడు, ధైర్యము - అయితే నీవు నిబ్బరము గలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగా నుండి, ధర్మశాస్త్రమంతటి చొప్పున మొదటిదిగా చేయాలి. నీవు నడుచు ప్రతి మార్గమున చక్కగా నీవు దానినుండి కుడికిగాని యెడమకుగాని తొలగకూడదు అనునది రెండవది. ఈ ధర్మశాస్త్ర గ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు అనునది మూడవది దానిలో వ్రాయబడినవాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల అనునది నాల్గవది. అప్పుడు నీవు నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు అన్నాడు. మూడవసారిగా నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము అన్నాడు. దిగులు పడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును అనుటలో దేవుని మూడంతల తోడు ఎంత గొప్పదో అర్థమగుచున్నది.

**10-11వ. ప్రజల సిద్ధపాటు - ప్రజలు ఆహారము సిద్ధపరచుకొనుటకు గూర్చిన ఆజ్ఞ :-** కాగా యెహోషువ ప్రజల నాయకులకు ఈలాగు ఆజ్ఞాపించెను. మీరు పాళెములోనికి పోయి జనులతో ఈ మాట చెప్పుడి. మీరు స్వాధీనపరచుకొనుటకు మీ దేవుడైన యెహోవా మీకిచ్చుచున్న దేశమున స్వాధీనపరచుకొనబోవుటకై మూడు దినములలోగా మీరు ఈ యోర్దానును దాటవలెను. గనుక ఆహారమును సిద్ధపరచుకొనుడి. ముందుగా వేగులవారు వెళ్ళి రాహాబు ఇంటిలో ఉండి దేశమును వేగుచూచి వచ్చిన తరువాత ప్రయాణమునకు సిద్ధపడుచున్నారని గమనించాలి. కనుక మూడు దినములు అనగా దేవుడు మాటలాడినప్పటి నుండి కాదని, వేగులవారు వేగుచూచి వచ్చిన తరువాత ప్రయాణ ప్రారంభానికి ముందు మూడు దినములని తలంచాలి.

**12-15వ. ప్రయాణ విధము :-** రూబేనీయులకు గాదీయులకు మనష్షే అర్ధగోత్రపు వారికి యెహోషువ యీలాగు ఆజ్ఞాపించెను. యెహోవా సేవకుడైన మోషే మీకాజ్ఞాపించిన సంగతి జ్ఞాపకము చేసికొనుడి. ఎట్లనగా మీ దేవుడైన యెహోవా మీకు విశ్రాంతికలుగ జేయుచున్నాడు. ఆయన ఈ దేశమును మీకిచ్చును. మీ భార్యలును, మీ పిల్లలును, మీ ఆస్తియు యోర్దాను అవతల మోషే మీకిచ్చిన యీ దేశమున నివసింపవలెను గాని, పరాక్రమవంతులును శూరులునైన మీరందరు యుద్ధ సన్నద్ధులై మీ సహోదరులకు ముందుగా నది దాటి, యెహోవా మీకు దయ చేసినట్లు మీ సహోదరులకును విశ్రాంతి దయచేయు వరకు, అనగా మీ దేవుడైన యెహోవా వారికిచ్చు దేశమును స్వాధీనపరచుకొను వరకు మీరును సహాయము చేయవలెను. అప్పుడు తూర్పున యోర్దాను ఇవతల మోషే మీకిచ్చిన మీ స్వాస్థ్యమైన దేశమునకు మీరు తిరిగివచ్చి దాని స్వాధీనపరచుకొందురు. సంఖ్యా 26:7 రూబేనీయుల వంశస్థులు వారిలో లెక్కింపబడినవారు 43,370 సంఖ్యా 26:18 గాదీయుల వంశస్థులు; వ్రాయబడినవారి సంఖ్య చొప్పున వీరు 40,500. సంఖ్యా 26:34 మనష్షీయుల వంశస్థులు; వ్రాయబడినవారి సంఖ్య చొప్పున వీరు 52,700. (అర్ధ గోత్రమే తూర్పు వైపున వున్నందున ఇరువదియారు వేలుగా తలంచవచ్చును). సంఖ్యా 26:7,18,34 ప్రకారము రెండున్నర గోత్రములవారు షుమారు ఒక లక్షపది వేలు. కాని యుద్ధమునకు వెళ్ళినవారు యెహోషువ 4:13 ప్రకారము 40,000 మందియే. మిగిలిన 70,000 మంది యుద్ధవీరులు ఇంటివద్ద కుటుంబముల బాధ్యత కలిగివుండిరని తలంచగలము.

**16-18వ. ప్రజల విధేయత - యెహోషువకు అభయమిచ్చుట :-** అందుకు వారు నీవు మాకాజ్ఞాపించినదంతయు మేము చేసెదము. నీవు మమ్ము నెక్కడికి పంపుదువో అక్కడికి పోదుము. మోషే చెప్పిన ప్రతిమాట మేము వినినట్లు నీ మాటవిందుము. నీ దేవుడైన యెహోవా మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుండును గాక. నీ మీద తిరుగబడి నీవు వారికి ఆజ్ఞాపించు ప్రతి విషయములో నీమాట వినినివారందరు మరణశిక్ష నొందుదురు. నీవు నిబ్బరము గలిగి ధైర్యము తెచ్చుకొనుమని యెహోషువకు పన్నెండు గోత్రములవారు ఉత్తరమిచ్చారు.

## 2వ అధ్యాయము (5+5+5+6+3=24వ)

### అంశము :- దేశమును వేగుచూచుట (10వ)

**1-5వ. రాహాబు వేగులవారిని చేర్చుకొనుట :-** 1-3వ. నూను కుమారుడైన యెహోషువ వేగులవారైన యిద్దరు మనుష్యులను పిలిపించి మీరు పోయి ఆ దేశమును ముఖ్యముగా యెరికోను చూడుడని వారితో చెప్పి, షిత్తీమునొద్ద నుండి వారిని రహస్యముగా పంపెను.

వారు వెళ్లి రాహాబను నొక వేశ్యయింట చేరి అక్కడ దిగిరి. దేశమును వేగుచూచుటకు ఇశ్రాయేలీయుల యొద్దనుండి మనుష్యులు రాత్రివేళ ఇక్కడికి వచ్చిరని యెరికో రాజు తెలిసికొని అతడు నీ యొద్దకు వచ్చి నీ యింట చేరిన ఆ మనుష్యులను వెలుపలికి తీసికొని రమ్ము; వారు ఈ దేశమంతటిని వేగుచూచుటకై వచ్చిరని చెప్పుటకు రాహాబునొద్దకు మనుష్యులను పంపాడు. 4-5వ. ఆ స్త్రీ ఆ యిద్దరు మనుష్యులను తోడుకొని వారిని దాచి పెట్టి మనుష్యులు నా యొద్దకు వచ్చిన మాట నిజమే. వారెక్కడనుండి వచ్చిరో నేనెరుగను; చీకటి పడుచుండగా గవిని వేయబడు వేళను ఆ మనుష్యులు వెలుపలికి వెళ్లిరి. వారెక్కడికి పోయిరో నేనెరుగను; మీరు వారిని శీఘ్రముగా తరిమితిరా పట్టుకొందురు అన్నది. హెబ్రీ 11:31 విశ్వాసము బట్టి రాహాబను వేశ్య వేగుల వారిని సమాధానముగా చేర్చుకొని నందున అవిధేయులతో పాటు నశింపక పోయెను. వారెక్కడ నుండి వచ్చిరో ఆమె కనుక్కోలేదు కాబోలు. యాకోబు 2:24-26వ. మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రము కాక క్రియల మూలముననను నీతిమంతుడని యెంచబడునని, మీరు దీనివలన గ్రహించితిరి. అటువలెనే రాహాబను వేశ్య కూడా దూతలను చేర్చుకొని వేరొక మార్గమున వారికి వెలుపలికి పంపివేసినప్పుడు క్రియల మూలముగా నీతిమంతురాలని యెంచబడెను గదా ? ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసమును మృతము.

**6-10వ. రాహాబు ఇశ్రాయేలు దేవుని గూర్చి విని విశ్వాసముంచుట :-** 6-8వ. తన మిద్దె మీదికి ఆ యిద్దరిని వేగులవారిని ఎక్కించి దానిమీద రాశివేసియున్న జనుప కట్టెలో వారిని దాచిపెట్టెను. రాజు యొక్క ఆ మనుష్యులు యోర్దాను దాటు రేవుల మార్గముగా వారిని తరిమిరి; తరుమ పోయిన మనుష్యులు బయలు వెళ్లిన తోడనే గవిని వేయబడెను. నిర్గ 15:16-19వ. ఫరో గుఱ్ఱములు అతని రథములు అతని రౌతులు సముద్రములో దిశగా యెహోవా వారి మీదికి సముద్ర జలములను మళ్లించెను. అయితే ఇశ్రాయేలీయులు సముద్రము మధ్య ఆరిన నేలమీద నడిచిరి. ఈ సంగతి రాహాబు విని దేవునియందు విశ్వాస ముంచినది. వేగులవారిని రక్షించుటకు తన ప్రాణమును అలక్ష్యము చేసినది. 8అ. వేగులవారు పండుకొనక మునుపు, ఆమె వారున్న మిద్దెమీదికెక్కి వారితో ఇట్లనెను. 9-10వ. యెహోవా ఈ దేశమును మీకిచ్చుచున్నాడని, మీవలన మాకు భయము పుట్టుననియు, మీ భయము వలన ఈ దేశనివాసులందరికి ధైర్యము చెడుననియు నేనెరుగుదును. మీ యెదుట యెహోవా యెట్లు సముద్రపు నీరును ఏలాగు ఆరిపోచేసెనో, యోర్దాను తీరముననున్న ఆమోరీయుల యిద్దరు రాజులైన సీహోనుకును ఓగుకును మీరేమి చేసితిరో, అనగామీరు వారిని ఏలాగు నిర్మూలము చేసితిరో ఆ సంగతి మేము వినినప్పుడు మా గుండెలు కరిగిపోయెను. మీ దేవుడైన యెహోవా పైన ఆకాశమందు

క్రింద భూమియందు దేవుడే. మీ యెదుట ఎట్టి మనుష్యులకైనను ధైర్యమే మాత్రము ఉండదు. ఆమె ఇశ్రాయేలీయులను గూర్చి అనేక విషయములను వినినది. రోమా 10:17వ. వినుట వలన విశ్వాసము కలుగును. ఈ గ్రంథమును చదువు నీవు క్రీస్తునందు విశ్వాసముంచి రక్షించబడితివా లేదా ? ఎఫె 2:8వ. మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీవలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. యోహాను 20:29 చూడక నమ్మినవారు ధన్యులని చెప్పినట్లు ఆమె చూడకయే నమ్మినది.

**11-15వ. రాహాబు తన కుటుంబీకులను రక్షించుమని వేడుకొనుట:-** నేను మీకు ఉపకారము చేసితిని గనుక మీరును నా తండ్రి యింటికి ఉపకారము చేసి నాకు నిజమైన ఆనవాలును ఇచ్చి నా తండ్రియు నా తల్లియు నా అన్నదమ్ములును నా అక్కచెల్లెండ్రును వారికి కలిగియున్న వారందరును చావకుండ బ్రదుకనిచ్చి రక్షించునట్లుగా దయచేసి యెహోవా తోడని ప్రమాణము చేయుడనెను. అందుకు ఆ మనుష్యులు బదులుగా మా ప్రాణమిచ్చెదము. యెహోవా ఈ దేశమును మాకిచ్చునప్పుడు నిజముగా మేము నీకు ఉపకారము చేసెదమనిరి. ఆమె యిల్లు పట్టణపు ప్రాకారము మీదనుండెను. ఆమె ప్రాకారము మీద నివసించునది గనుక త్రాడువేసి కిటికి ద్వారా వారిని దింపెను.

**16-21వ. రాహాబు వేగుల వారిచ్చిన ఎర్రని దారమును కట్టుట :-** 16-18వ. ఆమె మిమ్మును తరుమబోయనవారు మీకెదురుగా వచ్చెదరేమో, మీరు కొండలకు వెళ్లి తరుమ బోయినవారు తిరిగివచ్చు వరకు మూడు దినములు అచ్చట దాగియుండుడి; తరువాత మీ త్రోవను వెళ్లుడనివారితో అనగా ఆ మనుష్యులు ఆమెతో ఇట్లనిరి. యిదిగో మేము ఈ దేశమునకు వచ్చువారము గనుక నీవు మాచేత చేయించిన యీ ప్రమాణము విషయమై మేము నిర్దోషులమగునట్లు నీవు మమ్మును దించిన ఈ కిటికీకి ఈ ఎఱ్ఱని దారమును కట్టి, నీ తండ్రిని, నీ తల్లిని, అన్నదమ్ములను తండ్రి యింటివారినందరిని నీ యింట చేర్చుకొనుము. 19-21వ. నీ యింటి ద్వారములలోనుండి వెలుపలికి వచ్చువాడుతన ప్రాణమునకు తానే ఉత్తరవాది. మేము నిర్దోషులమగుదుము. అయితే నీయొద్ద నీయింట నున్న యెవనికేగానియే అపాయమైనను తగిలిన యెడల దానికి మేమే ఉత్తరవాదులము. నీవు మా సంగతి వెల్లడి చేసిన యెడల నీవు మాచేత చేయించిన యీ ప్రమాణము విషయములో మేము దోషులము కామనిరి. అందుకు ఆమె మీమాట చొప్పున జరుగునుగాక అని చెప్పి వారిని వెళ్లనంపెను. రోమా 3:25 పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తు యేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా

ఆయనను కరుణా ధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడు యేసునందు విశ్వాసముగల వానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను. ఆమె క్రీస్తునందు తన విశ్వాసమునకు గురుతుగా వారు వెళ్లిన తరువాత ఆమె ఆ తొగరు దారమును కిటికీకి కట్టెను.

**22-24వ. వేగులవారు యెహోషువకు వర్తమానము చెప్పుట :-** వారు వెళ్లి కొండలను చేరి తరుమువారు తిరిగివచ్చు వరకు మూడు దినములు అక్కడ నివసించిరి. తరుమువారు ఆ మార్గమందంతట వారిని వెదకిరిగాని వారు కనబడలేదు. ఆ యిద్దరు మనుష్యులు నది దాటి యెహోషువ యొద్దకు వచ్చి తమకు సంభవించినదంతయు అతనితో వివరించి చెప్పిరి. మరియు వారు ఆ దేశమంత యెహోవా మన చేతికి అప్పగించు చున్నాడు. మన భయముచేత ఆ దేశనివాసులందరికి ధైర్యము చెడియున్నదని యెహోషువతో ననిరి.

## 3వ అధ్యాయము (6+5+6 = 17వ)

**అంశము:- ప్రయాణ ప్రారంభము-మందసము, ప్రజలు యోర్దాను నదిని దాటుట (17వ)**

**1-6వ ప్రయాణ ప్రారంభము:-** 1-3వ. యెహోషువ వేకువను లేచినప్పుడు అతడును ఇశ్రాయేలీయులందరును షిత్తీమునుండి బయలుదేరి యోర్దానుకు వచ్చి దానిని దాటక మునుపు అక్కడ నిలిచిరి.

బైబిలులో ఉదయముననే పెందలకడనే లేచే అలవాటు కలిగిన కొందరిని చూద్దాము.

1. 2 దిన 29:20వ. అప్పుడు రాజైన హిజ్కియా పెందలకడలేచి, పట్టణపు అధికారులను సమకూర్చుకొని యెహోవా మందిరమునకు పోయెను.
2. 1 సమూ 17:20వ. దావీదు ఉదయమున లేచి ఒక కాపరికి గొఱ్ఱెలను అప్పగించి ఆ వస్తువులను తీసికొని యెష్షయి తనకిచ్చిన ఆజ్ఞ చొప్పున ప్రయాణమై పోయెను.
3. కీర్తన 5:3వ. యెహోవా, ఉదయము నా కంఠస్వరము నీకు వినబడును.
4. ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధముచేసి కాచియుందును.
5. కీర్తన 55:17వ. సాయంకాలమున ఉదయమున మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొఱ్ఱ పెట్టుకొందును. ఆయన నా ప్రార్థన నాలకించును.
6. కీర్తన 59:16వ. నీవు నాకు ఎత్తయిన కోటగా ఉన్నావు. ఆపద్దినమున నాకు ఆశ్రయముగా ఉన్నావు. నీ బలమును గూర్చి నేను కీర్తించెదను. ఉదయమున నీ కృపను గూర్చి ఉత్సాహగానము చేసెదను.

7. కీర్తన 88:13వ. “యెహోవా, నేను నీతోనే మనవి చేయుచున్నాను. ఉదయమున నా ప్రార్థన నిన్ను ఎదుర్కొనును”.
8. కీర్తన 90:14వ. ఉదయమున నీ కృపతో మమ్మును తృప్తిపరచుము. అప్పుడు మేము మా దినములన్నియు ఉత్సహించి సంతోషించెదము.
9. కీర్తన 92:2వ. నీ నామమును కీర్తించుట మంచిది. ఉదయమున నీ కృపను ప్రతి రాత్రి నీ విశ్వాస్యతను.....
10. కీర్తన 130:6వ. కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుటకంటే ఎక్కువగా నా ప్రాణము ప్రభువు కొరకు కనిపెట్టుచున్నది.
11. కావలివారు ఉదయము కొరకు కనిపెట్టుటకంటే ఎక్కువగా నా ప్రాణము కనిపెట్టు చున్నది. (రెండవసారి చెప్పబడనది)
12. కీర్తన 143:8వ. నీయందు నేను నమ్మిక యుంచి యున్నాను. ఉదయమున నీ వైపు నా మనస్సు నెత్తికొనుచున్నాను. నేను నడువవలసిన మార్గము నాకు తెలియజేయుము.
13. యిర్మీ 7:13వ. నేను మీతో మాటలాడినను పెందలకడ లేచి మీతో మాటలాడినను మీరు వినకయు, మిమ్మును పిలిచినను మీరు ఉత్తర మియ్యకయు నుండినవారై యీ క్రియలన్నిటిని చేసితిరి.
14. నేను అనుదినము పెందలకడ లేచి సేవకులైన నా ప్రవక్తలను మీ యొద్దకు పంపుచు వచ్చితిని.
15. యిర్మీ 11:7వ. ఐగుప్తులోనుండి మీ పితరులను రప్పించిన దినము మొదలుకొని నేటివరకు నేను గట్టిగాను చెప్పుచు వచ్చితిని; నా మాట వినుడి అని పెందలకడ లేచి చెప్పుచు వచ్చితిని.
16. యిర్మీ 25:3వ. నేను పెందలకడలేచి మీకు ఆ మాటలు ప్రకటించుచు వచ్చినను మీరు వినకపోతిరి.
17. యిర్మీ 25:5వ. యెహోవా పెందలకడలేచి ప్రవక్తలైన తన సేవకులనందరిని మీ యొద్దకు పంపుచు వచ్చినను మీరు వినకపోతిరి.
18. యిర్మీ 26:5వ. మీరు నా మాటలు విని నేను మీకు నియమించిన ధర్మశాస్త్రము ననుసరించి నడుచుకొనుడనియు, నేను పెందలకడలేచి పంపుచున్న ప్రవక్తల మాటలను అంగీకరించుడి.

19. యిర్మీ 29:18వ. నేను పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకుల చేత పంపిన మాట ఆలకింపకపోయిరి.
20. యిర్మీ 32:33వ. నేను పెందలకడ లేచి వారికి బోధించినను వారు నా బోధ నంగీకరింపకపోయిరి.
21. యిర్మీ 35:14వ. అయితే నేను పెందలకడ లేచి మీతో మాటలాడినను మీరు నా మాట వినకున్నారు.
22. యిర్మీ 33:15వ. మరియు పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకులనందరిని మీయొద్దకు పంపుచు...
23. యిర్మీ 44:4వ. మరియు నేను పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకులందరిని మీయొద్దకు పంపుచు...

మూడు దినములు అయిన తరువాత నాయకులు పాళెములో తిరుగుచు జనులకు ఈలాగున ఆజ్ఞాపించిరి. మీరు దేవుడైన యెహోవా నిబంధన మందసము యాజకులైన లేవీయులు మోసికొనిపోవునప్పుడు మీరున్న స్థలములో నుండి బయలుదేరి దాని వెంబడి వెళ్ళవలెను. 4-6వ. వారు పరిశుద్ధపరచుకొని ప్రయాణము చేయాలి. మీకును దానికిని దాదాపు రెండువేల కొలమూరల యెడముండవలెను. మీరు వెళ్లత్రోవ మీరింతకు ముందుగా వెళ్ళినది కాదు. మీరు దానిని గురుతు పట్టవలెను. గనుక ఆ మందసముకు సమీపముగా మీరు నడవరాదు. 1 పేతు 1:14. నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరు పరిశుద్ధులై యుండుడని వ్రాయబడిన ప్రకారము ప్రభువు అందరిని పరిశుద్ధపరచుకొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను. (లేవీ 11:44వ. నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచు కొనవలెను) యెహోషువ రేపు యెహోవా మీ మధ్య అద్భుత కార్యములను చేయును గనుక మిమ్మును మీరు పరిశుద్ధపరచు కొనుడని జనులకు ఆజ్ఞ ఇచ్చెను. 1 పేతురు 1:15-16వ. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞాన దశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక, మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి. మీరు మందసము ఎత్తికొని ప్రజల ముందర నడువుడని యాజకులకు అతడు సెలవియ్యగా వారు నిబంధన మందసమును ఎత్తికొని ప్రజల ముందర నడచిరి.

**7-11వ. యాజకులు మందసమును ఎత్తుకొనగా ప్రజలు ముందర నడిచి వెళ్ళుట:-** యెహోవా యెహోషువతో ఇట్లనెను. నేను మోషేకు తోడైయుండినట్లు నీకు తోడైయుందునని

ఇశ్రాయేలీయులందరి యెదుట నిన్ను గొప్ప చేయ మొదలు పెట్టెదను. మీరు యోర్దాను దరికి వచ్చి నిలువుడని మందసమును మోయు యాజకులకు ఆజ్ఞాపించుము. కాబట్టి యెహోషువ మీరు ఇక్కడికి వచ్చి మీ దేవుడైన యెహోవా మాటలు వినుడని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించి వారితో యిట్లనెను. సర్వలోకనాథుని మందసము మీకు ముందుగా యోర్దాను దాటబోవుచున్నది. గనుక జీవముగల దేవుడు మీమధ్య నున్నాడని ఆయన మీ యెదుట నుండి కనానీయులను, హిత్తీయులను, హివ్వీయులను, పెరిజ్జీయులను, గెర్గేషీయులను, అమోరీయులను, యెబూసీయులను వెళ్లగొట్టుననియు దీనివలన మీరు తెలిసికొందురు.

**12-17వ. రాశిగా నిలిచిన యోర్దాను నది - ప్రజలు నది దాటుట :-** కాబట్టి ప్రతి గోత్రమునకు ఒక్కక్క మనుష్యుని ఇశ్రాయేలీయుల గోత్రములలోనుండి పన్నిద్దరు మనుష్యులను ఏర్పరచు కొనుడి. సర్వలోక నాథుడగు యెహోవా నిబంధన మందసమును మోయు యాజకుల అరికాళ్లు యోర్దాను నీళ్లను ముట్టగానే యోర్దాను నీళ్లు, అనగా ఎగువనుండి పారు నీళ్లు ఆపబడి యేక రాశిగా నిలుచును. కోతకాలమంతయు యోర్దాను దాని గట్లన్నిటి మీద పొర్లిపారును. మందసమును మోయు యాజకులు జనులకు ముందు వెళ్లగా యోర్దానును దాటుటకై జనులు తమ గుడారములలో నుండి బయలుదేరిరి. అప్పుడు ఆ మందసమును మోయువారు యోర్దానులో దిగిన తరువాత యాజకుల కాళ్లు నీటి అంచున మునగానే పై నుండి పారు నీళ్లు బహు దూరమున సారెతానునొద్ద నున్న ఆదామను పురమునకు దగ్గర ఏకరాశిగా నిలిచెను. బొత్తిగా ఆపబడెను. జనులు యెరికో యెదుటను దాటగా మందసము మోయు యాజకులు యోర్దాను మధ్య ఆరిన నేలను స్థిరముగా నిలిచిరి. హెబ్రీ 14:15వ.లో చెప్పబడినట్లు ఆ పిల్లలు రక్త మాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు జీవితకాల మంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను. దీని భావము హెబ్రీ 2:9 ప్రకారము దేవుని కృప వలన క్రీస్తు యేసు ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించినందున మానవులకు రక్షణ కలిగినది. జనులందరు యోర్దానును దాటుట తుద ముట్టువరకు ఇశ్రాయేలీయులందరు ఆరిన నేల మీద వచ్చుట క్రీస్తు మరణమునుబట్టి యోహా 5:24వ. ప్రకారము రక్షించబడినవారు తీర్పులోనికి రాక మరణమునుండి జీవములోనికి దాటుటను సూచించును.

## 4వ అధ్యాయము (5+5+4+5+5 = 24వ.)

### అంశము :- యాజకులు యొర్దాను నదిని దాటుట (22వ.)

**1-5వ. యొర్దాను నడుమ నుండి పంద్రెండు రాళ్లను తెమ్మని చెప్పుట :-**

1-3వ. ప్రతి గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని చొప్పున పన్నిద్దరు మనుష్యులను ఏర్పరచి యాజకుల కాళ్లు నిలిచిన స్థలమున యొర్దాను నడుమ నుండి పంద్రెండు రాళ్లను తీసితెచ్చి, మీరు ఈ రాత్రి బసచేయుచోట గిల్గాలులో వాటిని నిలువబెట్టుడని వారి కాజ్ఞాపించుము. 4-5వ. కావున యెహోషువ ఇశ్రాయేలీయులలో సిద్ధపరచిన పన్నిద్దరు మనుష్యులను, అనగా ప్రతి గోత్రమునకు ఒక్కొక్క మనుష్యుని పిలిపించి వారితో ఇట్లనెను. యొర్దాను నడుమ నున్న మీ దేవుడైన యెహోవా మందసము నెదుట మీరు దాటిపోయి, ఇశ్రాయేలీయుల గోత్రముల లెక్క చొప్పున ప్రతివాడును ఒక్కొక్క రాతిని తన భుజము మీద పెట్టుకొని గిల్గాలునకు తెచ్చి అక్కడ నిలువబెట్టాలి.

యెహో 2:3-4లో మీరు యెహోవా నిబంధన మందసమును యాజకులైన లేవీయులు మోసికొనిపోవుట చూచునప్పుడు మీరున్న స్థలములో నుండి బయలుదేరి దాని వెంబడి వెళ్లవలెనని ఇశ్రాయేలీయులకు చెప్పాడు. మీకును దానికిని దాదాపు రెండు వేల కొల మూరల యెడముండవలెను. రెండు వేల కొలమూరల వెనుక జనులందరు యొర్దానును దాటుట తుదముట్టిన తరువాత యెహోవా యెహోషువతో ఈలాగు సెలవిచ్చెను. ప్రపంచ కాలమానములో రెండువేల కొలమూరల వెనుక, అనగా రెండు వేల సంవత్సరముల వెనుక మానవ పాపములను సిలువపై మోసి పాపక్షమాపణ మనకు ఇచ్చిన క్రీస్తును జ్ఞాపకము చేయును. ఈ రాళ్లు దాని జ్ఞాపకార్థమే.

**6-10వ. యొర్దాను నడుమనుండి జ్ఞాపకార్థమగు రాళ్ళను ఇశ్రాయేలీయులు గిల్గాలుకు తీసుకొని వచ్చుట :-** 6-7వ. ఇకమీదట మీ కుమారులు ఈ రాళ్లెందుకని అడుగునప్పుడు మీరు యెహోవా మందసము నెదుట యొర్దాను నీళ్లు ఏకరాశిగా ఆపబడెను. గనుక యీ రాళ్లు చిరకాలము వరకు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకార్థముగా నుండునని వారితో చెప్పవలెను. అది మీకు ఆనవాలైయుండును. అందుకే దీన్ని చేయవలెను అన్నాడు. 8-10వ. 8వ. యెహోషువ ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు గోత్రముల లెక్క చొప్పున యొర్దాను నడుమ నుండి పంద్రెండు రాళ్లను తీసి తాము గిల్గాలులో బసచేసిన చోటికి తెచ్చి అక్కడ నిలువబెట్టిరి (పాతిపెట్టిరి). మరియు యెహోషువ నిబంధన మందసమును మోయు యాజకుల కాళ్లు యొర్దాను నడుమ నిలిచిన చోట పంద్రెండు రాళ్లను నిలువబెట్టించెను. నేటివరకు అవి అక్కడ నున్నవి. 1 పేతు 2:4 మనుష్యులచేత విసర్జింపబడినను, దేవుని దృష్టికి

ఏర్పరచబడిన అమూల్యమును సజీవమునైన రాయియగు ప్రభువునొద్దకు వచ్చినవారై - అను ఈ వచన ప్రకారము రాళ్ళు క్రీస్తును సూచించుచున్నవి. యొర్దాను నదిలో పాతిపెట్టబడిన రాల్లు మరణించి సమాధి చేయబడిన క్రీస్తుకు సూచించగా, యొర్దాను నడుమ నుండి తీసి గిల్గాలులో పాతిపెట్టబడిన రాళ్ళు పునరుత్థానుడైన క్రీస్తును సూచన. 1 పేతు 2:5వ యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలుల నర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు. ఈ వచన ప్రకారము క్రీస్తును రక్షకుడుగా స్వీకరించిన ప్రతి విశ్వాసి ఒక రాయియే. అలాగైతే ఈ యొర్దాను నడుమ పాతిపెట్టబడిన రాళ్ళు బాప్తిస్మమందు విశ్వాసి పాత బ్రతుకును పాతి పెట్టుటను సూచించును. యొర్దాను నడుమ నుండి పంద్రెండు రాళ్లను తీసి గిల్గాలులో పాతిపెట్టుట పునరుత్థానుడైన క్రీస్తును పోలి నూతన సృష్టిగా చేయబడి ముందుకు సాగుటను సూచించుచున్నది.

**11-14వ. ఇశ్రాయేలీయుల మధ్య గొప్ప చేయబడిన యెహోషువ :-** 11వ. జనులు దాటిన తరువాత వారు చూచుచుండగా యెహోవా మందసము మోయు యాజకులు దాటిరి. 12-13వ. సంఖ్యా 26:7-34వ. ప్రకారము రూబేనీయులు 43,370, గాదీయులు 40,500 మనష్షే అర్ధగోత్రపువారు 26,350 మొత్తము 110580 మంది మోషేవారితో, చెప్పినట్లు వారందరు యుద్ధ సన్నద్దులు కాలేదు. సేనలో ఇంచుమించు నలువది వేల మంది మాత్రమే యుద్ధ సన్నద్దులై యుద్ధము చేయుటకు యొర్దాను నదిదాటి యెరికో మైదానమునకు వచ్చిరి. రాజ్యములను పట్టుకొని, పంచుకొనుటకు ఇశ్రాయేలీయులకు ఇరువది ఐదు సంవత్సరములు పట్టినది. ఈ కాలమంతటిలో రెండున్నర గోత్రముల బాగోగులు చూచుటకై మిగిలిన వారు యొర్దాను అద్దరిని నిలిచియుండిరి. 14వ. ఆ దినమున యెహోవా ఇశ్రాయేలీయులందరి యెదుట యెహోషువ గొప్ప చేసెను గనుక వారు మోషేను గౌరవపరచినట్లు యెహోషువ బ్రతుకు దినములన్నిటను యెహోషువను గౌరవపరచిరి.

**15-18వ. యొర్దాను గట్లమీద పారిన నీరు :-** యెహోవా మందసమును మోయు యాజకులకు యొర్దానులో నుండి యివతలికి రండని ఆజ్ఞాపించుమని యెహోషువతో సెలవియ్యగా యెహోషువ ఆ యాజకుల కాజ్ఞాపించెను. యాజకులు యొర్దాను నడుమ నుండి యెక్కి వచ్చి పొడినేల మీద నిలువగానే యొర్దాను నీళ్లు ఎప్పటివలెనే గట్లన్నిటి మీద పొర్లిపారెను.

**19-24వ. సాక్ష్యార్థమైన రాళ్ళు :-** మొదటినేల పదియవతేది జనులు యొర్దానులో నుండి యెక్కి వచ్చి యెరికో తూర్పు ప్రాంతమందలి గిల్గాలులో దిగగా వారు యొర్దానులో నుండి

తెచ్చిన పండ్రెండు రాళ్లను యెహోషువ గిల్గాలులో సాక్షార్థముగా నిలువబెట్టించి ఇశ్రాయేలీయులతో ఇట్లనెను. రాబోవు కాలమున మీ సంతతివారు ఈ రాళ్లెందుకని తమ తండ్రులను అడుగుదురు. అప్పుడు మీరు ఇశ్రాయేలీయులు ఆరిన నేల మీద ఈ యోర్దానును దాటిరి. ఎట్లనగా యెహోవా బాహువు బలమైనదని ఆయన మరణ నదియగు యోర్దాను నుండి పితరులను దాటించినందుకు జ్ఞాపకముగా ఈ రాళ్ళను చూచినపుడు భూనివాసులందరు తెలిసికొందురు. మీ యెదుట యోర్దాను నీళ్ళను ఎండచేసెనని చెప్పి ఎల్లప్పుడు దేవుడైన యెహోవా యందు ప్రజలు భయభక్తులు నిలుపుటకు, ఇవి గురుతులు అని తెలియపరచవలెను. దీనివలెనే క్రీస్తు మరణ పునరుత్థానములను నమ్మి రక్షించబడి సంఘముగా కూడుకొను మనము ప్రభువు బల్లను 1 కొరిం 11:23-26వ. ప్రకారము జ్ఞాపకము చేసికొనుచు రాబోవు తరములకు ఆయన మరణ పునరుత్థానములను ప్రచురించ వలెను. మన పాపముల నిమిత్తము క్రీస్తు మన శిక్షను భరించి చనిపోయి, సమాధి నుండి లేచుట ద్వారా మనము నీతిమంతులముగా చేయబడి క్రీస్తుతో కూడా పరలోకమందు కూర్చున్న సంగతిని ప్రచురించాలి. ప్రచురించుట అనగా కన్నులకు కట్టినట్లుగా చూపించాలి.

1 కొరిం 11:23-26 వ. నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి 24 దానిని విరిచి యిది మీ కొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. 25 ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్త నిబంధన; మీరు దీని లోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. 26 మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు.

## 5వ అధ్యాయము (3+3+3+3+3 = 15వ.)

### అంశము :- పాలస్తీనాలోని గిల్గాలు పట్టణములో ప్రవేశించుట (9వ)

1-3వ. ఇశ్రాయేలీయులందరు సున్నతి గిరిలో సున్నతి పొందుట :- వారు దాటుచుండగా ఇశ్రాయేలీయుల యెదుట నుండి యెహోవా యోర్దాను నీళ్లను ఎండచేసిన సంగతి యోర్దానుకు పడమటి దిక్కుననున్న అమోరీయుల రాజులు సముద్రము నొద్దనున్న కనానీయుల రాజులు వినినప్పుడు వారి గుండెలు చెదరి పోయెను. ఇశ్రాయేలీయుల భయము చేత వారికి ధైర్యమేమి లేకపోయెను. యెహోవా ఇశ్రాయేలీయులకు సున్నతి చేయించుమని యెహోషువకు ఆజ్ఞాపించగా యెహోషువ రాతి కత్తులు చేయించుకొని సున్నతి గిరి అను స్థలము దగ్గర ఇశ్రాయేలీయులకు సున్నతి చేయించెను.

**4-9వ. సున్నతి అవసరత:-** యెహోషువ సున్నతి చేయించుటకు హేతువేమనగా, ప్రజలు అరణ్యములో యెహోవా మాట వినకపోయినందున యెహోవా మనకు ఏ దేశమునకు ఇచ్చెదనని వారి పితరులతో ప్రమాణము చేసెనో, పాలు తేనెలు ప్రవహించు ఆ దేశమును తాను వారికి చూపింపనని యెహోవా ప్రమాణము చేసియుండెను. గనుక ఐగుప్తులో నుండి వచ్చిన ఆ జనులందరు అవిశ్వాసమును బట్టి నశించువరకు ఇశ్రాయేలీయులు నలువది సంవత్సరములు అరణ్యములో సంచరించుచూ వచ్చిరి. అరణ్య మార్గమందు పుట్టిన వారిలో ఎవరును సున్నతి పొందియుండలేదు. కనుక యెహోషువ సున్నతి గిరి అను స్థలము దగ్గర ఇశ్రాయేలీయులకు సున్నతి చేయించెను. సమస్త జనము సున్నతి పొందుట తీరిన తరువాత తాము బాగుపడువరకు పాళెములోని తమ చోట్ల నిలిచిరి. అప్పుడు యెహోవా నేడు నేను ఐగుప్తు అవమానము మీ మీద నుండకుండా దొరలించి వేసియున్నానని యెహోషువతో ననెను. అందుచేత నేటివరకు ఆ చోటికి గిల్గాలను పేరు.

**10-12వ. గిల్గాలులో దిగి మొదటి పస్కాను ఆచరించుట :-** ఇశ్రాయేలీయులు గిల్గాలులో దిగి ఆ నెల పదునాలుగవ తేదిని సాయంకాలమున యెరికో మైదానములో పస్కా పండుగ ఆచరించిరి. మరునాడు వారు ఈ దేశపు పంటను తినిరి. ఆ దినమందే వారు పొంగకయు వేచబడియున్న భక్ష్యములను తినిరి. వారు ఈ దేశపు పంటను తినుచుండగా మన్నా మాని పోయెను; అటు తరువాత ఇశ్రాయేలీయులకు మన్నా దొరకక పోయెను. ఆ సంవత్సరమున వారు కనాను దేశపు పంటను తినిరి.

**13-15వ. దూత యెహోషువల సంభాషణ :-** యెహోషువ యెరికో ప్రాంతమున నున్నప్పుడు కన్నులెత్తి చూడగా, దూసిన కత్తి చేతపట్టుకొనియున్న ఒకడు యెదుట నిలిచియుండెను; యెహోషువ అతనియొద్దకు వెళ్ళి నీవు మా పక్షముగా నున్నావా, మా విరోధుల పక్షముగా నున్నావా ? అని అడుగగా అతడు కాదు, యెహోవా సేనాధిపతిగా నేను వచ్చి యున్నాననెను. యెహోషువ నేలమట్టుకు సాగిలపడి నమస్కారముచేసి నా యేలినవాడు తన దాసునికి సెలవిచ్చునదేమని అడిగెను. అందుకు యెహోవా సేనాధిపతి - నీవు నిలిచియున్న యీ స్థలము పరిశుద్ధమైనది. నీ పాదరక్షలను తీసివేయుమని చెప్పగా యెహోషువ ఆలాగు చేసెను. ఆరవ అధ్యాయము నుండి యుద్ధములు ప్రారంభమగును. యుద్ధము చేయువాడు యెహోవాయే అనుటకు సూచనగా యెహోవా సేనాధిపతిగా క్రీస్తుయేసు కనపడ్డాడు. పాదరక్షలతో మనము నడుచుదుము. కనుక నీ పాదరక్షలను తీసివేయుమని చెప్పుట నీ ప్రకారము కాక దేవుని చిత్తమెరిగి దాని ప్రకారము యుద్ధము చేయవలెననుటకు సాదృశ్యము.

**6–12 అ. పాలస్తీనాను పట్టుకొనుట**

6–8 అ. మధ్య దేశములను పట్టుకొనుట.

9–10 అ. 13 దక్షిణ దేశములను పట్టుకొనుట.

11 అ. 15 ఉత్తర దేశములను పట్టుకొనుట.

12 అ. పట్టబడిన దేశముల వివరములు

## యెహోషువ గ్రంథములో 6–12 అ. పట్టుకొనుట అను పదములు

యెహోషువ గ్రంథములో 6–12 అధ్యాయములలో పట్టుకొనుట అను పదము 34 సార్లు ఉన్నందున ఈ భాగమునకు పట్టుకొనుట అను శీర్షిక క్రింద ధ్యానించుచున్నాము.

1. యెహో 6:4వ. ఏడవ దినమున ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను పట్టుకొని యేడు మారులు పట్టణము చుట్టు తిరుగుచుండగా ఆ యాజకులు బూరల నూదవలెను.
2. యెహో 6:6వ. ఏడుగురు యాజకులు యెహోవా మందసమునకు ముందుగా పొట్టేలు కొమ్ము బూరలను ఏడు పట్టుకొని నడువవలెనని వారితో చెప్పెను.
3. యెహో 6:8వ. పొట్టేలు కొమ్ము బూరలను ఏడు యెహోవా సన్నిధిని పట్టుకొని సాగుచు, ఆ బూరలను ఊదుచుండగా యెహోవా నిబంధన మందసము వారివెంట నడిచెను.
4. యెహో 6:13వ. ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందుగా నడుచుచు బూరలు ఊదుచు వచ్చిరి.
5. యెహో 6:20వ. ప్రజలందరు చక్కగా పట్టణ ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి.
6. యెహో 7:3వ. హాయి పురమును వేగుచూచి యెహోషువ యొద్దకు తిరిగి వచ్చి జనులందరిని వెళ్లనీయకుము. రెండు మూడు వేలమంది వెళ్లి హాయిని పట్టుకొనవచ్చును.
7. యెహో 7:16 వ. కాబట్టి యెహోషువ ఉదయమున లేచి ఇశ్రాయేలీయులను వారి గోత్రముల వరుసను బట్టి దగ్గరకు రప్పించినప్పుడు యూదా గోత్రము పట్టబడెను.
8. యెహో 7:17వ. యూదా వంశమును దగ్గరకు రప్పించినపుడు జెరహీయుల వంశము

పట్టబడెను. జెరహీయుల పురుషుల వరుసను దగ్గరకు రప్పించినప్పుడు జబ్ది పట్టబడెను.

9. యెహో 7:18వ. యూదా గోత్రములో జెరహు మునిమనుమడును జబ్ది మనుమడును కర్మీ కుమారుడునైన ఆకాను పట్టబడెను.

10. యెహో 7:24వ. వానికి కలిగిన సమస్తమును పట్టుకొని ఆకోరు లోయలోనికి తీసికొనివచ్చిరి.

11. యెహో 8:4వ. ఈ పట్టణమునకు పడమట దాని పట్టుకొన చూచుచు పొంచియుండవలెను.

12. యెహో 6:7వ. లేచి పట్టణమును పట్టుకొనుడి; యెహోవా మీ చేతికి దానినప్పగించును.

13. యెహో 8:8వ. మీరు ఆ పట్టణమును పట్టుకొనినప్పుడు యెహోవా మాట చొప్పున జరిగించి దానిని తగుల బెట్టవలెను.

14. యెహో 8:14వ. యుద్ధము చేయుటకు బయలుదేరిరి. తన్ను పట్టుకొనుటకు పొంచియున్న వారు పట్టణమునకు పడమటి వైపున నుండిన సంగతి అతడు తెలిసికొనలేదు.

15. యెహో 8:18వ. అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను. నీవు చేతపట్టుకొనిన యీటెను హాయి వైపుగా చూపుము.

16. యెహో 8:19వ. అతడు తన చెయ్యి చాపగా పొంచియున్నవారు మాటులో నుండి త్వరగా లేచి పట్టణములో చొచ్చి దాని పట్టుకొని అప్పుడే తగులబెట్టిరి.

17. యెహో 8:21వ. పొంచియున్నవారు పట్టణమును పట్టుకొనియుండుటను పట్టణపు పొగ యెక్కుచుండుటయు యెహోషువయు ఇశ్రాయేలీయులందరును చూచినప్పుడు వారు తిరిగిపోయివారిని హతము చేసిరి.

18. యెహో 8:23వ. వారు హాయిరాజును ప్రాణముతో పట్టుకొని యెహోషువ యొద్దకు తీసికొని వచ్చిరి.

19. యెహో 8:26వ. యెహోషువ హాయి నివాసులందరిని నిర్మూలము చేయువరకు ఈటెను పట్టుకొని చాచిన తన చేతిని తిరిగి ముడుచుకొనలేదు.

20. యెహో 9:11వ. అప్పుడు మా పెద్దలును మా దేశనివాసులందరును మాతో మీరు ప్రయాణము కొరకు ఆహారము చేత పట్టుకొని వారిని ఎదుర్కొనబోయి వారితో మేము మీ దాసులము గనుక మాతో నిబంధన చేయుడి.
21. యెహో 10:1వ. యెహోషువ హాయిని పట్టుకొనిన సంగతి, అతడు యెరికోను దాని రాజును నిర్మూలము చేసినట్టు వినినప్పుడు అతడును అతని జనులును మిగుల భయపడిరి.
22. యెహో 10:28వ. ఆ దినమున యెహోషువ మక్కేదాను పట్టుకొని దానిని దాని రాజును కత్తివాతను హతము చేసెను.
23. యెహో 10:32వ. వారు రెండవ దినమున దానిని పట్టుకొని తాము లిబ్నాకు చేసినట్లే దానిని దానిలో నున్న వారినందరిని కత్తివాత హతము చేసిరి.
24. యెహో 10:35వ. ఆ దినమున దానిని పట్టుకొని కత్తివాతను వారిని హతము చేసిరి. అతడు లాకీషుకు చేసినట్లే దానిలో నున్నవారినందరిని ఆ దినము నిర్మూలము చేసెను.
25. యెహో 10:37వ. దానిని పట్టుకొని దానిని దాని రాజును దాని సమస్త పురములను దానిలో నున్న వారినందరిని కత్తివాతను హతముచేసిరి.
26. యెహో 10:39వ. దాని రాజును సమస్త పురములను పట్టుకొని కత్తివాత హతము చేసిరి.
27. యెహో 10:42వ. యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేయుచుండెను గనుక ఆ సమస్త రాజులనందరిని వారి దేశములను యెహోషువ ఒక దెబ్బతోనే పట్టుకొనెను.
28. యెహో 11:10వ. యెహోషువ వెనుకకు తిరిగి హాసోరును పట్టుకొని దాని రాజును కత్తి వాతను హతము చేసెను.
29. యెహో 11:12వ. యెహోషువ రాజులనందరిని హతముచేసి వారి పట్టణములను పట్టుకొని కొల్లబెట్టెను.
30. యెహో 11:17వ. దక్షిణ దేశము, గోషేను దేశము, షెఫీలా ప్రదేశము మైదానము ఇశ్రాయేలు కొండలను వాటి లోయలను వాటి రాజులనందరిని పట్టుకొని వారిని కొట్టి చంపెను.
31. యెహో 11:19వ. ఇశ్రాయేలీయులతో సంధిచేసిన పట్టణము మరి ఏదియులేదు. ఆ పట్టణములన్నిటిని వారు యుద్ధములో పట్టుకొనిరి.

32. యెహో 11:23వ. యెహోవా మోషేతో చెప్పినట్లు యెహోషువ దేశమంతటిని పట్టుకొనెను.

33. యెహో 12:4వ. ఇశ్రాయేలీయులు బాషానురాజైన ఓగు దేశమును పట్టుకొనిరి.

34. యెహో 12:8వ. దక్షిణ దేశములోను ఉండిన హిత్తీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు వారి రాజులను ఇశ్రాయేలీయులు పట్టుకొనిరి.

## 6-8 అ. మధ్య దేశములను పట్టుకొనుట.

## 6వ అధ్యాయము (7+4+3+2+3+8 = 27వ.)

### అంశము : యెరికో పట్టణమును పట్టుకొనుట (20వ.)

**1-7వ. పట్టణము చుట్టూ నడవ వలసిన విధము :-** 1-3వ. ఆ కాలమున ఇశ్రాయేలీయుల భయము చేత ఎవడును వెలుపలికి పోకుండను లోపలికి రాకుండను యెరికో పట్టణ ద్వారము గట్టిగా మూసి వేయబడెను. అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను చూడుము. నేను యెరికోను దాని రాజును పరాక్రమము గల శూరులను నీ చేతికి అప్పగించుచున్నాను. మీరందరు యుద్ధ సన్నద్ధులై పట్టణమును ఆవరించి యొక మారు దాని చుట్టు తిరుగ వలెను. యెహో 1:3-6వ. నేను మోషేతో చెప్పినట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలము మీకిచ్చుచున్నాను. నీవు బ్రదుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట నిలువలేక యుండును; నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుందును. నిన్ను విడువను, నిన్ను ఎడబాయను, నిబ్బరు గలిగి ధైర్యముగా నుండుము. వారికిచ్చెదనని నేను వారి పితరులతో ప్రమాణము చేసిన యీ దేశమును నిశ్చయముగా నీవు ఈ ప్రజల స్వాధీనము చేసెదవు అను వాగ్దాన ప్రకారము కనాను నివాసులకు భయము పుట్టించాడు. అలాగే సువార్త ప్రకటనకు ప్రభువు మనకిచ్చిన వాగ్దానము గమనింతము. మత్తయి 28:18-20వ యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను. కాబట్టి మనకు ఇచ్చిన మేరను సువార్త ప్రకటించి ఆత్మలను సంపాదించి స్వాధీనపరచుకొందుము గాక ! 4-7వ. ఆలాగు ఆరు దినములు

చేయుచు రావలెను. ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ము బూరలను పట్టుకొని ముందుగా నడువవలెను. ఏడవ దినమున మీరు ఏడు మారులు పట్టణము చుట్టు తిరుగుచుండగా యాజకులు బూరల నూదవలెను. మానక ఆ కొమ్ములతో వారు ధ్వని చేయుచుండగా మీరు బూరల ధ్వని వినునప్పుడు ఆర్భాటముగా కేకలు వేయవలెను. అప్పుడు ఆ పట్టణ ప్రాకారము కూలును గనుక జనులు తమ యెదుటికి చక్కగా ఎక్కుదురు అనెను. యెహోషువ యాజకులను పిలిపించి మీరు నిబంధన మందసమును ఎత్తికొని మోయుడి; ఏడుగురు యాజకులు యెహోషువ మందసము ముందుగా పొట్టేలు కొమ్ము బూరలను ఏడు పట్టుకొని నడువవలెనని వారితో చెప్పెను. మరియు అతడు మీరు సాగి పట్టణమును చుట్టుకొనుడని, యోధులు యెహోవా మందసమునకు ముందుగా నడవవలెనని ప్రజలతో చెప్పెను. పొట్టేలు కొమ్ము వధించబడిన క్రీస్తును ఆ బూరలు ఊదుట క్రీస్తు సువార్త ప్రకటించుటను సూచించు చున్నది. ఏడుగురు యాజకులు విశ్వాసులందరిని సూచించుచున్నది. ఏడు దినములు సువార్తను ప్రభువు వచ్చు వరకు సంపూర్ణ కాలము ప్రకటించుటను సూచించుచున్నది.

**8-11వ. యెహోవా మందసము పట్టణమును చుట్టు యొకమారు తిరుగుట :-**

8-9వ. యెహోషువ ప్రజల కాజ్ఞాపించిన తరువాత ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ము బూరలను ఏడు యెహోవా సన్నిధిని పట్టుకొని సాగుచు, బూరలు ఊదుచుండగా యెహోవ నిబంధన మందసము వారి వెంట నడిచెను. ప్రతి దినము మనము మానక సిలువ వేయబడిన క్రీస్తును ప్రజల కన్నుల యెదుట ప్రదర్శించుటను సూచించు చున్నది. యోధులు బూరల నూదుచున్న యాజకులకు ముందుగా నడిచిరి. దండు మందసము వెంబడి వచ్చెను. యాజకులు వెళ్లుచు బూరలను ఊదు చుండిరి. 10-11వ. యెహోషువ మీరు కేకలు వేయుడని నేను మీతో చెప్పు దినము వరకు మీ నోట నుండి యే ధ్వని రావలదు. నేను చెప్పునప్పుడే మీరు కేకలు వేయవలెనని జనులకు ఆజ్ఞ ఇచ్చెను. అట్లు యెహోవ మందసము పట్టణమును చుట్టుకొని యొకమారు తిరిగిన తరువాత పాళెములో చొచ్చి రాత్రి పాళెములో గడిపిరి. యే ధ్వనియు లేక పొట్టేలు కొమ్ము బూరలను వూదుట.

**12-14వ. పట్టణము చుట్టు ఆరు దినములు :-** యెహోవ సేనాధిపతి నుండి సైన్యమును నడుపు పద్ధతిని యెహోషువ నేర్చుకున్నాడు. ఉదయమున యెహోషువ లేవగా యాజకులు యెహోవా మందసమును ఎత్తికొని మోసిరి. ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందు నడుచుచు బూరలు ఊదుచు వచ్చిరి. యోధులు వారికి ముందు నడిచిరి. దండు వెనుకటి భాగము యెహోవా మందసము వెంబడి వచ్చెను. యాజకులు వెళ్లుచు బూరలు ఊదుచు వచ్చిరి. అట్లు రెండవ దినమున

వారొక మారు పట్టణము చుట్టు తిరిగి పాళెమునకు వచ్చిరి. ఆరు దినములు వారు ఆలాగు చేయుచు వచ్చిరి.

**15-16వ. పట్టణము చుట్టు ఏడవ దినమున తిరుగుట :-** ఏడవ దినమున వారు ఉదయమున చీకటితోనే లేచి యేడు మారులు ఆ ప్రకారముగానే పట్టణము చుట్టు తిరిగిరి. ఆ దినమున మాత్రమే వారు ఏడు మారులు పట్టణము చుట్టు తిరిగిరి. ఏడవ మారు యాజకులు బూరలు ఊదగా యెహోషువ జనులకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెను. కేకలు వేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించుచున్నాడు.

**17-19వ. పట్టణములో నున్న యావత్తు యెహోవా వలన శపింపబడుట:-** ఈ పట్టణము దీనిలో నున్నది యావత్తు యెహోవా వలన శపింపబడెను. రాహాబు అను వేశ్య మనము పంపిన దూతలను దాచిపెట్టెను. గనుక ఆమె ఆ యింటి వారందరు మాత్రమే బ్రదుకుదురు. శపింప బడిన దానిలో కొంచెమైనను మీరు తీసికొనిన యెడల మీరు శాపగ్రస్తులై ఇశ్రాయేలీయుల పాళెమునకు శాపము తెప్పించి దానికి బాధ కలుగజేయుదురు. గనుక శపింపబడిన దానిని మీరు ముట్ట కూడదు. వెండియు, బంగారును ఇత్తడి పాత్రలును ఇనుప పాత్రలును యెహోవాకు ప్రతిష్ఠితములగును; వాటిని యెహోవా ధనాగారములో నుంచవలెను అని యెహోషువ చెప్పాడు.

**20-27వ. పట్టణమును పట్టుకొనుట :-** 20-23వ. యెరికో పట్టణ ప్రాకారము మూయ బడినట్లు యాజకులు బూరలు ఊదగా ప్రజలు ఆ బూరల ధ్వని వినినప్పుడు ఆర్భాటముగా కేకలు వేయగా ప్రాకారము కూలెను. సువార్త ప్రకటనకు ద్వారము మూయ బడిన దేశములు, వీధులు ఉన్నవి. మూయబడిన దేశములు, వీదులు ఉన్న స్థలములలోను సువార్తను మనము ప్రకటించిన ఫలింపచేయ శక్తిగల దేవుడు మనకు ఉన్నాడు. హెబ్రీ 11:30వ. విశ్వాసమును బట్టి యేడు దినముల వరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను. ఆలాగే సువార్త ప్రకటనలో గట్టిగా ప్రకటించుట అవసరము. యెష 40:9వ. సీయోనూ, సువార్త ప్రకటించుచున్నదానా, ఉన్నత పర్వతము ఎక్కుము యెరూషలేమూ, సువార్త ప్రకటించుచున్నదానా, బలముగా ప్రకటించుము. భయపడక ప్రకటింపుము. ఇదిగో మీ దేవుడు అని యూదా పట్టణములకు ప్రకటించుము అన్నాడు. ప్రజలందరు తమ యెదుటికి చక్కగా పట్టణ ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి. చక్కని నడక ప్రజల చక్కని నడవడికను చూపించుచున్నది. శాపగ్రస్తమైన దానిని తీసివేయాలి. మనసు మారిన రాహాబును కాపాడి ఆత్మీయతలోనికి నడిపించాలి. అయితే యెహోషువ ఆ వేశ్య యింటికి వెళ్లి మీరు ఆమెతో ప్రమాణము చేసినట్లు ఆమెను ఆమెకు కలిగిన వారినందరిని అక్కడ

నుండి తోడుకొని రండని దేశమును వేగు చూచిన యిద్దరితో చెప్పగా వేగులవారైన ఆ మనుష్యులు పోయి రాహాబును ఆమె తండ్రిని, తల్లిని, సహోదరులను, ఆమెకు కలిగిన వారినందరిని వెలుపలికి తోడుకొని వచ్చి ఇశ్రాయేలీయుల పాళెము వెలుపట వారిని నివసింప చేసిరి. హెబ్రీ 11:31వ విశ్వాసమును బట్టి రాహాబను వేశ్య వేగుల వారిని సమాధానముగా చేర్చుకొనినందున అవిధేయులతోపాటు నశింపక పోయెను. 24-27వ. వారు పట్టణమును అగ్నిచేత కాల్చివేసి, వెండిని, బంగారును, ఇత్తడి పాత్రలను ఇనుప పాత్రలను మాత్రమే యెహోవా మందిర ధనాగారములో నుంచిరి. రాహాబను వేశ్య యెరికోను వేగు చూచు దూతలను దాచిపెట్టినందుకు అతడు ఆమెను ఆమె తండ్రి యింటి వారిని ఆమెకు కలిగిన వారినందరిని బ్రదుకనిచ్చెను. ఆమె నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్య నివసించు చున్నది. యెహోషువ యెరికో పట్టణమును ఎవడు కట్టించ పూనుకొన కూడదని చెప్పాడు. యెహోవా యెహోషువకు తోడైయుండెను గనుక అతని కీర్తి దేశమందంతట వ్యాపించెను.

## 7వ అధ్యాయము (5+4+6+5+6 = 26వ.)

### అంశము :- హాయిలో ఓడిపోవుట - పాపముచే పట్టబడుట (13వ.)

యెహోషువ ఆరవ ఏడవ అధ్యాయములలో తేడా గమనించ తగినది. ఆరవ అధ్యాయములోని రాహాబు ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో నుండి వచ్చినప్పుడు యెహోవా యెఱ్ఱ సముద్రపు నీరును ఏలాగు ఆరిపోచేసెనో, యోర్దాను తీరముననున్న అమోరీయుల యిద్దరు రాజులైన సీహోనును ఓగును ఏలాగు నిర్మూలము చేసితిరో ఆ సంగతి మేము వింటిమి అనినది. మేము వినినప్పుడు మా గుండెలు కరిగిపోయెను అన్నది (యెహో 2:10-11లో) యెహోషువ ఆరవ అధ్యాయములో రాహాబు అను ఒక వేశ్య విశ్వాసమును బట్టి ఆమె, ఆమె కుటుంబము నాశనమునుండి తప్పించబడినది. మత్త 1:1-5వ. ప్రకారము యేసుక్రీస్తు వంశావళిలో చేర్చబడి, శల్మాను అను ఒక గొప్ప నాయకుని భార్య అయినది. యేసు తల్లులో ఒకతె అయినది. హెబ్రీ 11:32లో విశ్వాస వీరుల పట్టీలో చేర్చబడినది. యాకో 2:25వ.లో వేగులవారిని చేర్చుకొన్నందున క్రియలను బట్టి నీతిమంతురాలుగా తీర్చబడినది.

ఏడవ అధ్యాయములో ఆకాను రాహాబువలె సంగతులు విన్నానని, ఆలోచించితినని చెప్పలేదు. కనుక ఆకాను అను ఒకని అవిశ్వాసమును బట్టి, పాపమునుబట్టి ఏడవ అధ్యాయములలో రాజ్యమంతయు ఓటమి పాలాయెను. తదుపరి అతని కుటుంబము అతనికి కలిగిన సమస్తము అతని శపిత సంపాదన అంతయు నాశనమాయెను.

ఎనిమిదవ అధ్యాయములో ప్రభువు నడిపించిన విధము. అభయమిచ్చుట జయమిచ్చుట గమనించాలి.

**1-5వ. ఆకాను పాపమును బట్టి ఓటమి :-** 1-3వ. శపితమైన దాని విషయములో ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసిరి. ఎట్లనగా యూదా గోత్రములో ఆకాను శపితము చేయబడిన దానిలో కొంత తీసికొనెను. గనుక యెహోవా ఇశ్రాయేలీయుల మీద కోపించెను. యెహోషువ మీరు వెళ్లి దేశమును వేగు చూడుడని చెప్పి హాయి అను పురమునకు యెరికో నుండి వేగులవారిని పంపగా వారు వెళ్లి హాయి పురమును వేగు చూచి యెహోషువ యొద్దకు తిరిగి వచ్చి జనులందరిని వెళ్లనీయకుము. రెండు మూడు వేలమంది వెళ్లి హాయిని పట్టుకొన వచ్చును. జనులందరు ప్రయాసపడి అక్కడికి వెళ్లనేల ? హాయివారు తమ స్వంత సలహానిచ్చిరి కాని దేవుని చిత్తము వెదకినవారు కాదు. ప్రార్థన ద్వారా దేవుని చిత్తమెరిగి యుద్ధము ప్రారంభించాలి. యెహో 8:1-3లో యుద్ధసన్నద్ధులైన వారినందరిని తోడుకొని హాయి మీదికి పొమ్ము. చూడుము; నేను హాయి రాజును అతని జనులను, పట్టణమును, దేశమును నీ చేతికప్పగించుచున్నాను' అని దేవుడు చెప్పుచున్నాడు. యెహోషువ పరాక్రమము గల ముప్పది వేల శూరులను ఏర్పరచి తీసుకొనిపోయాడు. కాని ఏడవ అధ్యాయములో ఆలాగు జరుగలేదు. 4-5వ. స్వంత ఆలోచన ప్రకారము జనులలో ఇంచుమించు మూడువేల మంది అక్కడికి యెహోషువ పంపెను. గాని వారు హాయివారి యెదుట నిలువలేక పారిపోయిరి. అప్పుడు హాయివారు ఇశ్రాయేలు వారిలో ముప్పది ఆరుగురు మనుష్యులను హతముచేసిరి. కాబట్టి జనుల గుండెలు కరిగి నీరైపోయెను. స్వంత ఆలోచనలు ఎప్పటికైనా ప్రమాదకరములో అని మనము గుర్తింతము. 1 కొరి 5:6-7 పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా? మీరు పులిపిండి లేనివారు గనుక కొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడని చెప్పబడినట్లు పాపము చేసిన ఆకాను తీసివేయబడాలి.

**6-9వ. యెహోషువ బట్టలు చింపుకొని ప్రార్థించుట :-** యెహోషువ ముందుగా ప్రార్థించి యుద్ధము ప్రారంభించక స్వంత ఆలోచనతో ప్రారంభించాడు. యెహో 1:5 నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడైయుండును అని చెప్పితే దేవుని తోడు లేకుండా యుద్ధమునకు వెళ్లాడు. ఓడిపోయాక తన బట్టలు చింపుకొని, తానును ఇశ్రాయేలీయుల పెద్దలును సాయంకాలము వరకు యెహోవా మందసము నెదుట నేలమీద ముఖములు మోపుకొని తమ తలల మీద ధూళి పోసికొనుచు అయ్యో, ప్రభువా, యెహోవా, మమ్మును నశింప జేయునట్లు అమోరీయుల చేతికి మమ్మును అప్పగించుటకు ఈ జనులను ఈ యోర్దాను

నీవెందుకు దాటించితివి? ముందే ప్రార్థించి ఉంటే పులిపిండియైన ఆకానును తీసిపార వేయుడని యెహోవా సెలవిచ్చేవాడు. ముందుగా ప్రార్థించక మేము యొర్దాను అవతల నివసించుట మేలు అను అనవసర మాటలు మాటలాడుచున్నాడు. ప్రార్థన తక్కువైన అనేకులు ఈలాగే వున్నారు. ప్రభువా కనికరించుము. ఇశ్రాయేలీయులు తమ శత్రువుల యెదుట నిలువలేక వెనుకకు తిరిగినందుకు నేనేమి చెప్పగలను ? కనానీయులును ఈ దేశ నివాసులందరును విని, మమ్మును చుట్టుకొని మా పేరు భూమి మీద ఉండకుండా తుడిచి వేసిన యెడల ఘనమైన నీ నామమును గూర్చి నీవేమి చేయుదువని ప్రార్థించాడు. యుద్ధములో ఓటమి ద్వారా ఘనమైన దేవుని నామమునకు కలుగు అవమానమును ముఖ్యమైనదని ప్రస్తావించి ప్రార్థించారు. కాని గోత్రములకు, వంశములకు, కుటుంబములకు కూడా అవమానము కలిగినది.

**10-15వ. శాపగ్రస్తులైనవారు మీ యొద్ద నుండకుండా నిర్మూలమగు వరకు మీకు జయము ఉండదని దేవుడు చెప్పుట :-** 10-12వ. యెహోవా యెహోషువతో ఇట్లనెను. లెమ్ము, నీవేల యిక్కడ ముఖము నేలమోపికొందువు ? ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు. నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు. శపితమైన దాని కొంత తీసికొని, దొంగిలి బొంకి తమ సామానులో దాని ఉంచుకొనియున్నారు. లేవి 11:44వ. నేను మీ దేవుడనైన యెహోవాను నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచు కొనవలెను. కాబట్టి ఇశ్రాయేలీయులు శాపగ్రస్తులై వారు తమ శత్రువుల యెదుట నిలువలేక తమ శత్రువుల యెదుట వెనుకకు తిరిగిరి. శాపగ్రస్తులైన వారు మీ మధ్య నుండకుండా మీరు వారిని నిర్మూలము చేసితినే తప్ప నేను మీకు తోడైయుండను అని దేవుడు అన్నాడు. 13-15వ. నీవు లేచి జనులను పరిశుద్ధపరచి వారితో ఈలాగు చెప్పుము. రేపటికి మిమ్మును మీరు పరిశుద్ధ పరచుకొనుడి. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చిన దేమనగా ఇశ్రాయేలీయులారా మీ మధ్యనున్న శపితమైన దానిని నిర్మూలము చేయు వరకు మీ శత్రువుల యెదుట మీరు నిలువలేరు. ఉదయమున మీ గోత్రముల వరుసను బట్టి, వంశముల వరుస ప్రకారము, కుటుంబముల ప్రకారము, పురుషుల వరుస ప్రకారము దగ్గరకు రావలెను. 15వ. అప్పుడు శపితమైనది యెవని యొద్ద దొరుకునో వానిని వానికి కలిగిన అందరిని అగ్నిచేత కాల్చి వేయవలెను. ఏలయనగా వాడు యెహోవా నిబంధనను మీరి ఇశ్రాయేలులో దుష్కార్యము చేసినవాడు అని దేవుడు సెలవిచ్చాడు.

**16-20వ. పాపము చేసిన ఆకాను పట్టబడుట :-** 16-18వ. కాబట్టి యెహోషువ ఉదయమున లేచి ఇశ్రాయేలీయులను వారి గోత్రముల వరుసను బట్టి దగ్గరకు రప్పించినప్పుడు యూదా గోత్రము జెరహీయుల వంశము, జబ్ది, చివరకు ఆకాను పట్టబడెను. 19-20వ. అప్పుడు యెహోషువ ఆకానుతో నా కుమారుడా ఇశ్రాయేలు దేవుడైన యెహోషువాకు మహిమ చెల్లించి, ఆయన యెదుట ఒప్పుకొని, నీవు చేసిన దానిని మరుగుచేయక నాకు తెలుపుమని నిన్ను వేడుకొనుచున్నానని చెప్పగా ఆకాను యెహోషువతో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము.

**21-26వ. ఆకాను పాపమును ఒప్పుకొనుట, శపితమైన దానిని, వారిని తీసివేయుట - దేవుడు కోపోద్రికమును విడుచుట:-** 21వ. దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పై వస్త్రమును రెండు వందల తులముల వెండిని, ఏబది తులముల యెత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని. అదిగో నా డేరా మధ్య అవి భూమిలో దాచబడివై యున్నవి. ఆ వెండి దాని క్రింద ఉన్నదని ఉత్తరమిచ్చి తాను చేసినదంత ఒప్పుకొనెను. 22-24వ. అప్పుడు యెహోషువ దూతలను పంపగా వారు ఆ డేరా యొద్దకు పరుగెత్తి చూచినప్పుడు అది డేరాలో దాచబడియుండెను. ఆ వెండి దాని క్రిందనుండెను. కాబట్టి వారు డేరా మధ్య నుండి వాటిని తీసికొని యెహోషువ యొద్దకు ఇశ్రాయేలీయుల యొద్దకును తెచ్చి యెహోవా సన్నిధిని ఉంచిరి. తరువాత యెహోషువ ఇశ్రాయేలీయు లందరును జెరహు కుమారుడైన ఆకానును ఆ వెండిని ఆపై వస్త్రమును ఆ బంగారు కమ్మిని, ఆకాను కుమారులను, కుమార్తెలను, ఎద్దులను గాడిదలను మందను డేరాను వారికి కలిగిన సమస్తమును పట్టుకొని ఆకోరు లోయ లోనికి తీసికొని వచ్చిరి. వెండి బంగారములు దేవుని యొద్దకు తెచ్చిరి. 25-26వ. అప్పుడు యెహోషువ నీవేల మమ్మును బాధపరచితివి ? నేడు యెహోవా నిన్ను బాధపరచుననగా ఇశ్రాయేలీయులందరు వానిని రాళ్లతో చావగొట్టిరి. వారిని రాళ్లతో కొట్టిన తరువాత అగ్నిచేత కాల్చి వారి మీద రాళ్లను కుప్పగా వేసిరి. అది నేటివరకు ఉన్నది. అప్పుడు యెహోవా కోపోద్రేకము విడిచెను. అందుచేతను నేటివరకు ఆ చోటికి ఆకోరు లోయ అని పేరు.

## 8వ అధ్యాయము (4+5+4+4+3+3+3+3+3+3 = 35వ.)

**అంశము :- హాయి పట్టణము పట్టబడి తగులబెట్టబడుట (21వ.)**

**1-4వ. యుద్ధసన్నద్ధులైన పరాక్రమ శూరులను ఏర్పరచుట :-** 1-2వ. ప్రార్థించి పులిపిండిని తీసివేసిన తరువాత దేవుడిచ్చు అభయము ఎంతో గొప్పది. యెహో 1:9 గమనించండి. 'నేను నీ కాజ్ఞయిచ్చియున్నాను గదా. నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. దిగులు

పడకుము, జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును'. యెహో 1:9లో చెప్పినట్లు భయపడకుము, జడియకుము, యుద్ధసన్నద్ధులైన వారినందరిని తోడుకొని హాయి మీదికి పొమ్ము. చూడుము; నేను హాయి రాజును అతని జనులను అతని పట్టణమును అతని దేశమును నీ చేతికప్పగించుచున్నాను అని దేవుడు చెప్పుచున్నాడు. నీవు యెరికోకు దాని రాజునకు ఏమి చేసితివో అదే హాయికిని దాని రాజునకు చేసెదవు; దాని సొమ్మును పశువులను మీరు దోచుకొనవలెను. పట్టణపు పడమటి వైపున మాటుగాండ్లనుంచుము. 3-4వ. యెహోషువ యోధులందరును హాయిమీదికి పోవలెననియుండగా, యెహోషువ పరాక్రమము గల ముప్పదివేల శూరులను ఏర్పరచి రాత్రివేళ వారిని పంపి వారికాజ్ఞాపించిన దేమనగా పట్టణమునకు పడమటి వైపున మీరు దాని పట్టుకొన చూచుచు బహు దూరమునకు వెళ్లక మీరందరు సిద్ధపడి యుండుడి.

**5-9వ. పట్టణము పట్టుకొను పద్ధతి - యెహోవా దానినప్పగించుట :-** 5-7వ. నేనును నాతో కూడనున్న జనులందరును పట్టణమునకు సమీపించెదము. వారు మునుపటివలె మమ్మును ఎదుర్కొనుటకు బయలుదేరగా మేము వారి యెదుట నిలువక పారిపోదుము. మునుపటి వలె వీరు మనయెదుట నిలువలేక పారిపోదురని వారనుకొని, మేము పట్టణము నొద్దనుండి వారిని తొలగి రాజేయువరకు వారు మా వెంబడిని బయలుదేరి వచ్చెదరు; మేము వారి యెదుట నిలువక పారిపోయినప్పుడు మీరు పొంచియుండుట మాని లేచి పట్టణమును పట్టుకొనుడి; మీ దేవుడైన యెహోవా మీ చేతికి దానినప్పగించును. 8-9వ. మీరు ఆ పట్టణమును పట్టుకొనినప్పుడు యెహోవా మాట చొప్పున జరిగించి దానిని తగుల బెట్టవలెను. యెహోషువవలె యెహోవా మాటకు ప్రాముఖ్యతనిచ్చుట మన జీవితములో మనము అనుసరింతము. ఇదిగో నేను మీకాజ్ఞాపించియున్నానని చెప్పి యెహోషువ వారిని పంపగా వారు పొంచియుండుటకు పోయి హాయి పడమటి దిక్కున బేతేలునకు హాయికిని మధ్య నిలిచిరి. ఆ రాత్రి నాయకుడైన యెహోషువ జనుల మధ్య బసచేయుట గమనించాలి. నాయకులు జనుల మధ్య బసచేయుట యెహోషువ తగ్గింపునకు గురుతు.

**10-13వ. యెహోషువ యుద్ధమునకు బయలుదేరుట :-** 10వ. ఉదయమున వేకువను లేచి జనులను వ్యూహపరచి, తానును ఇశ్రాయేలీయుల పెద్దలును జనులకు ముందుగా హాయిమీదికి పోయిరి. దేవుని సేవకుడు వేకువనే లేచి దేవునియొద్ద కనిపెట్టి దేవుని చిత్తము గ్రహించాలి. ఈ గ్రంథమందు యెహోషువ ఉదయముననే లేచిన ఐదు సందర్భములను గమనింతుము.

1) 6:12వ. ఉదయమున యెహోషువ లేవగా యాజకులు మందసమును ఎత్తికొని మోసిరి.

2) 6:15వ. ఏడవ దినమున ఉదయమున చీకటితోనే లేచి యేడు మారులు పట్టణము చుట్టు తిరిగారు.

3) 8:10 ఉదయమున యెహోషువ వేకువను లేచి జనులను వ్యూహపరచి, తానును ఇశ్రాయేలీయుల పెద్దలును జనులకు ముందుగా హాయి మీదికి పోయిరి.

4) 7:14,16లో పాపమును గుర్తించి తీసివేయుటలో కూడా ఉదయమున లేచాడు. యెహోషువ ఉదయమున లేచి ఇశ్రాయేలీయులను వారి గోత్రముల వరుసనుబట్టి దగ్గరకు రప్పించినప్పుడు యూదా గోత్రము పట్టుబడెను.

5) 11-13వ. అతని యొద్దనున్న యోధులందరు పోయి సమీపించి ఆ పట్టణము నెదుటికి వచ్చి హాయికి ఉత్తర దిక్కున దిగిరి. వారికిని హాయికిని మధ్యను లోయ యుండగా అతడు ఇంచుమించు అయిదు వేలమంది మనుష్యులను నియమించి వారిని ఉంచిన తరువాత యెహోషువ ఆ రాత్రి లోయలోనికి దిగిపోయెను. దేవుని సేవకుడు లోయ అనుభవము అనగా విధేయతను కలిగియుండాలి.

**14-17వ. హాయిరాజు పట్టణస్థులందరు యుద్ధము చేయుటకు బయలుదేరుట:-** హాయిరాజు దాని చూచినప్పుడు అతడును అతని జనులందరును పట్టణస్థులందరును త్వరపడి పెందలకడ లేచి యుద్ధము చేయుటకు బయలుదేరిరి. శత్రువు కూడా పెందలకడనే లేచాడు. తన్ను పట్టుకొనుటకు పొంచియున్నవారు పట్టణమునకు పడమటి వైపున నుండిన సంగతి అతడు తెలిసికొనలేదు. యెహోషువయు ఇశ్రాయేలీయులందరును వారి యెదుట నిలువలేక ఓడిపోయిన వారైనట్టు అరణ్యమార్గము తట్టు పారిపోయినప్పుడు హాయిలో నున్న జనులందరు కూడుకొని యెహోషువను తరుముచు పట్టణమునకు దూరముగా పోయిరి. వారు గవిని వేయక పట్టణమును విడిచి ఇశ్రాయేలీయులను తరుమబోయి యుండిరి. మన శత్రువు సాతాను పెందలకడనే లేచి, ప్రకటన 12:10 ప్రకారము రాత్రింబగళ్లు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపుచున్నాడు. కనుక మనము ఎంతో జాగ్రత్తగా నుంచాలి.

**18-20వ. హాయి పట్టణము పట్టబడుట-హాయి తగులబెట్టబడుట :-** అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను. నీవుచేత పట్టుకొనిన యీటెను హాయి వైపుగా చాపుము. పట్టణమును నీ చేతి కప్పగింతును, అంతట యెహోషువ తన చేతనున్న యీటెను ఆ పట్టణము వైపు చాపెను. అతడు తన చెయ్యి చాపగా పొంచియున్నవారు మాటులోనుండి త్వరగా లేచి పరుగెత్తి పట్టణములో చొచ్చి దాని పట్టుకొని అప్పుడే తగులబెట్టిరి. హాయివారు చూచినప్పుడు ఆ పట్టణము యొక్క పొగ ఆకాశమున కెక్కుచుండెను.

**21-23వ. హాయి రాజును ప్రాణముతో పట్టుకొని ప్రజలందరిని హతము చేయుట:-** పొంచియున్నవారు పట్టణమును పట్టుకొనియుండుటయు పట్టణపు పొగ యెక్కుచుండుట యెహోషువయు ఇశ్రాయేలీయులు చూచినప్పుడు వారు తిరిగి హాయివారిని హతము చేసిరి. తక్కినవారును పట్టణములోనుండి బయలుదేరి వారికి ఎదురుగా వచ్చిరి. అట్లు ఈ తట్టు కొందరు ఆ తట్టు కొందరు ఉండగా హాయివారు ఇశ్రాయేలీయుల నడుమ చిక్కుబడిరి. గనుక ఇక్రశాయేలీయులు వారిని హతము చేసిరి. వారిలో ఒకడును తప్పించుకొనలేదు. వారు హాయి రాజును ప్రాణముతో పట్టుకొని యెహోషువ యొద్దకు తీసికొనివచ్చిరి.

**24-26వ. యెహోషువ ఈటెను పట్టుకొనియుండుట :-** బీటిలోను పొలములోను హాయి నివాసులను తరిమిన ఇశ్రాయేలీయులు వారిని చంపుట చాలించి హాయి యొద్దకు తిరగగా, కత్తివాత కూలక మిగిలిన వాడొకడును లేకపోయెను. ఆ దినమున పడిన స్త్రీ పురుషులందరు పండ్రెండు వేలమంది యెహోషువ హాయి నివాసులందరిని నిర్మూలము చేయువరకు ఈటెను పట్టుకొని చాచిన చేతిని ముడుచుకొనలేదు.

**27-29వ. ప్రజలు దేవుడు సెలవిచ్చినప్పుడే సొమ్ము పట్టుకొనుట :-** యెహోవా యెహోషువకు ఆజ్ఞాపించిన మాట చొప్పున ఇశ్రాయేలీయులు ఆ పట్టణములోని పశువులను సొమ్మును తమ కొరకు కొల్లగా దోచుకొనిరి. యెహోవా సెలవిచ్చినప్పుడే పశువులను కాని, వస్తువులను కాని తీసికోవాలి. ఆకాను దేవుని సెలవు లేకుండా తీసికొనినట్లు తీసికొనకూడదు. యెహోషువ హాయి నిత్యము పాడైపోవలెనని దాని కాల్చివేసెను. నేటివరకు అది అట్లే యున్నది. యెహోషువ హాయి రాజును సాయంకాలము వరకు మ్రాను మీద వ్రేలాడదీసి, ప్రొద్దు గ్రుంకుచున్నప్పుడు మ్రానుమీద నుండి దించి ఆ పురద్వారము నెదుట పడవేసి దాని మీద పెద్ద రాళ్లకుప్ప వేసిరి. హాయి అనగా రాళ్లకుప్ప అని భావము. అది నేటివరకు అక్కడనే ఉన్నది అనగా పాతిపెట్టిన పాత చెడు వాటిని మరెన్నడు తీసికొనకూడదు.

**30-32వ. ఇశ్రాయేలీయులు బలిపీఠమును కట్టి బలులు అర్పించుట :-** ద్వితీ 27:4-26. మీరు ఈ యొర్దాను దాటిన తరువాత నేను నేడు మీకాజ్ఞాపించినట్లు ఈ రాళ్లను ఏబాలు కొండమీద నిలువబెట్టి వాటిమీద సున్నము పూయవలెను. అక్కడ నీ దేవుడైన యెహోవాకు బలిపీఠమును రాళ్లతో కట్టవలెను. వాటిమీద ఇనుప పనిముట్టు పడకూడదు. చక్కని రాళ్లతో నీ దేవుడైన యెహోవాకు బలిపీఠమును కట్టి దాని మీద నీ దేవుడైన యెహోవాకు దహనబలుల నర్పింపవలెను. మోషే ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన ప్రకారము మోషే ఇశ్రాయేలీయుల కాజ్ఞాపించినట్లు యెహోషువ ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నామమున బలిపీఠమును ఇనుప పనిముట్లు తగిలింపని రాళ్లతో ఏబాలు కొండమీద

కట్టించెను. దాని మీద వారు యెహోవాకు దహన బలులను సమాధానబలులను అర్పించిరి. బలిపీఠమును కట్టుటలో కాని, బలులు అర్పించుటలోగాని 1:7లో దేవుని ఆజ్ఞను పాటించాలి. యెహో 1:7 'అయితే నీవు నిబ్బరము గలిగి జాగ్రత్తపడి బహు ధైర్యముగా నుండి, నా సేవకుడైన మోషే నీకు ఆజ్ఞాపించిన ధర్మశాస్త్రమంతటి చొప్పున చేయవలెను. నీవు నడుచు ప్రతి మార్గమున చక్కగా ప్రవర్తించునట్లు నీవు దానినుండి కుడికిగాని యెడమకుగాని తొలగకూడదు.' ప్రజలు ధర్మశాస్త్రమును పాటించు నిమిత్తము మోషే ఇశ్రాయేలీయులకు వ్రాసి యిచ్చిన ధర్మశాస్త్ర గ్రంథమును ఒక ప్రతిని అతడు అక్కడ ఆ రాళ్ల మీద వ్రాయించెను.

**33-35వ. ధర్మశాస్త్ర వాక్యములనన్నిటిని, దాని దీవెన వచనమును దాని శాపవచనమును చదివి వినిపించుట - ప్రజలు ప్రభువుకు సమర్పించుకొనుట :-** అప్పుడు ఇశ్రాయేలీయులను దీవించుటకు యెహోవా సేవకుడైన మోషే పూర్వము ఆజ్ఞాపించినది జరుగవలెనని, పరదేశు లేమి వారిలో పుట్టినవారేమి ఇశ్రాయేలీయులందరును వారి పెద్దలును వారి నాయకులును వారి న్యాయాధిపతులును యెహోవా నిబంధన మందసమును మోయు యాజకులైన లేవీయుల ముందర ఆ మందసమునకు ఈ వైపున ఆ వైపున నిలిచిరి. వారిలో సగము మంది గెరిజీము కొండ యెదుటను సగము మంది ఏబాలు కొండ యెదుటను నిలువగా యెహోషువ ఆ ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన వాటన్నిటిని బట్టి ఆ ధర్మశాస్త్ర వాక్యముల నన్నిటిని అనగా దాని దీవెన వచనమును దాని శాపవనచమును చదివి వినిపించెను. స్త్రీలును పిల్లలును వారి మధ్యనుండు పరదేశులును వినుచుండగా యెహోషువ సర్వసమాజము నెదుట మోషే ఆజ్ఞాపించిన వాటన్నిటిలో చదువక విడిచిన మాటయొక్కటియు లేదు.

## 9-10 అ. 13 దక్షిణ దేశములను పట్టుకొనుట

## 9వ అధ్యాయము (5+5+6+7+4=27వ.)

**అంశము :- ఇశ్రాయేలీయులు మోసపోయి గిబియోనీయులతో సంధి చేసికొనుట (14,15వ)**

**1-5వ. గిబియోనీయులు కపటముగా సంధి కుదుర్చుకొనుటకు యెహోషువ యొద్దకు వచ్చుట :-** 1-2వ. యోర్దాను పడమట వైపు ఉన్న హిత్తీయులు, అమోరీయులు, కనానీయులు, పెరిజ్జీయులు, హివ్వీయులు, యెబూసీయులు అనువారి రాజులందరు జరిగిన దానిని వినినప్పుడు యెహో 5:1లో చెప్పబడిన ప్రకారము వారి గుండెలు చెదిరిపోయి, ఇశ్రాయేలీయుల భయముచేత వారికిక ధైర్యమేమియు లేకపోయెను. కనుక పైన చెప్పబడిన రాజులందరు ఐక్యమై యెహోషువతోను ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు కూడివచ్చిరి. యెహో 1:5లో నీవు బ్రదుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట

నిలువలేకయుండును అను దేవుడిచ్చిన వాగ్దాన నెరవేర్పు. దీనిని తలంచగలము. 3-5వ. యెహోషువ యెరికోకును హాయికిని చేసిన దానిని మరొక ముఖ్య పట్టణమైన గిబియోను నివాసులు వినినప్పుడు వారును భయపడి మోసముగా యెహోషువతో సంధి చేసికొనుటను సిద్ధమైరి. వారు కపటోపాయము చేసి, రాయబారులమని వేషము వేసికొని బయలుదేరిరి. తమ గాడిదలకు పాత గోనెలు కట్టి పాతగిలి చినిగి కుట్టబడియున్న ద్రాక్షారసపు సిద్దెలు తీసికొని పాతగిలి మాసికలు వేయబడిన చెప్పులు పాదములకు తొడుగుకొని పాతబట్టలు కట్టుకొని వచ్చిరి. వారు ఎండిన ముక్కలుగల భక్ష్యములను ఆహారముగా తెచ్చుకొనిరి.

**6-10వ. యెహోషువతో గిబియోనీయుల సంభాషణ :-** 6-7వ. ఆది 3:1లో చెప్పబడిన యుక్తిగల అపవాది మరొక రీతిగా గిబియోనీయులను సిద్ధపరచుట మనము గమనించాలి. గిబియోనీయులు గిల్గాలునందలి పాళెములో నున్న యెహోషువ యొద్దకు వచ్చి మాతో నొక నిబంధన చేయుడని ఇశ్రాయేలీయులతోను యెహోషువతోను చెప్పగా ఇశ్రాయేలీయులు మీరు మా మధ్యను నివసించుచున్న వారేమో, మేము మీతో ఏలాగు నిబంధన చేయగలమని వారితో ననిరి. కాని నిర్గ 34:11 నేడు నేను నీ కాజ్ఞాపించుచుదాని ననుసరించి నడుపుము. ఇదిగో నేను అన్యరాజులందరిని నీ యెదుట నుండి వెళ్ళగొట్టెదను. నీవు ఎక్కడికి వెళ్ళుచున్నావో ఆ దేశపునివాసులతో నిబంధన చేసికొనకుండా జాగ్రత్తపడుము. ఒకవేళ అది నీకు ఉరి కావచ్చును అన్నాడు. 8:10వ. వారు మేము నీ దాసులమని యెహోషువతో చెప్పినప్పుడు యెహోషువ మీరు ఎవరు ? ఎక్కడనుండి వచ్చితిరి ? అని వారి నడుగగా వారు నీ దేవుడైన యెహోవా నామమును బట్టి నీ దాసులమైన మేము బహు దూరము నుండి వచ్చితిమని అబద్ధము చెప్పిరి. యెహోవా కీర్తిని ఆయన ఐగుప్తులో చేసిన సమస్తమును యోర్దానుకు అద్దరినున్న హెబ్బోను రాజైన సీహోను, అష్తారోతులో నున్న బాషాను రాజైన ఓగు అను అమోరీయుల యిద్దరు రాజులకు ఆయన చేసినదంతయు వింటిమి అని చెప్పినపుడు యెహోషువ నమ్మాడు. ప్రార్థించి ప్రభువు సెలవు తెలిసికొన్నవాడు కాదు.

**11-16వ. యెహోవా సెలవులేకయే యెహోషువ గిబియోనీయులతో సంధి కుదుర్చుకొనుట:-** 11-13వ. అప్పుడు మా పెద్దలును మా దేశనివాసులందరును మాతో మీరు ప్రయాణము కొరకు ఆహారము చేత పట్టుకొని వారిని ఎదుర్కొనబోయి వారితో మేము మీ దాసులము గనుక మాతో నిబంధన చేయుడి అని చెప్పుడి అనిరి. మీ యొద్దకు రావలెనని బయలుదేరిన దినమున మేము సిద్ధపరచుకొని మా యిండ్లనుండి తెచ్చుకొనిన మా వేడిభక్ష్యములు ఇవే. యిప్పటికి అవి యెండి ముక్కలాయెను. ఈ ద్రాక్షారసపు సిద్దెలను మేము నింపినప్పుడు అవి క్రొత్తవే. యిప్పటికి అవి చినిగిపోయెను. బహుదూరమైన ప్రయాణము చేసినందున

ఈ మా బట్టలును, చెప్పులును పాతగిలి పోయెనని అతనితో చెప్పిరి. 14-15వ. సంఖ్యా 27:21 యాజకుడైన ఎలియాజరు ఎదుట యెహోవా సన్నిధిని ఊరీము తీర్పు వలన గిబియోనీయుల కొరకు యెహోషువ విచారింపవలెను. సర్వసమాజము యాజకుడైన ఎలియాజరుకు యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున తమ సమస్త కార్యములను జరుపుచుండవలెను. కానీ హాయిలో వచ్చిన విజయమును బట్టి అతిశయించిరి కాబోలు. ఇశ్రాయేలీయులు యెహోవా చేత సెలవుపొందకయే వారి ఆహారములో కొంత పుచ్చుకొనిరి. 15-16వ. నిర్గ 23:27. నన్ను బట్టి మనుష్యులు నీకు భయపడునట్లు చేసెదను. నీవు పోవు సర్వదేశముల వారిని ఓడగొట్టి నీ సమస్త శత్రువులు నీ యెదుట నుండి పారిపోవునట్లు చేసెదను అను వాగ్ధానమును యెహోషువ ఆలోచించక, వచ్చిన వారితో సమాధానపడి వారిని బ్రదుకనిచ్చుటకు వారితో నిబంధన చేసి మూడు దినములైన తరువాత వారు తమకు పొరుగువారు, తమ నడుమను నివసించువారేయని తెలిసికొనిరి. అన్యులు మోసపూరితమైన అబద్దపు మాటలతో మనతో సంధి కుదుర్చుకొనుటకు ప్రయత్నించుదురు. మనము ప్రత్యేకముగా ఉండవలెను కాని అన్యులతో సంధిగా ఉండకూడదను 2 కొరిం 6:14-17వ. లో ఉన్న సత్యమును నేర్చుకొందము. 2 కొరిం 6:14-17వ. మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము ? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు ? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము ? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది ? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక ? మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము. అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును. వారు నా ప్రజలై యుందురు. కావున మీరు వారి మధ్యనుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి.

**17-23వ. గిబియోనీయుల కపటమును ఇశ్రాయేలీయులు గుర్తించుట :-** 17-18వ. ఇశ్రాయేలీయులు సాగి మూడవవాడు వారి పట్టణములకు వచ్చిరి. వారి పట్టణములు గిబియోను కెఫీరా బెయేరోతు కిర్యత్యారీము అనునవి. సమాజ ప్రధానులు యెహోవా తోడని వారితో ప్రమాణము చేసియుండిరి గనుక ఇశ్రాయేలీయులు వారిని హతము చేయలేదు. కాగా సమాజమంతా ప్రధానులకు విరోధముగా మొఱ్ఱపెట్టిరి. 19-23వ. అందుకు సమాజ ప్రధానులతో సర్వసమాజముతో ఇట్లనిరి. మనము ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతోడని వారితో ప్రమాణము చేసితిమి గనుక మనము వారికి హాని చేయకూడదు. మనము వారితో చేసిన ప్రమాణము వలన మనమీదికి కోపము రాకపోవునట్లు ఆ ప్రమాణము బట్టి వారిని బ్రదుకనియ్యవలెనని చెప్పి వారిని బ్రదుకనియ్యుడని సెలవిచ్చిరి.

గనుక ప్రధానులు తమతో చెప్పినట్లు వారు సర్వసమాజమునకును కట్టెలు నరుకువారుగాను, నీళ్లు చేదువారుగాను ఏర్పడిరి. మరియు యెహోషువ వారిని పిలిపించి యిట్లనెను. మీరు మా మధ్యను నివసించువారైయుండి మేము మీకు బహు దూరముగానున్న వారమని చెప్పి, మమ్మునేల మోసపుచ్చితిరి ? ఆ హేతువు చేత మీరు శాపగ్రస్తులగుదురు. దాస్యము మీకెన్నడును మానదు అన్నాడు.

**24-27వ. గిబియోనీయులు సమాజములో పనివారలుగా నుండుట:-** 24-25వ. నా దేవుని ఆలయమునకు మీరు కట్టెలు నరుకువారును నీళ్లుచేదువారునై యుండక మానరు. అందుకు వారు యెహోషువను చూచి నీ దేవుడైన యెహోవా ఈ సమస్త దేశమును మీకిచ్చి, మీ యెదుట నిలువకుండ ఈ దేశనివాసులనందరిని నశింపజేయునట్లు తమ సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించెనని నీ దాసులకు రూఢిగా తెలుపబడెను. గనుక మేము మా ప్రాణముల విషయములో భయపడి యీలాగు చేసితిమి. మేము నీ వశమున నున్నాము; మాకేమి చేయుట నీ దృష్టికి న్యాయమో యేది మంచిదో అదే చేయుమని యెహోషువకు ఉత్తరమిచ్చిరి.

**26-27వ.** యెహోషువ ఇశ్రాయేలీయులు గిబియోనీయులను చంపకుండా వారి చేతులలో నుండి విడిపించెను. అయితే సమాజము కొరకును యెహోవా ఏర్పరచుకొను చోటున నుండు బలిపీఠము కొరకును కట్టెలు నరుకువారుగాను నీళ్లు చేదువారుగాను యెహోషువ ఆ దినమందే వారిని నియమించెను. నేటివరకు వారు ఆ పని చేయుచూ బెన్యామీయుల యొద్ద యున్నారు. (గిబియోను బెన్యామీను గోత్ర భూభాగములో ఉన్నది). యెహో 18:21-25వ ప్రకారము బెన్యామీనీయుల గోత్రమునకు వారి వంశముల చొప్పున కలిగిన పట్టణములు వాటి పల్లెలు పోగా పండ్రెండు పట్టణములు మరియు పదునాలుగు పట్టణములు, మొత్తముగా బెన్యామీనీయులకు కలిగిన స్వాస్థ్యము ఇరువది ఆరు పట్టణములు.

## 10వ అధ్యాయము (5+6+4+6+6+13+3=43వ.)

**అంశము :-** 13 దక్షిణ దేశములను పట్టుకొనుట (42వ.) 1-27వ. అమోరీయుల అయిదుగురు రాజులను ఓడించుట. 28-43వ. దక్షిణ రాజుల సంధిని భంగము చేయుట.

**1-5వ. అమోరీయుల అయిదుగురు రాజుల సంధి :-** కనాను ప్రాంత దక్షిణ దేశములలో యెరూషలేము హెబ్రోనులు ముఖ్యమైనవి. ఉత్తర దేశమునకు హాసొరు ముఖ్యమైనది. దాని రాజు యాబీను. యెహోషువ హాయిని పట్టుకొనిన సంగతి; అతడు యెరికోను దాని రాజును నిర్మూలము చేసినట్టు హాయిని దాని రాజును నిర్మూలము చేసిన సంగతియు,

గిబియోను నివాసులు ఇశ్రాయేలీయులతో సంధి చేసికొని వారితో కలిసికొనిన సంగతియు యెరూషలేము రాజైన అదోనీసెదకు వినినప్పుడు అతడు జనులు మిగుల భయపడిరి. అమోరీయుల ఐదుగురు రాజులు ఎవరనగా హెబ్రోను రాజైన హోహాము, యార్మూతు రాజైన పిరాము, లాకీషు రాజైన యాఫీయ, ఎగ్లోను రాజైన దెబీరు. యెరికో ప్రజలు, గిబియోను నివాసులు యెహోషువకు ఏ రీతిగా భయపడిరో 2,9 అధ్యాయములలో చూచితిమి. రాహాబు యెహో 2:10-11లో మీరు ఐగుప్తు దేశములోనుండి వచ్చినపుడు మీ యెదుట యెహోవా యెఱ్ఱ సముద్రపు నీరును ఏలాగు ఆరిపోచేసెనో, యొర్దాను తీరముననున్న అమోరీయుల యిద్దరు రాజులైన సీహోనుకును ఓగుకును మీరేమి చేసితిరో, అనగా మీరు వారిని ఏలాగు నిర్మూలము చేసితిరో ఆ సంగతి మేము వింటిమి. మేము వినినప్పుడు మా గుండెలు కరిగిపోయెను అన్నది. యెహో 9:3 యెహోషువ యెరికోకును హాయికిని చేసిన దానిని గిబియోను నివాసులు వినినప్పుడు జనులును మిగుల భయపడిరని చూచితిమి.

**2-4వ.** ఏలయనగా గిబియోను గొప్ప పట్టణమై రాజధానులలో ఎంచబడినది. అది హాయి కంటే గొప్పది. అక్కడి జనులందరు శూరులు. అంతట యెరూషలేము రాజైన అదోనీసెదెకు గిబియోనీయులు యెహోషువతోను ఇశ్రాయేలీయులతోను సంధి చేసికొని యున్నారు. మీరు నా యొద్దకు వచ్చి నాకు సహాయము చేసిన యెడల మనము వారి పట్టణమును నాశనము చేయుదమని అదోనీసెదెకు అమోరీయుల రాజులకు వర్తమానము పంపెను. అదోనీసెదెకు అను మాటకు నీతికి ప్రభువు అని అర్థము. అదోనీసెదకు యెరూషలేమునకు రాజు. యెరూషలేము అనగా సమాధాన స్వాస్థ్యము. కాని అదోనీసెదెకునకు సమాధానము లేక భయమున్నది. అలాగే చాలామందికి పేరులు, ఇంటి పేరులు, పట్టణముల పేరులు, సంఘము యొక్క పేరులు బాగుగా ఉన్నవి కాని వారి తీరులు, జీవితములు దానికి తగినట్టుగా లేవు. 5వ. యెరూషలేము రాజుతో అమోరీయుల రాజులగు హెబ్రోను రాజు యర్మూతు రాజు లాకీషు రాజు ఎగ్లోను రాజు కలిసికొని, తామును తమ సేనలన్నియు బయలుదేరి, గిబియోను ముందర దిగి, గిబియోనీయులతో యుద్ధము చేసిరి.

**6-11వ. దక్షిణ ప్రాంతమందలి ఐదుగురు రాజులను యెహోషువ జయించుట:-**

**6-7వ.** గిబియోనీయులు యెహోషువకు వర్తమానము పంపి అమోరీయుల రాజులందరు కూడి మా మీదికి దండెత్తి వచ్చియున్నారు గనుక, నీ దాసులమైన మాకు సహాయము చేసి మమ్మును రక్షించుమని గిల్గాలులో దిగియున్న యెహోషువకు మొరపెట్టిరి. యెహోషువ అతని యొద్దనున్న యోధులందరును పరాక్రమముగల శూరులందరును గిల్గాలు నుండి

బయలుదేరిరి. యెహోషువ యేసుక్రీస్తుకు సాదృశ్యముగా నున్నందున కీర్త 145:18 ప్రకారము తనకు మొఱ్ఱపెట్టువారికందరికి తనకు నిజముగా మొఱ్ఱపెట్టువారికందరికి యెహోవా సమీపముగా ఉన్నాడు అను మాట ప్రకారము యెహోషువ గిల్గాలు నుండి బయలుదేరి గిబియోనుకు వచ్చాడు. 8–11వ. అప్పుడు యెహోవా వారికి భయపడకుము. నీ చేతికి వారిని అప్పగించి యున్నాను. వారిలో ఎవడును నీ యెదుట నిలువడని యెహోషువతో సెలవియ్యగ యెహోషువ వారి మీది హఠాత్తుగా పడెను. అప్పుడు యెహోవా వారిని కలవర పరచగా యెహోషువ గిబియోను నెదుట మహా ఘోరముగా వారిని హతము చేసెను. మరియు వారు పారిపోవుచుండగా, యెహోవా ఆకాశము నుండి గొప్ప వడగండ్లను వారి మీద పడవేసెను. గనుక వారు దానిచేత చనిపోయిరి. ఇశ్రాయేలీయులు కత్తివాత చంపిన వారికంటె ఆ వడగండ్ల చేత చచ్చినవారు ఎక్కువమందియయిరి.

**12–15వ. ప్రార్థన ద్వారా నిలిచిన సూర్యుడు :–** 12వ. యెహోవా ఇశ్రాయేలీయుల ఎదుట అమోరీయులను అప్పగించిన దినమున, ఇశ్రాయేలీయులు వినుచుండగా యెహోషువ, యెహోవాకు ప్రార్థన చేసెను "సూర్యుడా, నీవు గిబియోనులో నిలుపుము. చంద్రుడా, నీవు అయ్యాలోను లోయలో నిలుపుము. జనులు తమ శత్రువుల మీద పగతీర్చుకొను వరకు సూర్యుడు నిలిచెను, చంద్రుడు ఆగెను". అను మాట ప్రకారము జరిగెను. 13–14వ. సూర్యుడు ఆకాశ మధ్యమున నిలిచి యించుమించు ఒక నా డెల్ల అస్తమింప త్వరపడలేదు. యెహోవా ఒక నరుని మనవి వినిన ఆ దినమువంటి దినము దానికి ముందేగాని దానికి తరువాతనే గాని చరిత్రలో లేదు. నాడు యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేసెను. కీర్తన 50:15 ప్రకారము ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను మహిమపరచెదవు అను వాగ్దాన ప్రకారము ఇది జరిగెను. 15వ. యెహోషువయు అతనితో కూడా ఇశ్రాయేలీయుందరును అప్పుడు గిల్గాలులో నున్న పాళెములోనికి తిరిగి వచ్చిరి.

**16–21వ. ఐదుగురు రాజులు పారిపోయి మక్కేదాయందలి గుహలో దాగియుండుట :–** **16–18వ.** ఆ రాజులు ఐదుగురు పారిపోయి మక్కేదాయందలి గుహలో దాగియుండిరి. యెహోషువ ఆ గుహ ద్వారమున గొప్ప రాళ్లను దొర్లించి వారిని కాచుటకు మనుష్యులను ఉంచి యుద్ధము కొనసాగించెను. 19–21వ. దేవుడైన యెహోవా శత్రువులను అప్పగించి నందున యెహోషువ ఇశ్రాయేలీయులు బహు జనులను కడతేర్చిరి. యుద్ధము ముగిసెను.

**22–27వ. యెహోషువ ఐదుగురు రాజులను కొట్టి చంపి ఉరి తీసి గుహలోనే ఆ శవములను పడవేయుట :–** యెహోషువ ఆ గుహకు అడ్డము తీసివేసి గుహలో నుండి ఆ అయిదుగురు

రాజులను అతని యొద్దకు తీసికొనివచ్చిరి. యెహోషువ ఇశ్రాయేలీయులనందరిని పిలిపించి, తనతో యుద్ధమునకు వెళ్ళి వచ్చిన యోధుల అధిపతులతో మీరు ఈ రాజుల మెడల మీద మీ పాదముల నుంచుడని చెప్పగా వారు దగ్గరకు వచ్చి వారి మెడల మీద తమ పాదముల నుంచిరి. యోధులు జయమునకు కారణమని యెహోషువ గుర్తించినట్లు మనతో ఉన్న తోటి సేవకులను మనము గుర్తించాలి. తరువాత యెహోషువ వారిని కొట్టి చంపి అయిదు చెట్ల మీద వారిని ఉరితీసెను. వారి శవములు సాయంకాలము వరకు ఆ చెట్ల మీద వ్రేలాడుచుండెను. ప్రొద్దుగ్రుంకు సమయమున యెహోషువ సెలవియ్యగా జనులు చెట్ల మీద నుండి వారిని దించి, వారు దాగిన గుహలోనే ఆ శవములను పడవేసి ఆ గుహ ద్వారమున గొప్ప రాళ్లను వేసిరి. ఆ రాళ్లు నేటివరకు ఉన్నవి.

**28-43వ. దక్షిణ రాజుల సంధిని భంగము చేయుట :-** 28-40వ. యెహోషువ అతనితో కూడా ఇశ్రాయేలీయులందరును బహుకాలము దక్షిణ దేశపు రాజులతో యుద్ధము చేసి రాజులనందరిని జయించి, మరెన్నడు కలసి రాలేని రీతిగా శేషమేమియు లేకుండా సమస్తమును నిర్మూలము చేసెను.

**41-43వ. దక్షిణ దేశపు రాజులనందరిని జయించుట :-** కాదేషుబర్నేయ మొదలుకొని గాజా వరకు గిబియోను వరకు గోషేను దేశమంతటిని యెహోషువ జయించెను. ఇశ్రాయేలు దేవుడైన యెహోవా ఇశ్రాయేలీయుల పక్షముగా యుద్ధము చేయుచుండెను. 1 సమూ 17-47 యుద్ధము యెహోవాదే. ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునను మాట ప్రకారము ఆ సమస్త రాజులనందరిని వారి దేశములను యెహోషువ ఒక దెబ్బతోనే పట్టుకొనెను. తరువాత యెహోషువయు అతనితో కూడా ఇశ్రాయేలీయులందరును గిల్గాలు లోని పాళెమునకు తిరిగి వచ్చిరి.

యెహోషువ పట్టుకొనిన రాజ్యములు రాజుల పేరుల అర్థములనుండి విశ్వాసులమైన మనకు పాఠములుగా ఉన్నవి.

## 11వ అధ్యాయము 15 ఉత్తర దేశములను పట్టుకొనుట.

## 11వ అధ్యాయము (5+4+6+8=23వ.)

**అంశము :- 15 ఉత్తర దేశములను పట్టుకొనుట (23వ.)**

**1-5వ. ఉత్తర దిక్కున నున్న రాజులందరు ఐక్యమగుట :-** హాసోరు రాజైన యాబీను (11:10వ. పూర్వము హాసోరు సమస్త రాజ్యములకు ప్రధానము)

జరిగిన వాటిని గూర్చి విని మాదోను రాజైన యోబాబుకును షిమ్రోను రాజుకును అక్షాపు రాజుకును, మరియు యాబీను తనకు నలుదిక్కుల నున్న రాజులందరికి వర్తమానము

పంపగా వారు సముద్ర తీరమందలి యిసుక రేణువులంత విస్తారముగా సైనికులను సమకూర్చుకొని గుఱ్ఱములు రథములతో వచ్చిరి. ఆ రాజులందరు కూడుకొని ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు మేరోము నీళ్ల యొద్దకు వచ్చి దిగారు.

**6-9వ. పాలస్తీనకు ఉత్తర దిక్కున నున్న రాజులందరిని దేవుడు అప్పగించుట:-**

6. ఇక్కడ మూడు విషయములు గమనించతగినవి.

1. యెహోవా "వారికి భయపడకుము" అన్నాడు. భయపడకుము అనుమాట యెహో 1:5,9, 8:1, 10:8,25లో ఇప్పటికి ఐదుసార్లు చెప్పాడు. పలు సమయములలో భయపడు విశ్వాసులమైన మనకు ఈ మాట ధైర్యమును కలిగించును. ద్వితీ 20:4 మీ కొరకు మీ శత్రువులతో యుద్ధము చేసి మిమ్మును రక్షించువాడు మీ దేవుడైన యెహోవాయే అను వాగ్దానమును మరొకసారి స్థిరపడుచున్నాడు.

2. 11:6వ.లో "రేపు ఈ వేళకు ఇశ్రాయేలీయుల చేత సంహరింపబడిన వారినిగా నేను వారినందరిని అప్పగించెదను". రేపు ఈ వేళకు అని సమయమును చెప్పిన దేవుడు యెహో 10:11-14లో తాను చెప్పిన మాట నెరవేర్చుటకై సూర్యచంద్రులను ఒక దినము ఆపాడు.

3. నీవు వారి గుఱ్ఱముల గుదికాలి నరమును తెగకోసి వారి రథములను అగ్నిచేత కాల్చుదువని యెహోషువతో సెలవిచ్చెను. ఇప్పుడు యుద్ధము ముగిసినను శత్రువు మరలా యుద్ధమునకు సిద్ధపడలేని రీతిగా యుద్ధ పరికరములను రథములను కాల్చివేసి గుర్రముల కాలి నరమును తెగకోసి వాటిని పనికిరానివిగా చేయాలి అని అన్నాడు.

**7-8వ.** కాబట్టి యెహోషువయు యోధులందరు హఠాత్తుగా మేరోము నీళ్ల యొద్దకు వారి మీదికి వచ్చి వారిని తరిమి నిశ్శేషముగా చంపి యెహోవా సెలవిచ్చినట్లు గుఱ్ఱముల కాలి నరమును కోసి వారి రథములను అగ్నితో కాల్చి వేసిరి. అపో. 18:10-11 నేను నీకు తోడైయున్నాను. ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని పౌలుతో చెప్పగా అతడు వారి మధ్య దేవుని వాక్యము బోధించుచు, ఒక సంవత్సరము మీద ఆరు నెలలు అక్కడ నివసించెను. 1 కొరిం 9:16 సువార్తను ప్రకటింపవలసిన భారము నా మీద మోపబడి యున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ అని గుర్తించాడు. దేవుడు చెప్పిన పనిని చేయకపోతే దేవుడు శిక్షించును. యిర్మి 31:18. నీవు నన్ను శిక్షించితివి. కాడికి అలవాటుకాని కోడె దెబ్బలకు లోబడునట్లుగా నేను శిక్షకు లోబడు చున్నాను. నీవు నా దేవుడవైన యెహోవావు. నీవు నా మనస్సును త్రిప్పిన యెడల నేను తిరుగుదును అని ఎఫ్రాయిము అంగలార్చుచుండగా - అలాగే మనము సువార్త ప్రకటించి

ఆత్మలను సంపాదించి పట్టణములను ప్రభుకై పట్టుకొనుటలో భయముతో, శ్రద్ధతో చేయాలి. లేని యెడల దేవుడు శిక్షించును అని గుర్తించాలి.

**10-15వ. దేవుడు మోషే ద్వారా ఇచ్చిన ఆజ్ఞను పూర్తిగా నెరవేర్చుట :-** 10వ. ఆ కాలమున యెహోషువ వెనుకకు తిరిగి సమస్త రాజ్యములకు ప్రధానమైన హాసోరును పట్టుకొని దాని రాజును కత్తివాతను హతము చేసెను. **11-12వ.** ఇశ్రాయేలీయులు దానిలోనున్న వారిని కత్తివాతను హతము చేసిరి. ఎవరును తప్పించుకొనకుండా యెహోషువ వారినందరిని నిర్మూలము చేసెను. అతడు హాసోరును అగ్నితో కాల్చివేసెను. యెహోషువ వారి ఇతర పట్టణములను కూడా పట్టుకొని ఆ రాజులనందరిని హతము చేసి నిర్మూలము చేసెను. 13వ. యెహోషువ హాసోరును కాల్చివేసెను గాని మెట్టల మీద కట్టబడియున్న పట్టణములను ఇశ్రాయేలీయులు కాల్చివేయలేదు. ఇది ప్రజల అవిధేయత. 14-15వ. ఆ పట్టణములలో కొల్లసొమ్మును పశువులను ఇశ్రాయేలీయులు దోచుకొనిరి. నరులలో అందరిని హతము చేసి యెహోవా ఆజ్ఞాపించిన వాటన్నిటిలో నొకటియు అతడు చేయక విడువలేదు.

**16-23వ. ఉత్తర దేశమును సంపూర్ణముగా జయించుట :-** 16-17వ. యెహోషువ శేయీరుకు పోవు హాలాకుకొండ మొదలుకొని లెబానోను లోయలో హెర్మోను కొండ దిగువనున్న బయల్గాదు వరకు వాటి లోయలను వాటి రాజులనందరిని పట్టుకొని వారిని కొట్టి చంపెను.

**18-20వ. ఉత్తరదేశ సరిహద్దులు :-** బహు దినములు యెహోషువ ఆ రాజులందరితో యుద్ధము చేసెను. (6-12 అధ్యాయములలో యుద్ధము చేసిన కాలము ఏడు సంవత్సరములుగా తలంచగలము. సంపూర్ణ కాలము యెహో 14:7, 10వ. దేశమును వేగు చూచినపుడు కాలేబు వయసు 40 సంవత్సరములు. అప్పటినుండి మొత్తము 40 సం॥ నడిచాడు. సీనాయి అరణ్యములో 38 ఏండ్లు పోగా మిగిలిన ఏడు సంవత్సరములు కనానులో నడచియుండాలి. కనుక కనానులో యుద్ధకాలము ఏడు ఏండ్లు.) గిబియోను నివాసులైన హివ్వీయులుగాక. ఇశ్రాయేలీయులతో సంధి చేసిన పట్టణము మరి ఏదియు లేదు. ఆ పట్టణములన్నిటిని వారు యుద్ధములో పట్టుకొనిరి.

**21-23వ. అనాకీయులను నిర్మూలము చేయుట :-** 21-22వ. కాలము యెహోషువ అనాకీయులను నాశనము చేసెను. యెహోషువ వారిని వారి పట్టణములను నిర్మూలము చేసెను. ఇశ్రాయేలీయుల దేశమందు అనాకీయులలో ఎవడును మిగిలియుండలేదు. గాజాలోను గాతులోను అష్దోదులోను మాత్రమే కొందరు మిగిలియుండిరి. ఇట్టి ప్రజల

అవిధేయతను బట్టి న్యాయాధిపతుల గ్రంథము, సమూయేలు గ్రంథకాలములో వీరు ఇశ్రాయేలీయులకు సమస్యగా ఉండిరి.

**23వ. ఇందులో నున్న మూడు అంశములు :-** 1) యెహోవా మోషేతో చెప్పినట్లు యెహోషువ దేశమంతటిని పట్టుకొనెను. (11:13,22లో తప్ప) యోహా 17:4లో యేసుప్రభువు చెప్పినట్లు "చేయుటకు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమిమీద నిన్ను మహిమపరచితిని" అన్నట్లు యేసుకు ముంగుర్తుగా నున్న యెహోషువ అంతటిని పట్టుకున్నాడు. దేవుడు నీకు చెప్పిన, అప్పగించిన సమస్తమును ప్రభువు కొరకు పట్టుకొన్నావా? 2 తిమో 4:7లో మంచి పోరాటము పోరాడితిని. నా పరుగు కడముట్టించితిని. విశ్వాసము కాపాడుకొంటిని అని పౌలు చెప్పాడు. ఆలాగు మనము చెప్పగలమా? 2) యెహోషువ వారి గోత్రముల చొప్పున ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా దానినప్పగించెను. పట్టుకొనుట మాత్రము కాక యెహో 19:49-51వ. సరిహద్దులను బట్టి ఆ దేశమును స్వాస్థ్యములుగా పంచిపెట్టుట ముగించిన తర్వాత ఇశ్రాయేలీయులు యెహోషువకు స్వాస్థ్యమిచ్చిరి. యెహోవా సెలవిచ్చిన దానిని బట్టి వారు అతడు అడిగిన పట్టణమును అనగా ఎఫ్రాయిమీయుల మధ్య ప్రదేశములో నున్న తిమ్నత్సెరహును అతనికిచ్చిరి. అతడు ఆ పట్టణమును కట్టించి దానిలో నివసించెను. అప్పుడు వారు దేశమును పంచిపెట్టుట ముగించిరి. కనుక యెహోషువ ఎవరెవరిది వారికి నమ్మకముగా అప్పగించాడు. తానేమీ తీసికొనలేదు. ప్రజలు ఇచ్చినప్పుడే తీసుకొని పట్టణముగా కట్టి అందులో నివసించాడు. దీనిని నెరవేర్చే 13-24 అధ్యాయాలు. 3) అప్పుడు యుద్ధము లేకుండా దేశము సుభిక్షముగా నుండెను. దేవుడిచ్చిన స్వాస్థ్యమును అనుభవించుటకు యుద్ధ కాలము తగినది కాదు. యుద్ధము లేనప్పుడు స్వాస్థ్యమును అనుభవించుటకు వీలుండును. అట్టి స్థితిని దేశములో కలిగించాడు. ఇట్టి మాదిరిని మనము అనుసరించుదుము గాక.

**15-19 అ.లో స్వాస్థ్యముగా ఇచ్చిన పట్టణములు వివరములు కలవు.**

1) 15అ.లో యూదా కలిగిన స్వాస్థ్యము తొంభైఒక పట్టణములు.
2) 18అ.లో బెన్యామీనీయులకు కలిగిన స్వాస్థ్యము ఇరువది ఆరు పట్టణములు.
3) 19అ.లో ఆషేరీయులకు కలిగిన స్వాస్థ్యము ఇరువది రెండు పట్టణములు.
4) 19అ.లో నఫ్తాలీయులకు కలిగిన స్వాస్థ్యము పందొమ్మిది పట్టణములు.
5) 19అ.లో దానియులకు కలిగిన స్వాస్థ్యము పదునెనిమిది పట్టణములు.
6) 19అ.లో షిమ్యోనీయులకు కలిగిన స్వాస్థ్యము పదిహేడు పట్టణములు.

7) 19అ.లో ఇశ్శాఖారీయులకు కలిగిన స్వాస్థ్యము పదిహేడు పట్టణములు.

8) 19అ.లో జెబూలూనీయులకు కలిగిన స్వాస్థ్యము పంద్రెండు పట్టణములు.

## 12వ అధ్యాయము (6+18=24వ.)

**అంశము :- పట్టబడిన 31 పట్టణముల / రాజ్యముల వివరములు (24వ.)**

**1-6వ. యోర్దానుకు తూర్పున పట్టబడిన రాజ్యముల హద్దులు :-** ఇశ్రాయేలీయులు యోర్దానుకు తూర్పుగా అవతల నున్న ఆర్నోను లోయ మొదలుకొని హెర్మోను కొండ వరకు తూర్పునందలి మైదానమంతటిలో హతముచేసి వారి దేశములను స్వాధీనపరచుకొనిన రాజులు ఎవరనగా అమోరీయుల రాజైన సీహోను హెష్బోనులో నివసించి, అర్నోను ఏటి తీరమునందలి అరోయేరు నుండి, అమ్మోనీయులకు సరిహద్దుగా నున్న యెబ్బోకు ఏటిలోయ వరకును, తూర్పు దిక్కున కిన్నెరెతు సముద్రము వరకును, బెత్యేషిమోతు మార్గమున ఉప్పు సముద్రముగానున్న అరాబా సముద్రము వరకును, దక్షిణ దిక్కున పిస్గా కొండచరియల దిగువ నున్న మైదానము వరకును ఏలినవాడు. (ప్రతి విశ్వాసి సీహోను వశమున నున్న అనేక దేశములను యెహోషువ పట్టుకున్నట్లు మనమును సాతాను వశమున ఉన్న అనేక దేశములలో ప్రాంతములలో సువార్త ప్రకటించి ఆత్మలను సంపాదించి సంఘములను ఏర్పరచాలని నేర్చుకొందము.) ఇశ్రాయేలీయుల బాషాను రాజైన ఓగు దేశమును పట్టుకొనిరి. యెహోవా సేవకుడైన మోషేయు ఇశ్రాయేలీయులును వారిని హతము చేసి, యెహోవా సేవకుడైన మోషే రూబేనీయులకు గాదీయులకు మనష్షే అర్ధ గోత్రపు వారికిని స్వాస్థ్యముగా దానినిచ్చెను.

**7-24వ. పట్టబడిన దక్షణ రాజ్యములు:-** యొర్దానుకు అవతల, అనగా పడమటి దిక్కున యెహూషువ జయించిన రాజులను ఇశ్రాయేలీయులకు వారి గోత్రముల చొప్పున స్వాస్థ్యముగా ఇచ్చెను. హిత్తీయులు అమోరీయులు కనానీయులు పెరిజ్జీయులు హివ్వీయులు యెబూసీయులను వారి రాజులను ఇశ్రాయేలీయులు పట్టుకొనిరి. వారి రాజ్యముల పేరుల అర్థములు బ్రాకెట్‌లో చెప్పబడినది. ఆ అర్థముల నుండి ఆత్మీయ పాఠము నేర్చుకొందము. మధ్య రాజ్యములు (3 రాజులు) (1) యెరికో (సువాసన) రాజు

9వ. (2) బేతేలునొద్ద నున్న హాయి (రాతికుప్పలు) రాజు (3) గిల్గాలుతో కలిసి యూదు రాజ్యములు.

దక్షిణ దేశపు రాజ్యములు (13 రాజులు) యెరూషలేము (సమాధానము) రాజు,

10వ. హెబ్రోను (సహవాసము) రాజు,యర్మూతు (ఉన్నత స్థలము) రాజు,

11వ. లాకీషు (నరుని నడత, కష్టతరము) రాజు, ఎగ్లోను (దూడ) రాజు,

12వ. గెజెరు (వేరుపడినది) రాజు, దెబీరు (దేవుని వాక్యము) రాజు,

13వ. గెదెరు (కంచె, ప్రాకారము) రాజు, హూర్మా (ప్రతిష్టితము, నిర్మూలమైనది) రాజు,

14వ. అరాదు (పారిపోయినవాడు) రాజు, లిబ్నా (తెలుపు) రాజు,

15వ. అదుల్లాము (విశ్రాంతి స్థలము) రాజు, మక్కేదా (గొల్లలు దిగు స్థలము) రాజు,

16వ. బేతేలు (దేవుని ఇల్లు) రాజు,

ఉత్తరదేశపు రాజ్యములు (15 రాజ్యములు) తప్పూయ (రేగిపండు, ఉసిరి)రాజు,

17వ. హెపెరు (గొయ్యి) రాజు, అఫెకు (బలము, ఆటంకము) రాజు,

18వ. లష్షారోను (షారోను) రాజు, మాదోను (పోరాటము)రాజు,

19వ. హాసోరు (ప్రకాశించుట) రాజు, షిమ్రోన్మెరోను(ఒక పట్టణము) రాజు,

20వ. అక్షాపు (ప్రతిష్టితము) రాజు, తానాకు ( ఒక పట్టణము) రాజు,

21వ. మెగిద్దో (గుంపులు కూడు స్థలము) రాజు, కెదెషు (పరిశుద్ధమైనది) రాజు,

22వ. కర్మెలులో (ఫలవంతమైన భూమి) యొక్నెయాము(జనము కూడుట) రాజు,

23వ. దోరు మెట్టలలో దొరురాజు గిల్గాలు (దొరలుట)లోని గోయీయుల (జనములు) రాజు, తిర్సా (సంతోష దాయకము) రాజు.

## 3. 13 – 19వ అధ్యా. పాలస్తీనాను పంచుకొనుట

13అ. యోర్దాను అద్దరిని రూబెను, గాదు, మనష్షే అర్ధగోత్రములకు స్వాస్థ్యము.

14అ. కాలేబు స్వాస్థ్యము పంచుట (13వ.)

15అ. యూదా గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (20వ.)

16అ. ఎఫ్రాయీము గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (5వ)

17అ. మనష్షే అర్ధగోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (1వ.)

18అ. బెన్యామీను గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (11వ.)

19అ. మిగిలిన ఆరు గోత్రములకు స్వాస్తయము పంచుట (49వ.) – ఇశ్రాయేలీయులు యెహోషువకు స్వాస్థ్యమిచ్చుట. (50వ)

యెహోషువ గ్రంథములో 13–19 అధ్యాయాలలో పంచుకొనుట అను పదము.

1. 13:6వ. మన్యపు నివాసుల నందరినీ సీదోనీయులనందరిని నేను ఇశ్రాయేలీయుల యెదుట నుండి వెళ్ళగొట్టెదను. కావున నేను నీ కాజ్ఞాపించినట్లు నీవు ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా దాని పంచిపెట్టవలెను.
2. 13:7వ. తొమ్మిది గోత్రములకును మనష్షే అర్ధ గోత్రమునకును ఈ దేశమును స్వాస్థ్యముగా పంచిపెట్టుము.
3. 13:32వ. యెరికో యొద్ద తూర్పుదిక్కున యొర్దాను అవతలనున్న మోయాబు మైదానములో మోషేపంచిపెట్టిన స్వాస్థ్యములు ఇవి.
4. 13:33వ. లేవీగోత్రమునకు మోషే స్వాస్థ్యము పంచిపెట్టలేదు. ఏలయనగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహూవా వారితో సెలవిచ్చినట్లు ఆయన వారికి స్వాస్థ్యము.
5. 14:2వ. మోషే ద్వారా యెహూవా ఆజ్ఞాపించినట్లు యాజకుడైన ఎలియాజరును నూను కుమారుడైన యెహూషువయు ఇశ్రాయేలీయుల గోత్రములయొక్క పితరుల కుటుంబముల ప్రధానులునుచీట్లు వేసి, తొమ్మిది గోత్రముల వారికిని అర్ధగోత్రపు వారికిని ఆ స్వాస్థ్యములను పంచిపెట్టిరి.
6. 14:5వ. యెహూవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు చేసి దేశమును పంచుకొనిరి.
7. 18:5వ. వారు ఏడువంతులుగా దాని పంచుకొందురు. యూదా వంశస్థులు దక్షిణ

దిక్కున తమ సరిహద్దులోపల నిలిచి యుండవలెను. యోసేపు పుత్రులు ఉత్తర దిక్కున తమ సరిహద్దులోపల నిలిచియుండవలెను.

8. 18:10వ. వారికొరకు యెహూషువ షిలోహులో యెహూవా సన్నిధిని వంతు చీట్లు వేసి, వారి వారి వంతులచొప్పున ఇశ్రాయేలీయులకు దేశమును పంచిపెట్టెను.

9. 19:49వ. సరిహద్దులనుబట్టి ఆ దేశమును స్వాస్థ్యములుగా పంచి పెట్టుట ముగించిన తర్వాత ఇశ్రాయేలీయులు నూను కుమారుడైన యెహూషువకు స్వాస్థ్యమిచ్చిరి.

10. 19:51వ. యాజకుడైన ఎలియాజరును నూను కుమారుడైన యెహోషువయు ఇశ్రాయేలీయుల గోత్రముల యొక్క పితరుల కుటుంబములలోని ముఖ్యులు షిలోహులో నున్న ప్రత్యక్షపు గుడారమునొద్ద యెహూవా సన్నిధిని చీట్ల వలన పంపకము చేసి వారు దేశమును పంచిపెట్టుట ముగించిరి.

గమనిక:- పంచి పెట్టుట 19 అధ్యాయముతో ముగియును.

## 13వ అధ్యాయము (7+7+9+5+5=33వ)

**అంశము:- యోర్దానుకు తూర్పు వైపున ఉన్న రెండున్న గోత్రములకు స్వాస్థ్యము**

**1-7వ. స్వాస్థ్యమును పంచిపెట్టుటను గూర్చిన ఆజ్ఞ:-** యెహూషువ బహు దినములు గడచిన వృద్ధుడవు. కాగా యెహూవా అతనికి ఈలాగు సెలవిచ్చెను. నీవు బహు దినములు గడచిన వృద్ధుడవు స్వాధీన పరచుకొనుటకు అతి విస్తారమైన దేశము ఇంకమిగిలియున్నది. దేశములను పట్టుకొనిన తరువాత స్వాధీన పరచుకోవాలి. స్వాస్థ్యముగా వాటిని పంచిపెట్టవలెను. కనానీయులవని యెంచబడిన యోర్ధానుకు పడమటి వైపు నున్న దేశము మిగిలియున్నది. నేను నీ కాజ్ఞాపించినట్లు నీవు స్వాధీనపరచుకొని ఇశ్రాయేలీయుల తొమ్మిది గోత్రములకు మనష్షే అర్ధగోత్రము నకును ఈ దేశమును స్వాస్థ్యముగా పంచిపెట్టుము అని యెహూషువకు చెప్పాడు.

**8-14వ. పట్టబడిన పురములు. పట్టబడని పురములు:-** యెహూవా సేవకుడైన మోషే వారికిచ్చినట్లు రూబేనీయులు గాదీయులు తూర్పు దిక్కున యొర్దాను అవతల మోషే వారికిచ్చిన స్వాస్థ్యమును పొందిరి. మోషే ఆరాజులను జయించి వారి దేశమును పట్టుకొనెను. అయితే ఇశ్రాయేలీయులు గెషూరీయుల మాయకాతీయుల దేశములను పట్టుకొనలేదు. గనుక వారు నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్యను నివసించుచున్నారు. ఇది ఇశ్రాయేలీయుల లోపమే.

**15-23వ. రూబేనీయులకు మోషే ఇచ్చిన స్వాస్థ్యము:-** వారి వంశములను బట్టి మోషే రూబేనీయులకు సంఖ్యా 32:28-33వ.లో స్వాస్థ్యమిచ్చెను. వారి హద్దుల పట్టణములు చెప్పబడినవి.

**24-28వ. మోషేగాదు గోత్రమునకు స్వాస్థ్యమిచ్చుట:-** మోషేగాదు గోత్రమును అనగా గాదీయులకు వారివంశముల చొప్పున సంఖ్యా 32:28-23వ.లో స్వాస్థ్యమిచ్చెను. వారి సరిహద్దుల గాదీయులకు స్వాస్థ్యమైన పట్టణములు గ్రామముల వివరములు చెప్పబడినవి.

**29-33వ. మనష్షే అర్ధగోత్రమునకు స్వాస్థ్యమిచ్చుట:-** మోషే మనష్షే అర్ధ గోత్రమునకు సంఖ్యా 32:28-23వ.లో స్వాస్థ్యములు ఇచ్చెను. వారి సరిహద్దుల పట్టణములు చెప్పబడినవి. 33వ. లేవీ గోత్రమునకు మోషే స్వాస్థ్యము పంచిపెట్టలేదు. ఏలయనగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారిలో సెలవిచ్చినట్లు ఆయనే వారికి స్వాస్థ్యము. 14వ. లేవీ గోత్రమునకే అతడు స్వాస్థ్యము ఇయ్యలేదు. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారితో సంఖ్యా 18:9వ.లో చెప్పినట్లు ఆయనకు అర్పింపబడు హోమములే వారికి స్వాస్థ్యము. సంఖ్యా 18:21వ.లో లేవీయులు చేయు సేవకు, అనగా ప్రత్యక్షపు గుడారము యొక్క సేవకు నేను ఇశ్రాయేలీయుల దశమ భాగములన్నిటిని వారికి స్వాస్థ్యముగా ఇచ్చితిని అన్నాడు. సంఖ్యా 18:9-10వ. అగ్నిలో దహింపబడని అతి పరిశుద్ధమైన వాటిలో నీకు రావలసినవి, వారి నైవేద్యములన్నిటిలోను, వారి పాపపరిహారార్ధ బలులన్నిటిలోను, వారి అపరాధ పరిహారార్ధ బలులన్నిటిలోను వారు నాకు తిరిగి చెల్లించు అర్పణము లన్నియు నీకును నీ కుమారులకును ఇచ్చితిని అని యెహోవా అన్నాడు. మీలో అతిపరిశుద్ధమైనవారు అతిపరిశుద్ధ స్థలములో వాటిని తినవలెను.

## 14వ అధ్యాయము (5+5+5)=15వ.

### అంశము :- కాలేబుకు స్వాస్థ్యము పంచిపెట్టబడుట (13వ.)

**1-5వ. చీట్లువేసి దేశమును పంచుట :-** మోషే ద్వారా యెహోవా ఆజ్ఞాపించినట్లు యాజకుడైన ఎలియాజరును యెహోషువయు ఇశ్రాయేలీయుల గోత్రముల యొక్క పితరుల కుటుంబముల ప్రధానులను చీట్లువేసి, తొమ్మిదిన్నర గోత్రములకు స్వాస్థ్యములకు పంచిపెట్టిరి. మోషే రెండున్నర గోత్రములకు యొర్దాను అవతలి స్వాస్థ్యములనిచ్చియుండెను.

**13:33వ.** అతడు వారిలో లేవీయులకు ఏ స్వాస్థ్యము ఇయ్యలేదు. యెహోవాయే వారికి స్వాస్థ్యము. యెహో 13:14. లేవీ గోత్రమునకే అతడు స్వాస్థ్యము ఇయ్యలేదు. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా వారితో సెలవిచ్చినట్లు ఆయనకు అర్పింపబడు హోమములే వారికి

స్వాస్థ్యము. సంఖ్యా 33:2-7వ. కాని ఇశ్రాయేలీయులు తాము పొందు స్వాస్థ్యములో లేవీయులు నివసించుటకు పురములను చుట్టునున్న పల్లెలను ఇయ్యవలెనని వారికాజ్ఞాపించుము అన్నాడు. 3) వారు నివసించుటకు ఆ పురములు వారివగును. వాటి పొలములు వారి పశువులకును వారి మందలకును వారి సమస్త జంతువులకును ఉండవలెను. 4) మీరు లేవీయులకిచ్చు పురముల పల్లెల ప్రతిపురము యొక్క గోడ మొదలుకొని చుట్టు వెయ్యి మూరలు 5) మీరు ఆ పురముల వెలుపల నుండి తూర్పు దిక్కున రెండు వేల మూరలను, దక్షిణ దిక్కున రెండువేల మూరలను, పడమటి దిక్కున రెండు వేల మూరలను, ఉత్తర దిక్కున రెండు వేల మూరలను కొలవవలెను. ఆ నడుమ పురముండవలెను. అది వారి పురములకు పల్లెలుగా నుండును. 6) మీరు లేవీయులకిచ్చు పురములలో ఆరు ఆశ్రయ పురములుండ వలెను. నరహంతకుడు వాటిలోనికి పారిపోవునట్లు వాటిని నియమింపవలెను.

**4-5వ.** లేవీయుల స్వాస్థ్యము యోసేపుకు ఇవ్వబడగా యోసేపు కుమారులగు మనష్షే ఎఫ్రాయిము అను రెండు గోత్రములు వేరు వేరుగా స్వాస్థ్యములను పొందిరి. వారు లేవీయులకు నివసించుటకు పట్టణములను వారి పశువులకును వారి మందలకును పట్టణ సమీప భూములను కాక లేవీయులకు ఆ దేశమున ఏ స్వాస్థ్యము ఇయ్యలేదు. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు చేసి దేశమును పంచుకొనిరి.

**6-10వ. యెహోవాను నిండు మనస్సుతో అనుసరించిన కాలేబు :-** యూదా వంశస్థులు గిల్గాలులో యెహోషువ యొద్దకు రాగా కాలేబు అతనితో ఈలాగు మనవి చేసెను. కాదేషుబర్నేయలో దైవజనుడైన మోషేతో యెహోవా నన్ను గూర్చి నిన్ను గూర్చి చెప్పిన మాట నీవెరుగుదువు. సంఖ్యా 13:17-33 వచనములను గమనించాలి. దేశమును వేగు చూచుటకు యెహోవా సేవకుడైన మోషే కాదేషు బర్నేయలోనుండి కాలేబును పంపినప్పుడు నలువది ఏండ్లవాడు, మీరు ఆ దేశపు పండ్లలో కొన్ని తీసికొని రండని మోషే చెప్పగా, ఎష్కోలు లోయలోనికి వచ్చి అక్కడ ఒక్క గెలగల ద్రాక్షచెట్టు యొక్క కొమ్మను కోసి దండెతో ఇద్దరు మోసికొనివచ్చిరి. అది పాలుతేనెలు ప్రవహించు దేశమే. దాని పండ్లు ఇవి. ఆ దేశములో నివసించు జనులు బలవంతులు. వారి పట్టణములు ప్రాకారముగలవి. అవి మిక్కిలి గొప్పవి అని చెప్పిరి. కాలేబుతో కూడవచ్చిన వేగులవారు నెఫీలీయులను చూచితిమి. వారు మనకంటె బలవంతులు; మా దృష్టికి మేము మిడతలవలె ఉంటిమి. వారి దృష్టికిని అట్లే ఉంటిమనిరి. మనము వారి మీదికి పోజాలమనిరి. ఇక్కడ కాలేబు గుణములు గమనించదగినవి.

కాలేబు 1) ఎవరికిని భయపడక 2) చూచినది చూచినట్టే చెప్పి 3) మంచి వర్తమానము తెచ్చాడు. 4) దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించాడు. సహోదరులగు వేగులవారు జనుల హృదయములు కరుగచేయగా 5) మోషే యెదుట కాలేబు జనులను నిమ్మళపరచాడు. 6) మనము నిశ్చయముగా వెళ్లుదుము అన్నాడు. 7) దాని స్వాధీనపరచుకొందుము అన్నాడు. 8) దాని జయించుటకు మనశక్తి చాలును అన్నాడు. కాలేబు మోషే ఎదుట చెప్పిన ఆ మాటల నెరవేర్పుగా ముప్పది ఎనిమిది ఏండ్ల తరువాత కనానులో జయములను చూచుచున్నాము. యెహోషువ గ్రంథములో వ్రాయబడిన జయముల వచనాలు గమనింతము.

1. యెహో 10:40. అప్పుడు యెహోషువ మన్య ప్రదేశమును దక్షిణ ప్రదేశమును షెఫేలా ప్రదేశమును చరియల ప్రదేశమును వాటి రాజులనందరిని జయించెను. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఆజ్ఞాపించినట్లు అతడు శేషమేమియు లేకుండా ఊపిరిగల సమస్తమును నిర్మూలము చేసెను.
2. యెహో 10:41 కాదేషు బర్నేయ మొదలుకొని గాజువరకు గిబియోనువరకు గోషేను దేశమంతటిని యెహోషువ జయించెను.
3. యెహో 13:12. రెఫాయీయుల శేషములో అష్తారోతులోను ఎద్రెయీలోను ఏలికయైన ఓగు రాజ్యమంత మిగిలియున్నది. మోషే ఆ రాజులను జయించి వారి దేశమును పట్టుకొనెను. యెహో 13:21 మోషే జయించినవాడునైన సీహోను వశముననున్న ఎవీరేకెము, సూరు, హోరు, రేబ అను మిద్యాను రాజుల దేశమును అమోరీయుల రాజ్యమంతయు వారికి స్వాస్థ్యముగా ఇచ్చెను.
4. యెహో 12:7 యొర్దానుకు అవతల, అనగా పడమటి దిక్కున లెబానోను లోయలోని బయల్గాదు మొదలుకొని శేయీరు వరకునుండు హాలాకుకొండ వరకు యెహోషువయు ఇశ్రాయేలీయులును జయించి యెహోషువ ఇశ్రాయేలీయులకు వారి గోత్రముల చొప్పున స్వాస్థ్యముగా ఇచ్చెను.

నూతన నిబంధనలో ప్రతి విశ్వాసి సువార్తను ప్రకటించి ఆత్మలను సంపాదించి మత్త 28:19 ప్రకారము శిష్యులనుగా చేసి బాప్తిస్మమిచ్చి స్థానికముగా సంఘములను కట్టాలి.

యెహో 12:7లో ఇశ్రాయేలీయులు 31 రాజ్యములను జయించి పట్టుకొన్నట్లు మనమును ప్రభువు కొరకు దేశములను ఆత్మీయముగా జయించాలి. ప్రకటన 2,3 అధ్యాయములలో జయించుటను గూర్చి ప్రభువు చెప్పిన మాటలను గమనింతము.

1. ప్రక 2:7వ. చెవిగలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినునుగాక. జయించు వానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును.
2. ప్రక 2:10వ. మీరు శోధింపబడునట్లు అపవాది కొందరిని చెరలో వేయింప బోవుచున్నాడు. పది దినములు శ్రమ కలుగును. నమ్మకముగా ఉండుము. నీకు జీవకిరీటమిచ్చెదను.
3. ప్రక 2:11వ. సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించువాడు రెండవ మరణము వలన ఏ హానియు చెందదు.
4. ప్రక 2:17వ. సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక. జయించువానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. అతనికి తెల్లరాతినిత్తును. ఆ రాతి మీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును. పొందినవానికి గాని అది మరి యెవనికిని తెలియదు.
5. ప్రక 2:26వ. నేను నా తండ్రివలన అధికారము పొందినట్లు జయించుచు, అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను.
6. ప్రక 3:5వ. జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును. జీవగ్రంథములో నుండి అతని పేరు తుడుపు పెట్టక, నా తండ్రి యెదుటను... అతని పేరు ఒప్పుకొందును.
7. ప్రక 3:12వ. జయించువానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను. అందులో నుండి వాడు ఇకమీదట ఎన్నటికిని వెలుపలికి పోడు.
8. ప్రక 3:21వ. నేను జయించి నా తండ్రితో కూడా ఆయన సింహాసనము నందు కూర్చుండియున్న ప్రకారము జయించువానిని నాతో కూడా నా సింహాసనమునందు కూర్చుండనిచ్చెదను.

**సంఖ్యా 8:23-26వ.** మోషేకు లేవీయులను గూర్చిన విధి. ఇరువది యైదేండ్లు మొదలుకొని పై ప్రాయముగల ప్రతివాడును ప్రత్యక్షపు గుడారము యొక్క సేవలో పనిచేయుటకు రావలెను. అయితే ఏబది ఏండ్ల వయస్సు పొందిన పిమ్మట వారు ఆ పని మాని ఊరకుండవలెను. వారు కాపాడవలసిన వాటిని కాపాడుటలో తమ గోత్రపు వారితో కూడ పరిచర్య చేయవలెను గాని పనిచేయవలదు అని దేవుడు చెప్పాడు.

**11-15వ. యెఫున్నె కుమారుడైన కాలేబు స్వాస్థ్యమును పొందుట :-** మోషే నన్ను పంపిననాడు నాకెంత బలమో నేటివరకు నాకెంత బలమున్నది. యెహోవా సెలవిచ్చిన యీ కొండ

ప్రదేశమును నాకు దయచేయుము. యెహోవా నాకు తోడైయుండిన యెడల యెహోవా సెలవిచ్చినట్లు వారి దేశమును స్వాధీనపరచు కొందును అని కాలేబు అన్నాడు. ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించు కాలేబువంటివారు బైబిలులో మరొకరు కనిపించరు. యెహో 14:8,9,13వ. మత్తయి 22:36 ప్రకారము నీ పూర్ణమనస్సుతోను... నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెనననుదియే ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ. కాలేబు ఈ ఆజ్ఞను నెరవేర్చినట్లు తలంచగలము. గనుక యెహోషువ అతని దీవించి అతనికి హెబ్రోనును స్వాస్థ్యముగా ఇచ్చెను.

**యెహో 15:13-14.** హెబ్రోను ఒక జిల్లా / దేశము వంటిది. అక్కడ నుండి కాలేబు అనాకును అతని ముగ్గురు కుమారులను వెళ్లగొట్టి వారి దేశమును హెబ్రోనును స్వాధీన పరచుకొనెను. యెపున్నే అను మాటకు ప్రత్యేకించబడినవాడు అని అర్థము. కాలేబు అను పేరుకు కుక్క అని అర్థము. ఆరాధన అను పదము హెబ్రీలో (SHACHAH). దీని భావము కుక్క యజమాని కాళ్లపై వంగి పాదములను ముద్దు పెట్టుకొనుట. కాలేబు యూదా – స్తుతి గోత్రమునకు చెందినవాడు కనుక కుక్క వలె యజమానియైన యెహోవాను ఆరాధించు ఆరాధికుడు. యెహోవాను నిండు మనస్సుతో అనుసరించువాడు. కాలేబుకు ముగ్గురు కుమారులు. 1 దిన 4:15వ. కాలేబు కుమారులు ఈరూ అనగా కావలివాడు అని అర్థము. ఏల అనగా సింధూర వృక్షము. ఎరుపు రంగునిచ్చు వృక్షము అని అర్థము. నయము అనగా మనోహరుడు. అందము అని అర్థము. ముగ్గురు క్రీస్తు గుణములు కలవారు. క్రీస్తు అతి సుందరుడు; అతి మనోహరుడు, ఎర్రని రక్తమును కార్చినవాడు. తన ప్రజలను కాయు కాపరి – ప్రధాన కాపరి. ఒక కుమార్తె అక్సా, అక్సా అనగా అందె లేక కడియము. రాజులు పరిపాలించిన కాలములో గ్రంథములందు ప్రావీణ్యత గలవారికి కడియమును బహుకరించువారు. అక్సా గ్రంథములందు ప్రవీణత కలిగిందని భావము. వారి యింటిలో తండ్రి యెపున్నే కుమారుడు కాలేబు, అతని కుమారులు, కుమార్తె రక్షించబడి, ప్రత్యేక జీవితము జీవించుచూ కుటుంబ సమేతముగా ప్రభువును ఆరాధించు ఆరాధికులు. 15-17వ. దెబీరు అను పేరు గల కిర్యత్సేఫెరు హెబ్రోనునకు పది మైళ్ళ దూరమున కలదు. దెబీరు అనగా దేవుని వాక్యము అని కిర్యత్సేఫరు అనగా గ్రంథములుగల పట్టణము అని అర్థము. మొత్తముగా దేవుని వాక్యగ్రంథములు గల పట్టణము. అక్కడ నుండి కాలేబు దెబీరు అనగా దేవుని వాక్యము అను పేరుగల నివాసుల మీదికి యుద్ధమునకు పోయాడు. తనకు పెండ్లి కావలసిన కుమార్తె అక్సా ఉన్నందున కాలేబు కిర్యత్సేఫెరును పట్టుకొని దానిని కొల్లపెట్టిన వానికి నా కుమార్తెయైన అక్సాను ఇచ్చి పెండ్లి చేసెదనని చెప్పగా

కాలేబు సహోదరుడును కనజు కుమారుడునైన ఒత్నీయేలు దాని పట్టుకొనెను. ఒత్నీయేలు అనగా దేవుని సింహము అని అర్థము. ఒత్నీయేలు దేవుని గ్రంథము అను పట్టణమును జయించాడు కనుక దేవుని వాక్యమును ప్రేమించు ఆక్సాకు భర్తగా వుండుటకు తగినవాడు. కాలేబుకు తన కుమార్తె పెండ్లి విషయములో గల ఆలోచన చూడండి. వాక్యమందు ప్రవీణతగల తన కుమార్తెకు వాక్యమును ప్రేమించువాడే భర్తగా ఉండాలని గుర్తించాడు. గనుక అతడు తన కుమార్తెయైన ఆక్సాను అతనికిచ్చి పెండ్లి చేసెను. ఈ రోజులలో దేవుని నమ్మినవారు పిల్లల పెండ్లి విషయములో దారితప్పి ఇబ్బందులు పడుట లేదా ? 2 కొరిం 6:14-16వ. మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము ? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు ? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము ? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది ? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక ? అంటున్నాడు. అవిశ్వాసిని లేఖనములు దుర్నీతితో, చీకటితో, బెలియాలు అనగా సాతానుతో విగ్రహములతో పోల్చుచున్నది. అవిశ్వాసియైన బిడ్డ నీ యింటిలో ఒక విగ్రహమువలె వుంటే నీవు ఆనందించగలవా. కుమార్తె పెండ్లి విషయములో కాలేబు తీర్మానము దేవుడు మెచ్చునది? అలాగే ఆత్మీయులైన తన కుమారుల విషయములోను విశ్వాసులనే ఎన్నుకొనిరని తలంచగలము. యెపున్నె కాలేబుల భార్యల పేరులు బైబిలులో లేవు. కాని జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టుకొనును అను సామెతలు 14:1వ. ప్రకారము వారి భార్యలు ఆత్మీయులేనని పిల్లల వివాహాల విషయములో ప్రార్థించిన ప్రార్థనాపరులు అని తలంచగలము. నీ వివాహ విషయము కానీ, నీ పిల్లల వివాహ విషయములో కాని, నీ ఆలోచనలు ఏలాగున్నవి. 18-19వ. కుమర్తెయైన ఆక్సా తన పెనిమిటి యింటికి వచ్చినపుడు తన తండ్రిని ఒక పొలము అడుగుమని ఒత్నీయేలు ప్రేరేపించెను. ఆమె తండ్రి ఇంటికి వచ్చి, గాడిదను దిగగా కాలేబు ఆమెను చూచి నీకేమి కావలెనని ఆమెనడిగెను. అందుకామె నాకు దీవెన దయచేయుము. నీవు నాకు దక్షిణ భూమి యిచ్చియున్నావు గనుక నీటి మడుగులను కూడా నాకు దయచేయుము అని తండ్రిని అడిగినది. దక్షిణ భూమి పొలము అను లోకమునకు సాదృశ్యము. నీటి మడుగులు వాక్యము అను నీరు సమృద్ధిగానుండు సంఘమునకు సాదృశ్యము. భార్య భర్తలిద్దరూ బయట లోకములో సువార్త ప్రకటనను, సంఘము లోపల వాక్యధాన్యమును ప్రేమించువారని కనబడుచున్నది. కాలేబు ఆ విషయమై సంతోషించి ఆమెకు మెరక మడుగులను పల్లపు మడుగులను ఇచ్చెను. అలాగే కాలేబు కుమారులు ముగ్గురు క్రీస్తు పేరులు కలవారు కనుక వారును విశ్వాసులనే పెండ్లి ఆడిరని అంగీకరించవచ్చును. కాలేబు ఆయన భార్య ఆ విషయమై చిన్న నాటినుండి పిల్లలకు

పెండ్లి విషయము నేర్పించిరని తలంచవచ్చును. కనుక కాలేబు యెహోషువావలె నేనునూ నా ఇంటివారును యెహోవాను సేవింతుము అని చెప్పగల ధన్యుడు.

## 15వ అధ్యాయము (12+7+44=63వ.)

**అంశము :- యూదా వంశమునకు స్వాస్థ్యమును పంచిపెట్టుట (20వ.)**

**1-12వ. యూదా వంశస్థుల స్వాస్థ్య సరిహద్దు :-** 1-4వ. యూదా వంశస్థుల దక్షిణపు సరిహద్దు. యూదా వంశస్తుల గోత్రమునకు వారి వంశముల చొప్పున చీట్లవలన వచ్చిన భూ భాగములో ఎత్తులు తగ్గులు కలిగి ఉన్నందున ఎక్కుచూ దిగుచూ ఉండాలి. దక్షిణమున వారి సరిహద్దు సముద్ర తీరమున అఖాతము మొదలుకొని వ్యాపించినది. యూదా అనగా స్తుతి అని అర్థము. దీని భావము వీరు స్తుతించుట మాత్రము కాక సేవా జీవితములో ఎక్కి దిగవలసిన కష్టమైన ప్రయాణములుండునని గుర్తించాలి.

**5-12వ. యూదా వంశస్థుల తూర్పు సరిహద్దు - ఉత్తర దిక్కు సరిహద్దు - పడమటి సరిహద్దు :-** దక్షిణ దిక్కు వున్న రీతిగానే ఈ ప్రాంతమంత ఉన్నది. కొండలు ఉన్నందున లోయలు కూడా ఈ ప్రాంతములు ఉన్నవి. వ్యవసాయమునకు అనగా సువార్త ప్రకటన ఎన్నో ఆటంకములు వుండగలవు. యూదా సంతతివారికి వచ్చిన 108 పట్టణముల హద్దులు. (వీటిలోనుండి 17 పట్టణములు షిమ్యోను గోత్రీకులకు పోగా 91 యూదాకు మిగిలినవి)

**13-19వ. కాలేబునకు స్వాస్థ్యము :-** కాలేబు వివరములు 14:6-10వ.తో కలుపబడినది.

**20-63వ. యూదాకివ్వబడిన భూభాగ వివరములు :-** 20-62వ. భూభాగముల వివరములు చెప్పబడినవి.

**63వ.** యెరూషలేములో నివసించిన యెబూసీయులను యూదా వంశస్థులు తోలివేయలేక పోయిరి. ఇది యూదా వారి లోపము దావీదు కాలము వరకు యోబూసియులు ఉండిరి. 2 సమూ 5:4-10వ. దావీదు వారిని తరిమి అక్కడ దావీదు పురమను తన నివాసమును కట్టుకొన్నాడు. అంతవరకు యోబూసీయులు అక్కడ నివసించిరి.

## 16వ అధ్యాయము (4+5+1=10వ.)

**అంశము :- ఎఫ్రాయిము గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (5వ.)**

**1-4,5-9వ. మనష్షే ఎఫ్రాయిమీయుల సరిహద్దు :-** యోసేపు పుత్రులకు చీటివలన వచ్చిన వంతుకు యోర్దాను తూర్పు వైపున, మహా సముద్రము పడమటి వైపున ఉన్నవి. మనష్షే ఎఫ్రాయిమీయుల స్వాస్థ్యములు ఒకదాని నొకటి ఆనుకొని పైన మనష్షే క్రింద ఎఫ్రాయిామీయులకు కలవు. అక్కడనే యోసేపు పుత్రులైన మనష్షే ఎఫ్రాయిమీయులు స్వాస్థ్యమును పొందిరి.

**10వ. ఎఫ్రాయిమీయులు స్వాధీనపరచుకొననివి :-** గెజెరులో నివసించిన కనానీయుల దేశమును వారు స్వాధీనపరుచుకొనలేదు. నేటివరకు కనానీయులు ఎఫ్రాయిమీయుల మధ్య నివసించుచు పన్నుకట్టుదాసులై యున్నారు. యెహోషువ ఎఫ్రాయిము గోత్రమునకు ప్రధానిగా దేశమును వేగుచూచినవాడు. దేవుడు తనకప్పగించిన పనిని సంపూర్ణముగా నెరవేర్చినవాడు. కాని అతని సంతతివారు ఆలాగు జీవించలేదు. 1 రాజు 11:26-39వ. యెరొబాము ఎఫ్రాయిమీయుడైన నెబాతు కుమారుడు. యరోబాము అను ఇతడు మహా బలాఢ్యుడు. యవనుడు. ఇతడు పనియందు శ్రద్ధగలవాడని సొలొమోను తెలిసికొని, యోసేపు సంతతివారు చేయవలసిన భారమైన పనిమీద అతనిని అధికారిగా నిర్ణయించెను. సొలొమోను విగ్రహారాధికుడై తండ్రియైన దావీదు చేసినట్లు దేవుని దృష్టికి యోగ్యమైన దాని చేయకయు దేవుని కట్టడలను విధులను అనుసరించనందున, సొలొమోను చేతిలోనుండి రాజ్యమును కొట్టివేసి పది గోత్రములను నీకిచ్చెదను అని దేవుడు యెరోబాముకు సెలవిచ్చాడు. సొలొమోను సేవకుడైన యరొబాము అతిశయించాడు. రాజుమీదికి లేచాడు. సొలొమోను మరణించాక కుమారుడైన రెహబాము కాలమున యరొబాముకు పది గోత్రముల రాజ్యము ఇవ్వబడినది. కాని యరోబాము దానులోను బేతేలులోను విగ్రహములను ఏర్పరచి ప్రజలను విగ్రహారాధికులుగా చేసి తాను విగ్రహారాధికుడై గోత్రమునకు చెడ్డపేరు తెచ్చారు.

## 17వ అధ్యాయము (2+2+14=18వ.)

### అంశము:- మనష్షే అర్థ గోత్రమునకు స్వాస్థ్యము పంచుట (1వ.)

**1-2వ. మనష్షే అర్థగోత్రము :-** మనష్షే యోసేపు పెద్ద కుమారుడు గనుక అతని గోత్రమునకు అనగా మనష్షే పెద్ద కుమారుడును గిలాదు దేశాధిపతియునైన మాకీరునకు చీట్లవలన వంతువచ్చెను. అతడు యుద్ధవీరుడు. యొర్దాను తూర్పు వైపున అతనికి గిలాదును బాషానును వచ్చెను. మనష్షేయులలో మిగిలిన వారికి, వారి వారి వంశముల చొప్పున వంతు వచ్చెను. వారి వంశములను బట్టి యోసేపు కుమారుడైన మనష్షే యొక్క మగ సంతానమది.

**3-4వ. కుమారులు పుట్టని మనష్షీయులకు స్వాస్థ్యము :-** మనష్షే కుటుంబములో సెలోపెహాదుకు కుమార్తెలేగాని కుమారులు పుట్టలేదు. అతని కుమార్తెల పేరులు మహలా, నోయా, హోగ్లా, మిల్కా, తిర్సా అనునవి. వారు యాజకుడైన ఎలియాజరు ఎదుటికిని నూను కుమారుడైన యెహోషువ యెదుటికిని ప్రధానుల యెదుటికిని వచ్చి మా సహోదరుల మధ్య మాకు స్వాస్థ్యమియ్యవలెనని యెహోవా మోషేకు ఆజ్ఞాపించెనని మనవి చేయగా

యెహోషువ యెహోవా సెలవిచ్చినట్టు వారి తండ్రి యొక్క సహోదరుల మధ్య వారికి స్వాస్థ్యములిచ్చెను.

**5-18వ. తక్కిన మనష్షీయుల స్వాస్థ్యము :-** 5-13వ. యోర్దాను అద్దరినున్న గిలాదు బాషానులుగాక మనష్షీయులకు పదివంతులు హెచ్చుగా వచ్చెను. ఏలయనగా మనష్షీయుల స్త్రీ సంతానము పురుష సంతానము స్వాస్థ్యములు పొందెను. గిలాదు దేశము తక్కిన మనష్షీయులకు స్వాస్థ్యమాయెను. 14-18వ. అప్పుడు యోసేపు పుత్రులు యెహోషువతో మాకేల ఒక్క చీటితో ఒక్క వంతున స్వాస్థ్యముగా ఇచ్చితివి ? మేము ఒక గొప్ప జనమే గదా? ఇదివరకు యెహోవా మమ్మును దీవించెనని మనవి చేయగా యెహోషువ మీరు గొప్ప జనము గనుక ఎఫ్రాయిమీయుల యొక్క మన్యము మీకు ఇరుకుగా నున్న యెడల మీరు అడవికి పోయి అక్కడ పెరిజ్జీయుల దేశములోను రెఫాయీయుల దేశములోను మీకు మీరే చెట్లు నరుకుకొనుడని వారితో చెప్పెను. పల్లపు చోటున నివసించు కనానీయులకు ఇనుప రథములుండినను వారు బలవంతులై యుండినను మీరు వారి దేశమును స్వాధీనపరచు కొందురనెను. మనష్షీయులు ఇనుప రథములుండిన కనానీయుల దేశమును స్వాధీనపరచుకొనాలి.

## 18వ అధ్యాయము (7+3+10+8=28వ.)

**అంశము:- బెన్యామీను గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (11వ.)**

**1-10వ. స్వాస్థ్యములు ఇంక పొందని యేడు గోత్రములకు స్వాస్థ్యములు ఇచ్చుట:-**

**1-7వ. స్వాస్థ్యములు ఇంకపొందని యేడు గోత్రములకు స్వాస్థ్యములు ఇచ్చుట:-**

ఇశ్రాయేలీయులలో షిలోహునకు కూడి వచ్చి అక్కడ ప్రత్యక్షపు గుడారము వేసిరి. ఇశ్రాయేలీయులలో స్వాస్థ్యములు ఇంక పొందని యేడు గోత్రముల వారిని పిలిచి దేవుడైన యెహూవా మీకిచ్చిన దేశమును స్వాధీనపరచుకొన వెళ్లకుండ మీరెన్నాళ్లు తడవు చేసెదరు? ప్రతి గోత్రము నుండి ముగ్గురేసి మనుష్యులను నా యొద్దకు రప్పించిన యెడల నేను వారిని పంపెదను. వారు లేచి దేశ సంచారము చేసి దాని వివరమును వ్రాసి నా యొద్దకు వచ్చి, ఏడు వంతులుగా దాని పంచుకొందురు. యూదా వంశస్థులు దక్షిణదిక్కున తమ సరిహద్దు లోపల నిలిచి యుండవలెను. యోసేపు పుత్రులు ఉత్తరదిక్కున తమ సరిహద్దు లోపల నిలిచి యుండవలెను అని యెహోషువ చెప్పాడు.

7వ. లేవీయులకు మీ మధ్య ఏ వంతును కలుగదు. యెహూవాకు యాజక ధర్మము చేయుటే వారికి స్వాస్థ్యము. గాదీయులును రూబేనీయులును మనష్షే అర్ధగోత్రపు వారును యొర్దాను అవతల తూర్పుదిక్కునమోషే వారికిచ్చిన స్వాస్థ్యములను పొందియున్నారు.

**8-10వ. ఏడు గోత్రముల వేగులవారు దేశసంచారము చేసి వ్రాసిచ్చిన వివరములు :-** ఆ మనుష్యులు లేచి ప్రయాణము కాగా యెహూషువ దేశ వివరమును వ్రాయుటకు వెళ్లబోవు వారితో మీరు ఆ దేశములోబడి నడుచుచు దాని వివరమును వ్రాసి నా యొద్దకు తిరిగి రండి; అప్పుడు నేను షిలోహులో మీ కొరకు యెహూవా సన్నిధిని వంతు చీట్లు వేయించెద ననగా ఆ మనుష్యులు వెళ్లి దేశ సంచారము చేయుచు షిలోహులోని పాళెములోనున్న యెహోషువ యొద్దకు వచ్చిరి. వారి కొరకు యెహూషువ షిలోహులో యెహూవా సన్నిధిని వంతు చీట్లు వేసి వారి వారి వంతుల చొప్పున ఇశ్రాయేలీయులకు దేశమును పంచిపెట్టెను.

**11-20.21-28వ బెన్యామీయుల గోత్రమునకు స్వాస్థ్యమును పంచి పెట్టుట:-** బెన్యామీయుల గోత్రమునకు వారి వంశముల చొప్పున, వంతు చీటి వచ్చెను; వారి చీటి వలన కలిగిన సరిహద్దు యూదా వంశస్థుల సరిహద్దుకు యోసేపు పుత్రుల సరిహద్దుకును మధ్య నుండెను. బెన్యామీయుల గోత్రమునకు వారి వంశముల చొప్పున కలిగిన పట్టణములు ఏవేవనగా వాటి పల్లెలు పోగా పంద్రెండు పట్టణములు, మరియు పదునాలుగు పట్టణములు మొత్తముగా వారి వంశమునకు ఇరువది ఆరు పట్టణములు. ఇది బెన్యామీయులకు కలిగిన స్వాస్థ్యము.

## 19వ అధ్యాయము (9+7+7+8+9+2=42వ)

**అంశము:- మిగిలిన ఆరు గోత్రములకు షిమ్యోనీయులకు జెబూలూనీయులకు, ఇశ్శాఖారీయులకు, ఆషేరీయులకు, నఫ్తాలీయులకు దానీయులకు స్వాస్థ్యము పంచిపెట్టుట.**

**1-9వ షిమ్యోనీయుల గోత్రమునకు స్వాస్థ్యమును పంచిపెట్టుట:-** రెండవ వంతు చీటి వారి వంశముల చొప్పున షిమ్యోనీయుల గోత్ర పక్షముగా వచ్చెను సంఖ్యా 26:14 ప్రకారము షిమ్యోనీయులు ఇరువది రెండువేల రెండు వందల మంది. వారి స్వాస్థ్యము యూదా వంశస్థుల స్వాస్థ్యము మధ్య నుండెను. షిమ్యోనీయుల స్వాస్థ్యము యూదా వంశస్థుల వంతులోని భాగము; ఏలయనగా యూదావంశస్థుల భాగము వారికి పల్లెలు పోగా పదిహేడు పట్టణములు. యూదా సంతతి వారికి వచ్చిన 108 పట్టణములలో నుండి షిమ్యోను గోత్రీకులకు 17 పట్టణములు పోగా యూదాకు 91 పట్టణములు మిగిలినవి.

**10-16వ. జెబూలూనీయుల గోత్రమునకు స్వాస్థ్యమును పంచుట :-** మూడవ వంతు చీటీవారి వంశము చొప్పున జెబూలూనీయుల పక్షముగా వచ్చెను. వారి స్వాస్థ్యపు సరిహద్దులు చెప్పబడినవి. బేత్లెహేముతో కలిపి పంద్రెండు పట్టణములును వాటి పల్లెలును వారి వంశముల చొప్పున జెబూలూనీయులకు కలిగిన స్వాస్థ్యము.

**17-23వ. ఇశ్శాఖారీయుల గోత్రమునకు స్వాస్థ్యము పంచి పెట్టుట:-** నాలుగవ వంతు చీటి వారి వంశముల చొప్పున ఇశ్శాఖారీయుల పక్షముగా వచ్చెను. వాటిపల్లెలు గాక పదుమూడు పట్టణములు. వాటిపల్లెలతో కూడ వారి వంశముల చొప్పున ఇశ్శాఖారీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

**24-31వ. ఆషేరీయుల గోత్రమునకు స్వాస్థ్యము పంచిపెట్టుట:-** అయిదవవంతు చీటి వారి వంశముల చొప్పున నఫ్తాలీయుల పక్షమున వచ్చెను. వారి స్వాస్థ్యపు సరిహద్దులు చెప్పబడినవి. పందొమ్మిది పట్టణములు. వాటి పల్లెలును వారి వంశముల చొప్పున నఫ్తాలీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

**32-39వ. నఫ్తాలీయుల గోత్రమునకు స్వాస్థ్యము పంచిపెట్టుట :-** ఆరవ వంతు చీటీ వారి వంశముల చొప్పున నఫ్తాలీయుల పక్షమున వచ్చెను. వారి స్వాస్థ్యపు సరిహద్దులు చెప్పబడినవి. పందొమ్మిది పట్టణములు. వాటి పల్లెలులును వారి వంశముల చొప్పున నఫ్తాలీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

**40-48వ దానీయుల గోత్రమునకు స్వాస్థ్యమును పంచిపెట్టుట:-** ఏడవవంతు చీటి వారి వంశముల చొప్పున దానీయుల పక్షముగా వచ్చెను. వారి స్వాస్థ్యపు సరిహద్దులు చెప్పబడినవి. వాటి పల్లెలుగాక షుమారు పదునెనిమిది పట్టణములు చెప్పబడినవి. ఇవి వారి వంశముల చొప్పున దానీయుల గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము.

**49-51వ ఆరుగోత్రములకు స్వాస్థ్యమును పంచిపెట్టుట ముగించుట - యెహూషువకు స్వాస్థ్యమిచ్చుట :-** సరిహద్దులను బట్టి ఆదేశమును స్వాస్థ్యములుగా పంచిపెట్టుట ముగించిన తర్వాత ఇశ్రాయేలీయులు యెహూషువకు తిమ్నత్సెరహును స్వాస్థ్యముగా ఇచ్చిరి. అతడు ఆ పట్టణమును కట్టించి దానిలో నివసించెను. అప్పుడు వారు దేశమును పంచిపెట్టుట ముగించిరి. కాలేబు మొదట స్వాస్థ్యము పొందాడు. యెహూషువ చివర స్వాస్థ్యము పొందాడు. ఇది గమనించదగినది. గొప్ప నాయకుడు ఆఖరులో ఇశ్రాయేలీయులతో స్వాస్థ్యము పొందడము ఎంత తగ్గింపు. యెహూషువ కనానును జయించాడు.కాని ఈ విజయము దేవుని ద్వారా సాధ్యమైనదని తెలుసుకోవడమే ఆయన తగ్గింపునకు కారణము. గల 2:20 ప్రకారము నేను కాదు క్రీస్తే అనుకుంటే మనకును పౌలువలె తగ్గింపు సాధ్యమే.

**4. 20-24 అ.పాలస్థీనాలోని ప్రత్యేకతలు**

20అ. 6 ఆశ్రయ పురములను ప్రత్యేకించుట (9వ.)

21అ. లేవీయులకు 48 పురములను ప్రత్యేకించుట

22అ. యోర్దానుకు తూర్పు వైపున వున్న 2 1/2 గోత్రీకుల ప్రత్యేకత (29వ.)

23అ. యోర్దానుకు పడమర వైపున వున్న 9 1/2 గోత్రీకుల ప్రత్యేకత (6-11వ.)

24అ. యెహూషువ ప్రత్యేకత (15వ)- ప్రజల ప్రత్యేకత (24వ.)

## 20వ అధ్యాయము (3+3+3=9వ.)

**అంశము:- నరహంతకుల కొరకు ఆరు ఆశ్రయ పురములను ఏర్పరచుట.**

**1-3వ ఆశ్రయ పురములను ఏర్పరచుట :-** మరియు యెహూవా యెహూషువకు సెలవిచ్చిన దినముగా నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము తెలియకయే పొరబాటున ఒకని చంపిన నరహంతకుడు పారిపోవుటకు నేను మోషేనోట మీతో పలికించిన ఆశ్రయ పురములను మీరు ఏర్పరచుకొనవలెను. హత్య విషయమై ప్రతి హత్య చేయువాడు రాకపోవునట్లు అవి మీకు ఆశ్రయ పురములగును. సంఖ్యా 35:2-7వ. లో నున్న ఆశ్రయ పురముల వివరములను యెహూ 14:1-6వ దగ్గర చెప్పబడినవి. నిర్గ 21:12-14వ. నరుని చావగొట్టినవానికి నిశ్చయముగా మరణశిక్ష విధింపవలెను. అయితే వాడు చంపవలెనని పొంచి యుండకయే అనుకొనని విధముగా వానిచేత ఆ హత్య జరిగిన యెడల వాడు పారిపోగల యొక స్థలమును (ఆశ్రయ పురము) నీకు నిర్ణయించెను. అయితే ఒకడు తన పొరుగువాని మీద దౌర్జన్యముగా వచ్చి కపటముగా చంపలేచిన యెడల వాడు నా బలిపీఠము నాశ్రయించినను వాని లాగివేసి చంపవలెను. దాని నెరవేర్చే ఆశ్రయపురముగల ఏర్పాటు.

**4-6వ. ఆశ్రయ పురముల విషయమై ఇశ్రాయేలీయుల బాధ్యత:-** ఒకడు ఆ పురములలో ఒక దానికి పారిపోయి ఆ పురద్వారము నొద్ద నిలిచి ఆ పురము యొక్క పెద్దలు వినునట్లు తన సంగతి చెప్పిన తరువాత వారు పురములోనికి వానిని చేర్చుకొని తమ యొద్ద నివసించుట వానికి స్థలమియ్యవలెను. హత్య విషయములో ప్రతి హత్యచేయువాడు వానిని తరిమిన యెడలవాని చేతికి ఆ నరహంతకుని అప్పగింపకూడదు. ఏలయనగా అతడు పొరబాటున తన పొరుగువాని చంపెను గాని అంతకుమునుపు వానియందు పగపట్టలేదు. అతడు తీర్పునొందుటకై సమాజమునెదుట నిలుచువరకు, ఆ పురములోనే నివసింపవలెను. పొరబాటున ఒకని చంపినవాడు సమాజము ఎదుట నిలువక మునుపు అక్కడికి పారిపోయి హత్య విషయమై ప్రతిహత్య చేయువాని చేత చంపబడక యుండునట్లు ఇశ్రాయేలీయులకు వారి మధ్య నివసించు పరదేశులకును నియమింపబడిన పురములు ఇవి.

**ధర్మశాస్త్రమునకు వేరుగా నున్న దేవుని నీతి క్రొత్త నిబంధనలో చెప్పబడినది.**

రోమా 3:21లో ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నదని చెప్పబడినది. రోమా 3:20-26వ. 20-22వ. ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది. ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవునినీతి బయలు పడుచున్నది. దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చు చున్నారు. అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనది. నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. 23-26వ. ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడు చున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసముద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడు యేసునందు విశ్వాసముగలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను. మత్త 11:28-30వ. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నా యొద్ద నేర్చుకొనుడి. అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నా కాడి సులువుగాను నా భారము తేలికగాను ఉన్నవి. కనుక పాపము చేసిన వారికి క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారానే పాప క్షమాపణ, శిక్షయైన నరకము నుండి రక్షణ కలుగుచున్నది.

**7-9వ. ప్రతిష్టపరచిన ఆశ్రయ పురముల వివరము :-**యోర్దానుకు పడమటి దిక్కున; 1) నఫ్తాలీయుల మన్యములోని గలిలయలో కెదెషు, 2) ఎఫ్రాయిము మన్యమందలి షెకెము, 3) యూదా వంశస్థుల మన్యమందలి హెబ్రోను. యోర్దాను నదికి తూర్పు దిక్కున. 4) రూబేనీయుల గోత్రములో బేసెరు. 5) గాదీయుల గోత్రములో నుండి గిలాదులోని రామోతు 6) మనష్షీయుల గోత్రములో నుండి గోలాను నియమించిరి. పైన చెప్పబడిన ఆరు అంశములు విశ్వాసి జీవితములోని ఆరు అంశములుగా చూడగలము. పాపికి ఆశ్రయుడైన క్రీస్తు ద్వారా మనకు కలుగుచున్నవి.

**1) కెదెషు – పరిశుద్ధము :–** సంఘము అనగా 1 కొరిం 1:1వ. ప్రకారము క్రీస్తు యేసునందు పరిశుద్ధపరచ బడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారు కలువరిలో క్రీస్తు కార్చిన రక్తమును ఆశ్రయించి పాపము కడుగబడితిమి. మరియు పరిశుద్ధులుగా జీవించుటకు నియమించబడితిమి.

**2) షెకెము – భుజము :–** భుజము బలమును సూచించును గనుక యెష 9:6 ప్రకారము బలవంతుడైన తండ్రి క్రీస్తు యేసే. బలవంతుడైన క్రీస్తు బలముపై ఆధారపడి అనుదిన జీవితయాత్ర కొనసాగించాలి. మనము బలహీనులమైనపుడు మనలను యెష 46:1–4 ప్రకారము భుజముపై ఎత్తుకొని రక్షించును.

**3) హెబ్రోను–సహవాసము :–** అపో. 2:41–42 ప్రకారము అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందగా ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి. వీరు అపోస్తలుల బోధయందు సహవాసమందు, రొట్టె విరుచుటయందు ప్రార్థన చేయుట యందును ఎడతెగకయుండిరి.

**4) బేసెరు – ఆతురముగా వెళ్ళుట :–** హెబ్రీ 12:2–4వ. మనము కూడా ప్రతి భారమును, సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్త దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము అనగా ఆతురముగా వెళ్ళుదము.

**5) గిలాదులోని సాక్ష్యము; రామోతు–ఉన్నతము :–** అపో. 10:42 దేవుడు సజీవులకును మృతులకును న్యాయాధిపతిగా నియమించినవాడు ఈయనే అని ప్రజలకు ప్రకటించి దృఢ సాక్ష్యమియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను. కొలొ 3:1 మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి. అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటి మీదనే గాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనుడి.

**6) గోలాను – చుట్టూ ప్రదేశము :–** రోమా 15:19 యెరూషలేము మొదలుకొని చుట్టు పట్లనున్న ప్రదేశములందు ఇల్లూరికు ప్రాంతమువరకు క్రీస్తు సువార్తను పూర్ణముగా ప్రకటించియున్నాను అని పౌలు చెప్పినట్లు మనము కూడా మనకు చుట్టుపట్లనున్న ప్రదేశములందు అన్ని ప్రదేశములలో సువార్త పూర్ణముగా ప్రకటింతుముగాక.

## 21వ అధ్యాయము (3+5+25+7+4=44వ.)

**అంశము :- లేవీయులకు ప్రత్యేకింపబడి ఇవ్వబడిన 48 పట్టణములు వాటి పొలములు.**

**1-3వ. లేవీయుల ప్రధానులు తమకొరకు పురములను పొలములను ఇవ్వవలెనని కోరుట :-** లేవీయుల పితరుల కుటుంబముల ప్రధానులు కనాను దేశమందలి షిలోహులో యాజకుడైన ఎలియాజరు నొద్దకును యెహోషువ యొద్దకును, ఇశ్రాయేలీయుల గోత్రముల యొక్క పితరుల కుటుంబముల ప్రధానుల యొద్దకు వచ్చి యెహోవా మోషే ద్వారా సంఖ్యా 35:2-7వ.లో చెప్పినట్లు మేము నివసించుటకు పురములను మా పశువులకు పొలములను ఇయ్యవలెనని చెప్పగా ఇశ్రాయేలీయులు యెహోవా మాట చొప్పున తమ స్వాస్థ్యములలో ఈ పట్టణములను వాటి పొలములను లేవీయులకిచ్చిరి.

**4-8వ. 48 పట్టణములు లేవీయులకు ఇచ్చుట :-** 4వ వంతు చీటి కహాతీయుల వంశముల పక్షముగా వచ్చెను. లేవీయులలో యాజకుడైన అహరోను వంశకుల పక్షముగా యూదా గోత్రీకుల నుండియు, షిమ్యోను గోత్రీకుల నుండి 9 (9-16వ.) బెన్యామీను గోత్రికుల నుండి 4 (17వ.) చీట్ల వలన వచ్చిన పదమూడు పట్టణములు.

5వ. కహాతీయులలో మిగిలిన వంశకుల పక్షముగా ఎఫ్రాయిము గోత్రికుల నుండి 4 (21-23వ.) దాను గోత్రీకుల నుండి 4 (23-24వ.) మనష్షే అర్థ గోత్రపువారి నుండి 2 (25-26 వ.) చీట్ల వలన వచ్చినవి పది పట్టణములు.

6వ. బాషానులో నున్న మనష్షే అర్థ గోత్రము వారి నుండి 2 (27వ.), ఇశ్శాఖారు గోత్రీకులనుండియు 4 (28-29 వ.) ఆషేరు గోత్రికుల నుండి 4 (30-31వ.), నఫ్తాలి గోత్రికుల నుండి 3 (32-33వ.) చీట్ల వలన గెర్షోనీయులకు కలిగినవి పదమూడు పట్టణములు.

7వ. రూబేను గోత్రికుల నుండి 4 (36వ.), గాదు గోత్రీకులనుండి 4 (38వ.), జెబూలూను గోత్రికుల నుండి 4 (34వ.) వారి వంశముల చొప్పున మెరారీయులకు కలిగినవి పండ్రెండు పట్టణములు.

8వ. యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు చీట్లవలన ఆ పట్టణములను వాటి పొలములను లేవీయులకిచ్చిరి.

లేవీ అనగా హత్తుకొనుట అని అర్థము. లేవీ కుమారులగు 1) గెర్షోను, గెర్షోను అనగా పరదేశి అని అర్థము. 2) కహాతు, కహాతు అనగా సంఘము అని అర్థము. 3) మెరారీ, మెరారీ అనగా కష్టతరమైన జీవి అని అర్థము. కనుక లేవీ అతని కుమారులు

అనగా దేవుని హత్తుకొని సంఘమందు కష్టతరమైన పనిచేయువారు. పరలోకమందు నిరీక్షణ కలిగిన పరదేశులు. అహరోను ప్రధాన యాజకుడు, అతని కుమారులు యాజకులు. రాజైన దావీదు మందిర పనియందు చేసిన నిర్ణయము గమనించండి. 1 దిన 23:13 అహరోనును అతని కుమారులును నిత్యము అతిపరిశుద్ధమైన వస్తువులను ప్రతిష్ఠించుటకును, యెహోవా సన్నిధిని ధూపము వేయుటకును, ఆయన సేవ జరిగించుటకును, ఆయన నామమును బట్టి జనులను దీవించుటకును ప్రత్యేకింపబడిరి. 1 దిన 23:31-32 సమాజపు గుడారమును కాపాడుటయు, పరిశుద్ధ స్థలమును కాపాడుటయు, యెహోవా మందిరపు సేవతో సంబంధించిన పనులలో వారి సహోదరులగు అహరోను సంతతి వారికి సహాయము చేయుటయు (లేవీయులను) వారికి నియమింపబడిన పనియై యుండెను. ఆత్మీయముగా ప్రధాన యాజకుడు ప్రభువైన యేసు, విశ్వాసులందరు యాజకులు. ప్రత్యేకించబడిన లేవీయలు సంఘమందు ప్రత్యేకించబడి పలు పరిచర్యలు చేయు సువార్తికులకు సాదృశ్యము.

**9-26వ. కహాతీయుల వంశమునకు 23 పట్టణములు :-** కహాతీయుల వంశమునకు చెందిన అహరోను కుమారులకు 13 పట్టణములు ఇవ్వబడినవి (9-19వ.) కహాతీయుల వంశపు మిగిలినవారైన లేవీయులకు పది పట్టణములు ఇవ్వబడినవి (20-26వ.) కహాతీయుల వంశమునకు మొత్తముగా 23 పట్టణములు ఇవ్వబడినవి.

**9-19వ. కహాతీయుల వంశమునకు చెందిన అహరోను కుమారులకు ఇవ్వబడిన పట్టణములు:-** 9-12వ. 13-16వ. కహాతీయుల వంశపువాడు యాజకుడైన అహరోను సంతానపు వారికి వారు హెబ్రోనును దాని పొలమును, లిబ్నాను దాని పొలమును, యత్తీరును దాని పొలమును, ఎష్టెమోయను దాని పొలమును, హోలోనును దాని పొలమును, దెబీరును దాని పొలమును, అయినిని దాని పొలమును, యుట్టయును దాని పొలమును, బేత్షెమెషును దాని పొలమును, అనగా యూదా గోత్రము, షిమ్యోనీయుల గోత్రములలో నుండి తొమ్మిది పట్టణములను ఇచ్చిరి.

19వ. యాజకులైన అహరోను వంశీకుల పట్టణములన్ని వాటి పొలములు పోగా పదమూడు పట్టణములు.

**20-26వ. కహాతీయుల వంశపు మిగిలిన వారైన లేవీయులకు పది పట్టణములు ఇవ్వబడినవి:**

21-23వ. కహాతీయులకు ఎఫ్రాయిమీయుల నుండి నాలుగు పట్టణములను, షెకెము, గెజెరు, కిబ్సాయిము, బేత్‌హోరోనును వాటి పొలములను వారికిచ్చిరి. 23-24వ, దాను గోత్రికుల నుండి నాలుగు పట్టణములను, అనగా ఎల్తెకేను, గిబ్బెతోను, అయ్యాలోను వాటి పొలములను, గత్రిమ్మోనును దాని పొలమును వారికిచ్చిరి. 25-26వ. మనష్షే

అర్థగోత్రికులనుండి రెండు పట్టణములను, అనగా తానాకు, గత్రిమ్మోనును వాటి పొలమును ఇచ్చిరి. కహాతీయుల వంశపు మిగిలినవారైన లేవీయులకు మొత్తముగా పది పట్టణాలు ఇచ్చిరి.

**27-33వ. గెర్షోనీయులకు పదమూడు పట్టణములు :-** 27వ. గెర్షోనీయులకు (మనష్షే అర్థ గోత్రికుల నుండి) రెండు పట్టణములను, గోలాను, బెయెష్టెరాను వాటి పొలములను ఇచ్చిరి. 28-29వ. ఇశ్శాఖారు గోత్రికులనుండి నాలుగు పట్టణములను, అనగా కిష్యోను, దాబెరతు, యర్మూతు, ఎన్గన్నీమును వాటి పొలములను ఇచ్చిరి. 30-31వ. ఆషేరు గోత్రికులనుండి నాలుగు పట్టణములు. అనగా మిషెయలు, అబ్దోను, హెల్కతు, రెహోబును వాటి పొలములను ఇచ్చిరి. 32-33వ. నఫ్తాలి గోత్రికులనుండి మూడు పట్టణములను అనగా కెదెషు, హమ్మోత్దోరు, కర్తానును వాటి పొలములను ఇచ్చిరి. గెర్షోనీయుల పట్టణములన్ని పదమూడు.

**34-40వ. మెరారీయులకు పండ్రెండు పట్టణములు :-** మెరారీయులకు జెబూలూను గోత్రము నుండి నాలుగు పట్టణములను, అనగా యొక్నెయాము, కర్తాను, దిమ్నాను, నహలాలును వాటి పొలములను ఇచ్చిరి. రూబేను గోత్రికులనుండి నాలుగు పట్టణములను అనగా బేసెరు, యోహాను, కెదెమోతు, మేఫాతును వాటి పొలములను ఇచ్చిరి. గాదు గోత్రమునుండి నాలుగు పట్టణములు మహనయీము, రామోతు హెష్బోను. యాజెరును వాటి పొలములను ఇచ్చిరి. మెరారీయుల పట్టణములు పండ్రెండు. లేవీయులకివ్వబడిన 48 పట్టణముల పేరుల అర్థములనుండి ఆత్మీయ పాఠములను తయారుచేయండి.

**41-44వ. లేవీయులు 48 పట్టణములను స్వాధీనపరచుకొనుట :-** ఇశ్రాయేలీయుల స్వాస్థ్యములో పల్లెలుగాక లేవీయుల పట్టణములన్నియు నలువది యెనిమిది. యెహోవా ప్రమాణము చేసి వారికిచ్చెదనని చెప్పిన దేశమంత స్వాధీనపరచుకొని నివసించిరి. యెహోవా వారి శత్రువులనందరిని వారి చేతికప్పగించి విశ్రాంతి కలుగజేసెను.

1 దిన 23:24-32వ. దావీదు దినములలో లేవీయులు యెహోవా మందిరపు సేవచేయు పనివారై యుండిరి. యెహోవా జనులకు నిత్యము యెరూషలేములో నివాసము చేయుచు గుడారమునైనను ఉపకరణములనైనను మోయ పనిలేదని దావీదు సెలవిచ్చెను. దావీదు ఇచ్చిన కడవరి యాజ్ఞనుబట్టి లేవీయులలో ఇరువది సంవత్సరములు మొదలుకొని అంతకు పై వయస్సు గలవారు ఎంచబడి అహరోను సంతతివారి చేతిక్రింద పని చూచుటకు, వారి వశమున నున్న యెహోవా మందిర సేవ కొరకై సాలలలోను గదులలోను ఉంచబడిన సకలమైన ప్రతిష్ఠిత వస్తువులను శుద్ధిచేయుటకును; దేవుని మందిర సేవకొరకైన పనిని

విచారించుటకును, సన్నిధి రొట్టెను నైవేద్యమునకు తగిన సన్నపు పిండిని పులుసులేని భోజ్యములను పెనములో కాల్చు దానిని పేల్చుదానిని నానా విధమైన పరిమాణములుగల వాటిని కొలత గలవాటిని విచారించుటకును, అనుదినము ఉదయ సాయంకాలములయందు యెహోవాను గూర్చిన స్తుతిపాటలు పాడుటకును, విశ్రాంతి దినములలోను, పండుగలలో యెహోవాకు బలులను అర్పింపవలసిన సమయములన్నిటిలోను, లెక్కకు సరియైనవారు వంతు ప్రకారము నిత్యము యెహోవా సన్నిధిని సేవ జరిగించుటకును నియమింపబడిరి. సమాజపు గుడారమును కాపాడుట, పరిశుద్ధ స్థలమును కాపాడుట, యెహోవా మందిరపు సేవతో సంబంధించిన పనులలో వారి సహోదరులగు అహరోను సంతతి వారికి సహాయము చేయుట వారికి నియమింపబడిన పనియై యుండెను.

అలాగే మనలో ప్రతివానికి పని ఉన్నది. రోమా 12:4,8 ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటినికి ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.

## లేవీయులు మందిర సేవ – ఇశ్రాయేలీయుల దేశ సేవ

సంఖ్యా 1:45–51వ. అట్లు ఇశ్రాయేలీయులలో తమ తమ పితరుల కుటుంబముల చొప్పున లెక్కింపబడిన వారందరు అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా బయలు వెళ్లిన ఇశ్రాయేలీయులందరు లెక్కింపబడి ఆరు లక్షల మూడువేల ఐదు వందల ఏబది మందియైరి. 47 అయితే లేవీయులు తమ పితరుల గోత్రము చొప్పున వారితో పాటు లెక్కింపబడలేదు. 48 ఏలయనగా యెహోవా మోషేతో ఈలాగు సెలవిచ్చి యుండెను. నీవు లేవీ గోత్రమును లెక్కింపకూడదు. 49 ఇశ్రాయేలీయుల మొత్తమునకు వారి మొత్తమును చేర్చకూడదు. 50–51వ. నీవు సాక్ష్యపు గుడారము మీద దాని ఉపకరణములన్నిటి మీదను దానిలో చేరిన వాటన్నిటి మీదను లేవీయులను నియమింపుము. వారే ముందిరమును దాని ఉనపకరణము లన్నిటిని మోయవలెను. వారు మందిరపు సేవచేయుచు దాని చుట్టు దిగవలసినవారైయుందురు. మందిరము సాగబోవునపుడు లేవీయులే దాని విప్పవలెను. మందిరము దిగునప్పుడు లేవీయులే దాని వేయవలెను. మందిరము దిగునప్పుడు :– సంఖ్యా 3:23–26వ. ప్రకారము గెర్షోనీయుల వంశములు మందిరము వెనుకను, అనగా పడమటి దిక్కున దిగవలెను. 24 గెర్షోనీయుల పితరుల కుటుంబములో లాయేలు కుమారుడైన ఎలీయాసాపు ప్రధానుడు. 25 ప్రత్యక్షపు గుడారములో గెర్షోను

కుమారులు కాపాడవలసిన వేవనగా, మందిరము గుడారము దాని పైకప్పు ప్రత్యక్షపు గుడారము ద్వారపు తెరయు 26 ప్రాకార యవనికలు మందిరమునకు బలిపీఠమునకు చుట్టునున్న ప్రాకార ద్వారపు తెరయు దాని సమస్త సేవ కొరకైన త్రాళ్లును. సంఖ్యా 3:27-32వ. కహాతు వంశమేమనగా పరిశుద్ధ స్థలమును కాపాడవలసినవారైరి. 29 కహాతు కుమారుల వంశములు మందిరము యొక్క ప్రక్కను, అనగా దక్షిణ దిక్కున దిగవలెను. 31 వారు మందసము బల్ల దీపవృక్షము వేదికలు తాము సేవచేయు పరిశుద్ధ స్థలములోని ఉపకరణములు అడ్డ తెర కాపాడి దాని సమస్త సేవయు జరుపవలెను. యాజకుడైన అహరోను కుమారుడగు ఎలియాజరు లేవీయుల ప్రధానులకు ముఖ్యుడు. అతడు పరిశుద్ధ స్థలమును కాపాడు వారి మీద విచారణకర్త. సంఖ్యా 3:35-37వ. మెరారీయుల పితరుల కుటుంబములో అబీహాయిలు కుమారుడైన సూరీయేలు ప్రధానుడు. వారు మందిరమునొద్ద ఉత్తర దిక్కున దిగవలసినవారు. మెరారి కుమారులు మందిరము యొక్క పలకలను దాని అడ్డ కఱ్ఱలను దాని స్తంభములను దాని దిమ్మలను దాని ఉపకరణములన్నిటిని దాని సేవ కొరకైనవన్నిటిని 37 దాని చుట్టునున్న ప్రాకార స్తంభములను వాటి దిమ్మలను వాటి మేకులను వాటి త్రాళ్లను కాపాడవలసినవారు. సంఖ్యా. 3:38-40వ. మందిరము ఎదుటి తూర్పు దిక్కున, అనగా ప్రత్యక్షపు గుడారము ఎదుటి పూర్వ దిశయందు దిగవలెను. మోషే అహరోనులు అహరోను కుమారులు, పరిశుద్ధ స్థలమును వారే కాపాడవలెను. అన్యుడు సమీపించిన అతడు మరణ శిక్షనొందును. సంఖ్యా 3:41-51వ. నేనే యెహోవాను; నీవు ఇశ్రాయేలీయులలో తొలి చూలియైన ప్రతి మగపిల్లకు మారుగా లేవీయులను ఇశ్రాయేలీయుల పశువులలో తొలిచూలియైన ప్రతిదానికి మారుగా లేవీయుల పశువులను తీసికొనవలెను. లేవీయులు నావారైయుందురు.

46. ఇశ్రాయేలీయులకు తొలుత పుట్టిన వారిలో లేవీయుల కంటె రెండువందల డెబ్బది ముగ్గురు ఎక్కువైనందున శేషించిన వారి యొద్ద తలకొక అయిదేసి తులముల వెండిని తీసికొనవలెను. యెహోవా మోషే కాజ్ఞాపించినట్లు యెహోవా నోటిమాట చొప్పున అహరోనుకును అతని కుమారులకును విడిపింపబడిన వారి విమోచన ధనమును మోషే యిచ్చెను. సంఖ్యా 18:2-26వ. మరియు నీ తండ్రి గోత్రమును అనగా లేవీ గోత్రీకులైన నీ సహోదరులను నీవు దగ్గరకు తీసికొని రావలెను. వారు నీతో కలిసి నీకు పరిచర్య చేయుదురు. అయితే నీవును నీ కుమారులును సాక్ష్యపు గుడారము ఎదుట సేవచేయవలెను. 3వారు నిన్నును గుడారమంతటిని కాపాడుచుండలెను. అయితే వారును మీరును చావకుండునట్లు వారు పరిశుద్ధ స్థలము యొక్క ఉపకరణముల యొద్దకై నను బలిపీఠము

నొద్దకైనను సమీపింపవలదు. వారు నీతో కలిసి ప్రత్యక్షపు గుడారములోని సమస్త సేవ విషయములో దాని కాపాడవలెను. ఇక మీదట మీరు పరిశుద్ధ స్థలమును బలిపీఠమును కాపాడవలెను. అప్పుడు ఇశ్రాయేలీయుల మీదికి కోపము రాదు. ఇదిగో నేను ఇశ్రాయేలీయుల మధ్యనుండి లేవీయులైన మీ సహోదరులను తీసికొనియున్నాను. ప్రత్యక్షపు గుడారము యొక్క సేవ చేయుటకు వారు యెహోవా వలన మీకప్పగింపబడియున్నారు.

7వ. కాబట్టి నీవును నీ కుమారులును బలిపీఠపు పనులన్నిటి విషయములోను అడ్డతెర లోపలి దాని విషయములోను యాజకత్వము జరుపుచు సేవ చేయవలెను. దయచేతనే మీ యాజకత్వపు సేవ నేను మీకిచ్చియున్నాను.

8వ. మరియు యెహోవా అహరోనుతో ఇట్లనెను. ఇదిగో ఇశ్రాయేలీయులు ప్రతిష్టించు వాటన్నిటిలో నా ప్రతిష్ఠార్పణములను కాపాడు పని నీకిచ్చియున్నాను. అభిషేకమును బట్టి నిత్యమైన కట్టడవలన నీకును నీ కుమారులకును నేనిచ్చియున్నాను.

9వ. అగ్నిలో దహింపబడని అతి పరిశుద్ధమైన వాటిలో నీకు రావలసినవేవనగా, వారి నైవేద్యములన్నిటిలోను, వారి పాపపరిహారార్ధ బలులన్నిటిలోను, వారి అపరాధ పరిహారార్ధ బలులన్నిటిలోను వారు నాకు తిరిగి చెల్లించు అర్పణములన్నియు నీకును నీ కుమారులకును అతి పరిశుద్ధమైనవగును, అతి పరిశుద్ధ స్థలములో మీరు వాటిని తినవలెను.

10వ. ప్రతి మగవాడును దానిని తినవలెను; అది నీకు పరిశుద్ధముగా ఉండును.

11వ. మరియు వారి దానములలో ప్రతిష్ఠింపబడినదియు, ఇశ్రాయేలీయులు అల్లాడించు అర్పణములన్నియు నీవగును. నీకును నీ కుమారులకును నీ కుమార్తెలకును నిత్యమైన కట్టడ వలన వాటినిచ్చితిని; నీ యింటిలోని పవిత్రులందరును వాటిని తినవచ్చును.

12వ. వారు యెహోవాకు అర్పించు వారి ప్రథమ ఫలములను, అనగా నూనెలో ప్రశస్తమైనదంతయు, ద్రాక్షారస ధాన్యములలో ప్రశస్తమైనదంతయు నీకిచ్చితిని.

13వ. వారు తమ దేశపు పంటలన్నిటిలో యెహోవాకు తెచ్చు ప్రథమ ఫలములు నీవియగును; నీ యింటిలోని పవిత్రులందరు వాటిని తినవచ్చును.

14వ. ఇశ్రాయేలీయులలో మీదు కట్టబడిన ప్రతి వస్తువు నీదగును.

15వ. మనుష్యులలోని దేమి జంతువులలోని దేమి, వారు యెహోవాకు అర్పించు సమస్త ప్రాణులలోని ప్రతి తొలి చూలు నీదగును. అయితే మనుష్యుని తొలిచూలి పిల్లను వెలయిచ్చి విడిపించవలెను.

18:20 మరియు యెహోవా అహరోనుతో ఇట్లనెను. వారి దేశములో నీకు స్వాస్థ్యము సంఖ్య 35:4 - 7వ. ప్రకారము మీరు లేవీయులకిచ్చు పురముల పల్లెల ప్రతిపురము యొక్క గోడ మొదలుకొని చుట్టు వెయ్యి మూరలు మరియు మీరు ఆ పురముల వెలుపల నుండి తూర్పు దిక్కున రెండువేల మూరలను, దక్షిణ దిక్కున రెండువేల మూరలను, పడమటి దిక్కున రెండువేల మూరలను, ఉత్తర దిక్కున రెండు వేల మూరలను కొలవవలెను. ఆ నడుమ పురముండవలెను. అది వారి పురములకు పల్లెలుగా నుండును. మరియు మీరు లేవీయులకిచ్చు పురములలో ఆరు ఆశ్రయపురము లుండవలెను. నరహంతకుడు వాటి లోనికి పారిపోవునట్లుగా వాటిని నియమింపవలెను. అవియుగాక నలువది రెండు పురములను ఇయ్యవలెను. లేవీయులకు ఇయ్యవలసిన పురములన్ని నలువది యెనిమిది.

సంఖ్యా 8:14-16వ. ప్రకారము పాత నిబంధనలో లేవీయులు ప్రభువు పనికి ప్రత్యేకించబడి ప్రతిష్టించబడినట్లు క్రొత్త నిబంధన అపో 13:1-3వ. ప్రకారము సువార్తికులు కూడా ప్రత్యేకించబడి సువార్త పనికై సంపూర్తిగా అప్పగింపబడి పంపబడినవారు. కనుక సువార్తికుల ప్రత్యేకతను ధ్యానింతము.

## సువార్త ప్రచురించు వారి పని – అధికారము – జీవనము

1 కొరిం 9:3-19వ. 3-6వ. నన్ను విమర్శించువారికి నేను చెప్పు సమాధానమిదే. తినుటకును, త్రాగుటకును మాకు అధికారము లేదా ? తక్కిన అపోస్తలులవలెను, ప్రభువు యొక్క సహోదరులవలెను, కేఫావలెను విశ్వాసురాలైన భార్య వెంటబెట్టుకొని తిరుగుటకు మాకు అధికారములేదా ? మరియు పని చేయకుండుటకు నేనును బర్నబాయు మాత్రమే అధికారము లేనివారమా ?

7-12వ. ఎవడైనను తన సొంత ఖర్చు పెట్టుకొని దండులో కొలువుచేయునా? ద్రాక్ష తోటవేసి దాని ఫలము తిననివాడెవడు ? మందను కాచి మంద పాలు త్రాగనివాడెవడు? ఈ మాటలు లోకాచారమును బట్టి చెప్పుచున్నానా ? ధర్మశాస్త్రము కూడ వీటిని చెప్పుచున్నది గదా ? ధర్మశాస్త్రము కూడా వాటిని చెప్పుచున్నది గదా ? కళ్లము త్రొక్కుచున్న యెద్దు మూతికి చిక్కము పెట్టవద్దు అని మోషే ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది దేవుడు ఎడ్లకొరకు విచారించుచున్నాడా ? కేవలము మనకొరకు దీనిని చెప్పుచున్నాడా ? అవును, మనకొరకే గదా యీ మాట వ్రాయబడెను ? ఏలయనగా, దున్నువాడు ఆశతో దున్నవలెను, కళ్లము త్రొక్కించువాడు పంటలో పాలుపొందుదునను ఆశతో త్రొక్కించవలెను. మీకొరకు ఆత్మసంబంధమైనవి మేము విత్తియుండగా మీ వలన శరీర సంబంధమైన ఫలములు

కోసికొనుట గొప్ప కార్యమా ? ఇతరులకు మీపైని యీ అధికారములో పాలు కలిగిన యెడల మాకు ఎక్కువ కలదు గదా ? అయితే మేము ఈ అధికారమును వినియోగించు కొనలేదు; క్రీస్తు సువార్తకు ఏ అభ్యంతరమైన కలుగజేయ కుండుటకై అన్నిటిని సహించు చున్నాము.

13-17వ. ఆలయ కృత్యములు జరిగించువారు ఆలయము వలన జీవనము చేయుచున్నారని, బలిపీఠము నొద్ద కనిపెట్టుకొనియుండు వారు బలిపీఠముతో పాలివారై యున్నారని మీరెరుగరా ? ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు. నేనైతే వీటిలో దేనినైనను వినియోగించ కొనలేదు. మీరు నా యెడల యీలాగున జరుపవలెనని ఈ సంగతులు వ్రాయనులేదు. ఎవడైనను నా అతిశయమును నిరర్థకము చేయుట కంటె నాకు మరణమే మేలు. నేను సువార్తను ప్రకటించుచున్నాను, నాకు అతిశయ కారణము లేదు. సువార్తను ప్రకటింపవలసిన భారము నామీద మోపబడియున్నది. అయ్యో, నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ. ఇది నేనిష్టపడి చేసిన యెడల నాకు జీతము దొరకును. ఇష్టపడక పోయినను గృహనిర్వాహకత్వము నాకు అప్పగింపబడెను.

18-19వ. అట్లయితే నాకు జీవితమేమి ? నేను సువార్తను ప్రకటించునప్పుడు సువార్తయందు నాకున్న అధికారమును పూర్ణముగా వినియోగపరచుకొనకుండా సువార్తను ఉచితముగా ప్రకటించుటయే నా జీతము. నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువ మందిని సంపాదించుకొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని.

## 22వ అధ్యాయము (8+4+8+9+5=34వ)

**అంశము:- రెండున్నర గోత్రముల ప్రత్యేకత - గొప్ప బలిపీఠము. 10వ.**

**1-8వ. యెహూషువ రూబేనీయులను గాదీయులను మనష్షే అర్ధగోత్రపు వారిని స్వాస్థ్యముగా ఇచ్చిన దేశములోనికి పంపుట :-**

1-4వ. యెహూషువ రూబేనీయులను గాదీయులను మనష్షే అర్ధగోత్రపు వారిని పిలిపించి వారితో ఇట్లనెను. యెహోవా సేవకుడైన మోషే మీకాజ్ఞాపించినదంతయు మీరు చేసియున్నారు. మరియు నేను మీ కాజ్ఞాపించిన వాటన్నిటి విషయములో నా మాట వినియున్నారు. బహుదినముల నుండి నేటివరకు మీరు మీ సహోదరులను విడువక మీ దేవుడైన యెహోవా ఆజ్ఞననుసరించి నడిచియున్నారు. ఇప్పుడు మీ దేవుడైన యెహోవా మీ సహోదరులతో చెప్పినట్లు వారికి నెమ్మది కలుగజేసియున్నాడు. కాబట్టి మీరిప్పుడు యెహోవా

సేవకుడైన మోషే యొర్దాను అవతల మీకు స్వాస్థ్యముగా ఇచ్చిన దేశములో మీ నివాసములకు తిరిగి వెళ్లుడి.

5వ. ఎ) అయితే మీ పూర్ణ హృదయముతోను, బి) మీ పూర్ణాత్మతోను మీ దేవుడైన యెహోవాను ప్రేమించుచు, సి) ఆయన మార్గములన్నిటిలో నడుచుకొనుచు, డి) ఆయన ఆజ్ఞలను గైకొనుచు, ఈ) ఆయనను హత్తుకొని ఆయనను సేవించుచు. ఎఫ్) యెహోవా సేవకుడైన మోషే మీకాజ్ఞాపించిన ధర్మమును ధర్మశాస్త్రమును అనుసరించి నడుచుకొనుడి.

7-8వ. ముందుగా మోషే యోర్దానుకు తూర్పువైపున నున్న రాజ్యములను జయించినపుడు సంఖ్యా 32:1-6వ రూబేనీయులు, గాదీయులు అతి విస్తారమైన మందలను కలిగియుండి గిలాదు ప్రదేశమును మందలకు తగిన స్థలమని తెలిసికొని వారు వచ్చి మోషేను, యాజకుడగు ఎలియాజరును సమాజ ప్రధానులతో యెహోవా జయించిన దేశము మందలకు తగిన ప్రదేశము. నీ సేవకులమైన మాకు మందలు కలవు. కాబట్టి మా యెడల నీకు కటాక్షము కలిగిన యెడల, మమ్మును యోర్దాను అద్దరికి దాటింపక నీ దాసులమైన మాకు ఈ దేశమును స్వాస్థ్యముగా ఇమ్మని అడిగిరి. మోషే గాదీయులతోను రూబేనీయులతోను మీ సహోదరులు యుద్ధమునకు పోవుచుండగా మీరు ఇక్కడ కూర్చుండ వచ్చునా? అని అనెను. దావీదు యుద్ధమునకు వెళ్ళక ఇంటివద్ద వున్నపుడు 2 సమూ 11-12 అధ్యాయములలో బత్సెబాతో పాపము చేయుట మొదలగు తొందరలు మనమెరుగుదుము.

సంఖ్యా 32:16-19వ. అందుకు వారు అతని యొద్దకు వచ్చి మేము ఇక్కడ మా మందల కొరకు దొడ్లను మా పిల్లలకొరకు పురములను కట్టుకొందుము. ఇశ్రాయేలీయులను వారి వారి స్థలములకు చేర్చువరకు మేము వారి ముందర యుద్ధమునకు సిద్ధపడి సాగుదుము. అయితే మా పిల్లలు మా దేశనివాసుల భయముచేత ప్రాకారముగల పురములలో నివసింపవలెను. ఇశ్రాయేలీయులలో ప్రతివాడును తనతన స్వాస్థ్యమును పొందువరకు మా యిండ్లకు తిరిగి రాము. తూర్పుదిక్కున యొర్దాను ఇవతల మాకు స్వాస్థ్యము దొరికెను. గనుక యొర్దాను అవతల దూరముగా వారితో స్వాస్థ్యము పొందమనిరి.

సంఖ్యా 32:28-32వ. కాబట్టి మోషే వారిని గూర్చి యాజకుడైన ఎలియాజరుకును, నూను కుమారుడైన యెహోషువకును, ఇశ్రాయేలీయుల గోత్రములలో పితరుల కుటుంబముల ప్రధానులకును ఆజ్ఞాపించి వారితో ఇట్లనెను. గాదీయులు రూబేనీయులు అందరు యెహోవా సన్నిధిని యుద్ధమునకు సిద్ధపడి మీతో కూడ యొర్దాను అవతలికి వెళ్లిన యెడల ఆ దేశము మీచేత జయించబడిన తరువాత మీరు గిలాదు దేశమును వారికి స్వాస్థ్యముగా ఇయ్యవలెను. అయితే వారు మీతో కలిసి యోధులై ఆవలికి వెళ్లని యెడల వారు కనాను

దేశమందే మీ మధ్యను స్వాస్థ్యములను పొందుదురనగా గాదీయులును రూబేనీయులును యెహోవా నీ దాసులమైన మాతో చెప్పినట్లే చేసెదము. మేము యెహోవా సన్నిధిని యుద్ధసన్నద్ధులమై నది దాటి కనాను దేశములోనికి వెళ్లెదము. అప్పుడు యొర్దాను ఇవతల మేము స్వాస్థ్యమును పొందెదమని ఉత్తరమిచ్చిరి.

సంఖ్యా 26:7 ప్రకారము రూబేనీయుల వంశస్థులు. నలుబది వేల ఐదు వందల ముప్పది మంది. సంఖ్యా 26:34 ప్రకారము మనష్షీయుల వంశస్థులు; ఏబది రెండువేల ఏడు వందలమంది. (అర్ధ గోత్రమునకు 26,350) వారు మొత్తము 110580. మోషే వారితో చెప్పినట్లు వారందరు యుద్ధ సన్నద్ధులు కాలేదు. సేనలో ఇంచుమించు నలువది వేలమంది మాత్రమే యుద్ధసన్నద్ధులై యుద్ధము చేయుటకు యెరికో మైదానములకు దాటి వచ్చిరి. రాజ్యములను పట్టుకొని, పంచుకొనుట ఇరువది ఐదు సంవత్సరములు పట్టినది. ఈ కాల మంతటిలో రెండున్నర గోత్రముల బాగు బోగులు చూచుటకై మిగిలినవారు యోర్దను అద్దరిని నిలిచి యుండిరి. ఇందులో మనకు పాఠమున్నది. మనమును మన కుటుంబములను అలక్ష్యము చేయకూడదు. 1 తిమో 5:8వ. ఎవడైనను స్వకీయులను, విశేషముగా తనయింటి వారిని, సంరక్షింపక పోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును. అదే సమయములో యుద్ధము చేయుచు ఏబది సంవత్సరముల వయస్సు వచ్చు వరకు అనగా సంపూర్ణ కాలము సేనలో నుండిరని తలంచవచ్చును. ఆ దినమున యెహూవా ఇశ్రాయేలీయులందరి యెదుట యెహోషువను గొప్ప చేసెను. గనుక వారు మోషేను గౌరవ పరచినట్లు అతని బ్రదుకు దినములన్నిటను యెహోషువను గౌరవపరచిరి.

**9-12వ. మోషే బాషానులో మనష్షే అర్ధ గోత్రపువారు తమ స్వాస్థ్యము దగ్గరకు వచ్చి బలిపీఠము కట్టుట:-** కాబట్టి రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధ గోత్రపు వారును ఇశ్రాయేలీయుల యొద్ద నుండి బయలుదేరి యొర్దాను ప్రదేశమునకు వచ్చి నప్పుడు రూబేనీయులు గాదీయులును మనష్షే అర్ధగోత్రపు వారు అక్కడ యొర్దాను దగ్గర చూపునకు గొప్ప బలిపీఠమును కట్టిరి. రాబోవు కాలమున పడమటి వైపున నున్నవారు మన సంతానపు వారితో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతో మీకేమి సంబంధము? రూబేనీయులారా, గాదీయులారా, మీకును మాకును మధ్య యెహోవా యొర్దానును సరిహద్దుగా నియమించెను గదా, యెహోవాయందు మీకు పాలేదియు లేదని చెప్పుట వలన మీ సంతానపు వారు మా సంతానపు వారిని యెహోవా విషయములో భయభక్తులులేని వారగునట్లు చేయుదురేమో అని భయపడి మనము బలిపీఠమును కట్టుటకు సిద్దపరచుదము రండని చెప్పుకొనిరి.

మన దహన బలుల విషయములోను సమాధాన బలుల విషయులోను మనము యెహోవా సన్నిధిని యెరూషలేములో ఆయన సేవచేయ వలయుననుటకు తరముల వారికిని మధ్య సాక్షియై యుండును. ఆ హేతువు చేతనే బలిపీఠమును కట్టిరి.

**13-20వ. ప్రధానులతో గిలాదులో నున్న రూబేనీయులు కట్టిన బలిపీఠము విషయమై విచారించుటకై వెళ్ళిన ఫీనెహాను:-** 13-16వ. ఇశ్రాయేలీయులు గిలాదులోనున్న రూబేనీయుల యొద్దకు గాదీయుల యొద్దకును మనష్షే అర్ధగోత్రపువారి యొద్దకును ఫీనెహానును పదిమంది ప్రధానులను పంపిరి. వారు గిలాదునకు వచ్చి నేడు బలిపీఠమును కట్టుకొని నేడే అనుసరించుట మాని, ఇశ్రాయేలీయుల దేవుని మీద మీరేల తిరుగుబాటు చేయుచున్నారు ? 17-20వ. పెయోరు విషయములో మనము చేసిన దోషము మనకు చాలదా? అందుచేత యెహోవా సమాజములో తెగులు పుట్టెను గదా నేటివరకు మనము దానినుండి పవిత్రపరచుకొనకయున్నాము. మీరు ఈ దినమున యెహోవా వెంబడి నుండి తొలగిపోవునట్లు నేడు యెహోవా మీద తిరుగబడి ద్రోహము చేసెదరేమి? అలాగైతే ఆయన ఇకమీదట ఇశ్రాయేలీయుల సర్వసమాజము మీద కోపపడును గదా? యెహోవా బలిపీఠము గాక వేరొక బలిపీఠమును కట్టుకొని యెహోవా మీద తిరుగబడకుడి. జెరహు కుమారుడైన ఆకాను ప్రతిష్ఠితమైన దానివిషయములో తిరుగబడినప్పుడు సర్వసమాజము మీదికి కోపము వచ్చి అనేకులు మరణమైరి గదా అని చెప్పిరి.

**21-29వ. రాబోవు తరముల వారికిని మధ్య సాక్షియైయుండు బలిపీఠము :-** అందుకు రూబేనీయులును గాదీయులును మనష్షే అర్ధగోత్రపువారును ఇశ్రాయేలీయుల ప్రధానులతో దేవుళ్లలో యెహోవాయే దేవుడను సంగతి మాకు తెలియును, రాబోవు కాలమున మీ సంతానపు వారు మా సంతానపు వారితో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాతో మీకేమి సంబంధము లేదని సేవచేయుటకు యెహోవాయందు మీకు పాలు ఏదియు లేదను మాట చెప్పజాలకుండునట్లు అది మాకును మీకును మన తరువాత మన మన తరముల వారికిని మధ్య సాక్షియై యుండుటకు జ్ఞాపకార్థముగా కట్టితిమనిరి. జ్ఞాపకార్థము అను మాట సంఘమునకు యేసుప్రభువు ఇచ్చిన జ్ఞాపికలు మనకు గుర్తుకు వచ్చుచున్నవి.

సంఘమునకు దేవుడిచ్చిన జ్ఞాపికలను ధ్యానింతము; 1 కొరిం 11:23-25వ. నేను మీకు అప్పగించిన దానిని ప్రభువువలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక రొట్టెను విరిచి యిది మీకొరకైన నా శరీరము; నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. 25వ. ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను.

26వ. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు. 27వ. కాబట్టి యెవడు అయోగ్యముగా రొట్టెను తినునో, లేక పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చి రక్తమును గూర్చి అపరాధియగును. 28వ. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను.

**30-34వ. యెహోవాయే దేవుడనుటకు సాక్షియగు బలిపీఠము :-** ఫీనెహాసు సమాజ ప్రధానులు, ఆ మాటలను విని సంతోషించి ఇశ్రాయేలీయుల యొద్దకు తిరిగి వచ్చి జనులకు ఆ మాట తెలియజెప్పగా ఇశ్రాయేలీయులు విని సంతోషించిరి. అప్పుడు ఇశ్రాయేలీయులు దేవుని స్తుతించి, వారి మీద యుద్ధము చేయుట మానిరి. రూబేనీయులును గాదీయులును యెహోవాయే దేవుడనుటకు ఇది మన మధ్యను సాక్షియగునని దానికి ఏద అను పేరు పెట్టిరి. రెండున్నర గోత్రముల వారి ప్రత్యేకతను బట్టి ప్రభువును స్తుతించుదము.

## 23వ. అధ్యాయము (5+8+3=16వ.)

**అంశము :- తొమ్మిదిన్నర గోత్రములవారు ఈ దేశ జనములను హత్తుకొనకుండ ప్రభువుతో ఐక్యముగా వుండుట అను ప్రత్యేకత - 13వ.**

**1-5వ. మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన గొప్ప భూభాగమును స్వాధీనపరచు కొనుట :-**

1-2వ. పెద్దలను అధిపతులను పిలిచి మాటలాడుట :- చుట్టునున్న వారి శత్రువులలో ఎవరును వారి మీదికి రాకుండా యెహోవా ఇశ్రాయేలీయులలో తొమ్మిదిన్నర గోత్రములకు నెమ్మది కలుగజేసిన మీదట అనేక దినములైన తరువాత యెహోషువ ఇశ్రాయేలీయులను వారి పెద్దలలో ముఖ్యులను పిలిపించి వారితో ఇట్లనెను. నేను బహు సంవత్సరములు గడచిన ముసలివాడను. 11:18 బహు దినములు యెహోషువ ఆ రాజులందరితో యుద్ధము చేసెను. 13:1 యెహోషువ బహు దినములు గడచిన వృద్ధుడు కాగా... యెహోవా అతనికి ఈలాగు సెలవిచ్చెను. నీవు బహు దినములు గడచిన వృద్ధుడవు. స్వాధీనపరచు కొనుటకు అతి విస్తారమైన దేశము ఇంకా మిగిలి యున్నది.

23:1 చుట్టునున్న వారి శత్రువులలో ఎవరును వారి మీదికి రాకుండా యెహోవా ఇశ్రాయేలీయులకు నెమ్మది కలుగుజేసిన మీదట అనేక దినములైన తరువాత యెహోషువ బహు సంవత్సరములుగల వృద్ధుడాయెను.

3-5వ. మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన గొప్ప భూభాగమును స్వాధీనపరచు కొనుట:- మీ దేవుడైన యెహోవా మీ నిమిత్తము సమస్త జనములకు చేసినదంతయు మీరు చూచితిరి. మీ నిమిత్తము యుద్ధము చేసినవాడు మీ దేవుడైన యెహోవాయే చూడుడి. యొర్దాను

మొదలుకొని తూర్పు దిక్కున మహా సముద్రము వరకు నేను నిర్మూలము చేసిన సమస్త జనముల దేశమును, మీ గోత్రముల స్వాస్థ్యము మధ్య మిగిలియున్న యీ జనముల దేశమును మీకు వంతు చీట్లవలన పంచిపెట్టితిని. మీ దేవుడైన యెహోవాయే వారిని మీయెదుట నిలువకుండ వెళ్లగొట్టిన తరువాత మీ దేవుడైన యెహోవా మీతో సెలవిచ్చినట్లు మీరు వారి దేశమును స్వాధీనపరచు కొందురు అనెను.

**6-13వ. మూడు హెచ్చరికలు - మూడు ప్రత్యేకతలు :-** 6-7వ. మొదటి హెచ్చరిక :- కాబట్టి మీరు మోషే ధర్మశాస్త్ర గ్రంథములో వ్రాయబడిన దాని గైకొని అనుసరించుటకు మనస్సు దృఢము చేసికొని, యెడమకు గాని కుడికిగాని దాని నుండి తొలగిపోక మీయొద్ద మిగిలియున్న జనులతో సహాయము చేయక...

**1) యీ జనుల సహవాసము చేయక ? ఎవరితో చేయాలి ?** యెహె 14:1-3 వచనాలలో ఇశ్రాయేలు పెద్దలు యెహెజ్కేలు దగ్గర కూర్చునియుండగా వారు హృదయములో విగ్రహములను నిలుపుకొనుట వారి విగ్రహారాధనను దేవుడు యెహెజ్కేలుకు చూపించాడు.

1 యోహా 1:3-8వ. గమనించండి -మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు (విశ్వాసులకు ఒకరితో ఒకరికి సహవాసము ఉండాలి) మేము చూచిన దానిని వినిన దానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది. మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా దేవుడు వెలుగైయున్నాడు. ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు. ఆయనతో కూడా సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడిచిన యెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింప కుందుము. అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల పాపముతో జోలిలేక పవిత్రముగా నుండి, మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులుగా చేయును.

2) వారి దేవతల పేర్లను ఎత్తక 3) వాటి తోడని ప్రమాణము చేయక 4) వాటిని పూజింపక 5) వాటిని నమస్కరించక... యెహె 14:1-3లో పెద్దలు వుండగా అని చెప్పుటలో పెద్దలలో కూడా హృదయములలో విగ్రహములు ఉన్నవి. అది పాపముగా చూచుచున్నాము. పెద్దల స్థితి అలాగుండగా ప్రజలు కూడా అలాగే వున్నారని తలంచగలము. దేవుని కంటే ఆయన పరిచర్య కంటే ఎక్కువగా దేనినైనా ప్రేమించుటయే హృదయములో పెట్టుకొనిన పాపములు. ఆ పాపములను జ్ఞాపకము చేసికొనుట... ఎక్కువగా వాటిమీద మనసు కలిగియుండుట... అనుసరించుట... మొదలగు పాపములు కలిగియున్నారు.

8వ. మీరు నేటివరకు చేసినట్లు మీ దేవుడైన యెహోవాను హత్తుకొనియుండవలెను; హత్తుకొనుయుండుట అనగా భార్య భర్తలు ఏకముగా వున్నట్లు ప్రభువుతో అన్ని విషయములలో ఏకముగా వుండుట.

9-11వ. రెండవ హెచ్చరిక :- యెహోవా బలముగల గొప్ప జనములను మీ యెదుట నుండి కొట్టివేసియున్నాడు. మీ యెదుట నేటి వరకును ఎవ్వరును నిలిచి యుండలేదు. యెహోవా మీకిచ్చిన మాటచొప్పున తానే మీకొరకు యుద్ధము చేయువాడు గనుక మీలో ఒకడు వేయి మందిని తరుమును. మీరు బహు జాగ్రత్తపడి మీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను.

12-13వ. తొమ్మిదిన్నర గోత్రముల ప్రత్యేకత - మూడవ హెచ్చరిక.

12వ. మీరు బహు జాగ్రత్తపడి మీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. మీరు వెనుకకు తొలగి మీ యొద్ద మిగిలియున్న జనములను హత్తుకొని వారితో వియ్యమంది... అనగా అన్యులతో వివాహాలు చేసికొనుట తప్పని గ్రహించాలి.

13వ. వారితో మీరు సాంగత్యము చేసిన యెడల యెహోవా మీ యెదుట నుండి యీ జనములను కొట్టివేయుట మానును. యెహోవా మీకిచ్చిన యీమంచి దేశములో ఉండకుండా మీరు నశించువరకు వారు మీకు ఉరిగాను బోనుగాను మీ ప్రక్కల మీద కొరడాలుగాను మీ కన్నులలో ముళ్లుగాను ఉందురు. యీ జనములను హత్తుకోకూడదను ప్రత్యేకత.

**14వ. ఇదిగో నేడు నేను సర్వలోకుల మార్గమున వెళ్లుచున్నాను :-** 1 రాజు 2:2-3వ.లో దావీదు సొలొమోనుతో లోకులందరు పోవలసిన మార్గమున నేను పోవుచున్నాను. కాబట్టి నీవు ధైర్యము తెచ్చుకొని నిబ్బరము గలిగి 3 నీ దేవుడైన యెహోవా అప్పగించిన దానిని కాపాడి, ఆయన మార్గముల ననుసరించిన యెడల నీవు ఏ పని పూనుకొనినను ఎక్కడ తిరిగినను అన్నిటిలో వివేకముగా నడుచు కొందువు అన్నాడు. మోషే యెహోషువ వంటి ఎంత గొప్పవారైన సర్వలోకులు వెళ్ళిన మార్గములోనే అదే రీతిగా వెళ్ళాలి.

**14-16వ. దేవుని నమ్మకత్వము :-** మీ దేవుడైన యెహోవా మీ విషయమై సెలవిచ్చిన మంచి మాటలన్నిటిలో ఒక్కటియైన తప్పియుండలేదని మీరు అనుభవపూర్వకముగా ఎరుగుదురు. అవి అన్నియు మీకు కలిగెను. వాటిలో ఒక్కటియైనను తప్పియుండలేదు. అయితే మీ దేవుడైన యెహోవా మీతో చెప్పిన మేలంతయు మీకు కలిగిన ప్రకారము మీ దేవుడైన యెహోవా మీకిచ్చిన యీ మంచి దేశములో ఉండకుండా ఆయన మిమ్ము నశింపజేయు వరకు యెహోవా మీ మీదికి కీడంతయు రాజేయును. మీరు మీ దేవుడైన

యెహోవా మీకు నియమించిన ఆయన నిబంధనను మీరి యితర దేవతలను పూజించి వాటికి నమస్కరించిన యెడల యెహోవా కోపము మీ మీద మండును గనుక ఆయన మీకిచ్చిన యీ మంచి దేశములో నుండకుండా మీరు శీఘ్రముగా నశించిపోవుదురు. తొమ్మిదిన్నర గోత్రముల వారి ప్రత్యేకతను బట్టి ప్రభువును స్తుతించుదము.

## 24వ అధ్యాయము (10+11+12=33వ)

**అంశము :- యెహోషువ ప్రత్యేకత - ప్రజల ప్రత్యేకత**

**1-10వ. ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్ర కాలచరిత్ర :-**

1) 1-4వ. అబ్రహాము ప్రారంభము నుండి ఐగుప్తుకు వెళ్ళి నివసించిన కాలము.

2) 5-7వ. ఐగుప్తు నుండి విడిపించబడి అరణ్యములో నున్న కాలము.

3) 8-10వ. యొర్దాను అద్దరిని నివసించిన కాలచరిత్ర :-

**11-21వ. యెహోషువ గ్రంథ కాలచరిత్ర :-**

1) 11-13వ. కనానును జయించిన కాలము.

2) 14-15వ. ప్రత్యేకత కొరకు యెహోషువ పురికొల్పుట

3) 16-18వ. ప్రజల ప్రత్యేకత.

4) 19-21వ. యెహోవా దేవుని ప్రత్యేకత.

22-33వ. మూడు నిబంధనలు - మూడు సమాధులు - ముగింపు

1) 22-24వ. జనుల సాక్ష్యము. 2) 25-28వ. యెహోషువ ప్రజలతో నిబందన చేయుట -మూడు నిబంధనలు 3) 29-33వ. ముగింపు - మూడు సమాధులు.

**<u>1-10వ. ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్ర కాలచరిత్ర</u>**

**1-4వ. అబ్రహాము ప్రారంభము నుండి ఐగుప్తుకు వెళ్ళి నివసించిన కాలము :-** ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా చివరలో చెప్పుట గమనించతగినది. యెహోషువ ఇశ్రాయేలీయుల గోత్రముల వారిని పెద్దలను, ప్రధానులను, న్యాయాధిపతులను, నాయకులను షెకెములో పోగుచేసి ఇట్లనెను. ఏక నాయకుడుగా కాక యెహోషువవలె మనము మన సంఘములో వున్న పెద్దలు, సువార్తికులు, ఉపదేశకులతో అధిపతులతో సంప్రదించుట నేర్చుకొందము.

ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా చెప్పునదేమనగా - ఆదికాలమునుండి పితరులు, అనగా అబ్రహాము మొదలగువారు యూఫ్రటీసు నది అద్దరిని నివసించి యితర దేవతలను

పూజించిరి. అయితే నేను అబ్రహామును తోడుకొని వచ్చి కనానుదేశమందంతట సంచరింపచేసి, అతనికి సంతానమును విస్తరింపజేసి, అతనికి ఇస్సాకును, ఇస్సాకునకు యాకోబు ఏశావులనిచ్చితిని. యాకోబును అతని కుమారులును ఐగుప్తులోనికి దిగిపోయిరి.

**5-7వ. ఐగుప్తు నుండి విడిపించబడి అరణ్యములో నున్న కాలము :-** యెహోవా చెప్పినదేమనగా యెహోషువ మోషే అహరోనులను పంపి, దాని మధ్యను చేసిన క్రియలవలన ఐగుప్తీయులను హతముచేసి ఇశ్రాయేలును వెలుపలికి రప్పించి ఐగుప్తీయులను రథములతోను రౌతులతోను సముద్రములో ముంచివేసెను. ఐగుప్తు దేశములో నేను చేసిన దానిని మీరు కన్నులార చూచితిరి. మీరు బహు దినములు అరణ్యములో నివసించితిరి అని యెహోషువ అన్నాడు.

**8-10వ. యోర్దాను అద్దరిని నివసించిన కాలచరిత్ర :-** యోర్దాను అద్దరిని నివసించిన అమోరీయుల దేశమునకు నేను మిమ్మును రప్పించినప్పుడు వారు మీతో యుద్ధము చేయగా నేను మీ చేతికి వారిని అప్పగించితిని. మీరు వారి దేశమును స్వాధీనపరచుకొంటిరి. వారు మీ యెదుట నిలువకుండా వారిని నశింపజేసితిని. తరువాత మోయాబురాజు బిలాము మనవులను వినక వారి చేతినుండి మిమ్మును విడిపించితిని అని యెహోవా చెప్పాడు.

**11-21వ. యెహోషువ గ్రంథ కాలచరిత్ర :-** 11-13వ. కనానులో జయమిచ్చిన కాలము - యోర్దాను దాటి యెరికో దగ్గరకు వచ్చినపుడు ఏడుగురు రాజులతో యుద్ధము చేయగా వారి మీదికి కందిరీగలను పంపి వారిని ఖడ్గము కాదు విల్లుకాదు గాని కందిరీగలు అమోరీయుల రాజుల నిద్దరిని తోలివేసెను. యెహోవా ప్రజల నివాసమునకు వారు సేద్యము చేయని దేశమును వారు కట్టని పట్టణములను వారికిచ్చాడు. వారు వాటిలో నివసించుచున్నారు. మీ ఆహారముగా మీరు నాటని ద్రాక్షతోటల పండ్లను ఒలీవ తోటల పండ్లను తినుచున్నారు అన్నాడు.

**14-15వ. ప్రత్యేకత కొరకు యెహోషువ పురికొల్పుట :-** కాబట్టి మీరు 1) యెహోవా యందు భయభక్తులు గలవారై 2) ఆయనను నిష్కపటముగాను, సత్యముగాను సేవించుచు 3) మీ పితరులు నది అద్దరిని ఐగుప్తులోను సేవించిన దేవతలను తొలగద్రోసి 4) యెహోవానే సేవించుడి అని యెహోవా చెప్పాడు. మీ దృష్టికి కీడని తోచిన యెడల మీరు ఎవని సేవించెదరో, నేడు మీరు కోరుకొనుడి అని యెహోవా చెప్పాడు.

15వ. మీరెవరిని సేవింపకోరుకొనినను నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అని యెహోవా తన ప్రత్యేకతను చెప్పాడు.

**16-18వ. ప్రజల ప్రత్యేకత :-** అందుకు ప్రజలు యెహోవాను విసర్జించి యితర దేవుతలను సేవించిన యెడల మేము శాపగ్రస్తులమగుదుము గాక. 1) ఐగుప్తు దేశమను దాసుల

గృహములో నుండి మమ్ములను రప్పించి 2) మన కన్నులయెదుట ఆ గొప్ప సూచక క్రియలను చేసి, 3) మేము నడిచిన మార్గములన్నిటిలోను, 4) మేము వెళ్లిన ప్రజలందరి మధ్యను మమ్మును కాపాడిన యెహోవాయే మా దేవుడు 5) యెహోవా ఆ దేశములో నివసించిన అమోరీయులు మొదలైన ప్రజలందరు మా యెదుట నిలువకుండా వారిని తోలివేసినవాడు; 18వ. యెహోవానే సేవించెదము; ఆయననే మా దేవుడని ప్రత్యుత్తరమిచ్చిరి (21 వచనములలో రెండవసారి, 24 వచనములో మూడవసారి అలాగే చెప్పిరి)

**19-21వ. యెహోవా దేవుని ప్రత్యేకత :-** అందుకు యెహోషువ 1) యెహోవా పరిశుద్ధ దేవుడు 2) రోషముగల దేవుడు 3) మీరు యెహోవాను విసర్జించి అన్యదేవతలను సేవించిన యెడల ఆయన మీకు కలుగచేయువాడైనను మనస్సు త్రిప్పుకొని మీకు కీడుచేసే మిమ్మును క్షీణింపజేయుననగా 21వ. జనులు అట్లు కాదు. మేము యెహోవానే సేవించెదమని యెహోషువతో చెప్పిరి.

**<u>22-23వ. మూడు నిబంధనలు - మూడు సమాధులు - ముగింపులో యెహోషువ ప్రత్యేకత.</u>**

**22-24వ. జనుల సాక్ష్యము :-** యెహోషువ మీరు యెహోవానే సేవించెదమని ఆయనను కోరుకొన్నందుకు మిమ్మును గూర్చి మీరే సాక్షులైయున్నారనగా వారు మేము సాక్షులమే అనిరి. అలాగైతే మీమధ్య నున్న అన్యదేవతలను తొలగద్రోసి, దేవుడైన యెహోవా తట్టు మీ హృదయమును త్రిప్పుకొనుడని చెప్పెను. 24వ. అందుకు జనులు మన దేవుడైన యెహోవానే సేవించెదము. ఆయన మాటయే విందుమని యెహోషువతో చెప్పిరి.

**25-28వ. యెహోషువ ప్రజలతో నిబంధన చేయుట - మూడు నిబంధనలు :-** అట్లు యెహోషువ ఆ దినమున ప్రజలతో నిబంధనచేసేవారికి షెకెములో కట్టడను, విధిని నియమించి దేవుని ధర్మశాస్త్ర గ్రంథములో ఆ వాక్యములను వ్రాయించి పెద్ద రాతిని తెప్పించి యెహోవా పరిశుద్ధ స్థలములో నున్న సింధూర వృక్షము క్రింద దాని నిలువబెట్టి జనులందరితో ఇట్లనెను. ఆలోచించుడి. యెహోవా మనతో చెప్పిన మాటలన్నియు ఈ రాతికి వినబడెను గనుక అది మనమీద సాక్షిగా ఉండును. మీరు మీ దేవుని విసర్జించిన అది మీ మీద సాక్షిగా ఉండును. అప్పుడు యెహోషువ ప్రజలను తమ స్వాస్థ్యములకు వెళ్లనంపెను. తరము వారందరు తమ పితరులయొద్దకు చేర్చబడిరి. వారి మొదటి నిబంధన - నిర్గ 34 అధ్యా - సీనాయి అరణ్యములోను, రెండవ నిబంధన ద్వితీ 28,29,30 అధ్యా. మోయాబు దేశములోను, మూడవ నిబంధన యెహోషువ 24:25వ. కనానులో చేయబడినవి.

**1. నిర్గ 34 అధ్యాయము :-** మొదటి నిబంధన నిర్గ 34:10-12వ. అందుకు ఆయన ఇదిగో నేను ఒక నిబంధన చేయుచున్నాను; భూమిమీద ఎక్కడైనను ఏ జనములోనైనను చేయబడని అద్భుతములు నీ ప్రజలందరి యెదుట చేసి ఈ దేశపు నివాసులను నీ యెదుట నుండి వెళ్లగొట్టెదను. నీవు ఎక్కడికి వెళ్లుచున్నావో ఆ దేశపు నివాసులతో నిబంధన చేసికొనకుండా జాగ్రత్త పడుము. ఒకవేళ అది నీకు ఉరి కావచ్చును.

**2. ద్వితీ. 28, 29, 30 అధ్యాయములు :-** రెండవ నిబంధన, ద్వితీ 29:1వ. యెహోవా హోరేబులో ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనగాక ఆయన మోయాబు దేశములో వారితో చేయుమని మోషేకు ఆజ్ఞాపించిన నిబంధన వాక్యములు ఇవే - రెండవ నిబంధన.

**3. యెహోషువ 24:25వ. :-** మూడవ నిబంధన; యెహో 24, 25వ. అట్లు యెహోషువ ఆ దినమున ప్రజలతో నిబంధన చేసేవారికి షెకెములో కట్టడను విధిని నియమించెను.

1 రాజు 11:11వ. యెహోవా అతని మీద కోపగించి సెలవిచ్చినదేమనగా నేను నీతో చేసిన నా నిబంధనను కట్టడలను నీవు ఆచరింపకపోవుట నేను కనుగొనుచున్నాను గనుక యీ రాజ్యము నీకుండకుండా నిశ్చయముగా తీసివేసి నీ దాసునికిచ్చెదను. (19వ. యెహోవా పరిశుద్ధ దేవుడు 2) రోషముగల దేవుడు)

**29-33వ. యెహోషువ చేసిన మూడు యుద్ధములు - మూడు సమాధులు - ముగింపు:-**

**1) యెహోషువ మరణము - మూడు సమాధులు :-** యెహోషువ చేసిన మూడు యుద్ధములు 8,10,11 అధ్యాయములలో కలవు. ఈ సంగతులు జరిగిన తరువాత యెహోషువ నూటపది సంవత్సరముల వయస్సు గలవాడై మృతినొందెను. అతని స్వాస్థ్యపు సరిహద్దులో నున్న తిమ్నత్సెరహులో అతడు పాతిపెట్టబడెను.

**2) యోసేపు సమాధి :-** ఎఫ్రాయిమీయుల మన్యములోని గాయషు కొండకు ఉత్తర దిక్కున నున్నది. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నుండి తెచ్చిన యోసేపు ఎముకలను షెకెములో, అనగా యాకోబు నూరు వరహాలకు షెకెము తండ్రియైన హమోరు కుమారుల యొద్దకొనిన చేసి భాగములో వారు పాతిపెట్టిరి. అది యోసేపు పుత్రులకు ఒక స్వాస్థ్యము.

**3) ఎలియాజరు సమాధి :-** మరియు అహరోను కుమారుడైన ఎలియాజరు మృతి నొందినప్పుడు ఎఫ్రాయిమీయుల మన్య ప్రదేశములో అతని కుమారుడైన ఫీనెహాసునకు ఇయ్యబడిన ఫీనెహాను గిరిలో జనులు పాతిపెట్టిరి.

**ముగింపులో యెహోవాను ప్రజలు సేవించిన ప్రత్యేకత :-** ఇశ్రాయేలీయులు ఎవరో ఎక్కడ నుండి ఎలాగున వచ్చారో జ్ఞాపకము చేయుచున్నాడు కాని తన విషయమై ఏమియు చెప్పుటలేదు. యెహోవా ప్రత్యేకత. 31వ. యెహోషువ దినములన్నిటను యెహోషువ

తరువాత ఇంక బ్రతికి యెహోవా ఇశ్రాయేలీయుల కొరకు చేసిన క్రియలన్నిటిని ఎరిగిన పెద్దల దినములన్నిటను ఇశ్రాయేలీయులు యెహోవాను సేవించుచు వచ్చిరి. న్యాయా 2:10-12వ. ఆ తరము వారందరు తమ పితరుల యొద్దకు చేర్చబడిరి. వారి తరువాత యెహోవానైనను ఆయన ఇశ్రాయేలీయుల కొరకు చేసిన కార్యములనైనను ఎరుగని తరమొకటి పుట్టగా ఇశ్రాయేలీయులు యెహోవా కన్నులయెదుట కీడుచేసి, ఐగుప్తు దేశములోనుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి బయలు దేవతలను పూజించి తమ చుట్టునుండు జనుల దేవతలలో ఇతర దేవతలను అనుసరించి వాటికి నమస్కరించి యెహోవాకు కోపము పుట్టించిరి.

## స్వాస్థ్యముగా పొందిన పట్టణములు–స్వాధీనపరచుకొనని పట్టణములు

**I. యూదా గోత్రీకులు స్వాధీన పరచుకొనని పట్టణములు :-** యెహో 15 అ.లో యూదా గోత్రమునకు కలిగిన స్వాస్థ్యము తొంబై ఒక పట్టణములు. యూదా అనగా స్తుతి అని అర్థము. మీరు రక్షించబడి స్తుతించుచున్న వారికి సాదృశ్యము.

1) యెహో 11:22వ. 15-47వ. ఇశ్రాయేలీయుల దేశమందు అనాకీయులలో ఎవడును మిగిలియుండలేదు. గాజాలోను, గాతులోను, అష్డోదులోను మాత్రమే కొందరు మిగిలియుండిరి.

2) న్యాయా 1:19వ. యెహోవా యూదా వంశస్థులకు తోడైయున్నందున మన్య దేశమును స్వాధీనపరచుకొనిరి. మైదానమందు ఇనుప రథములున్నందున వారిని వెళ్లగొట్టలేకపోయిరి.

**II. బెన్యామీనీయులు స్వాధీన పరచుకొనని పట్టణములు :-** బెన్యామీను అనగా కుడిచేతి పుత్రుడు అని అర్థము. యెహో 18 అ.లో బెన్యామీనీయులకు కలిగిన స్వాస్థ్యము ఇరువది ఆరు పట్టణములు. 1 న్యాయా 1:21వ. యెరూషలేములో నివసించు యెబూసీయులను బెన్యామీనీయులు వెళ్లగొట్టలేక; యెబూసీయులతో నేటివరకు యెరూషలేములో నివసించుచున్నారు.

**III. ఆషేరీయులు స్వాధీన పరచుకొనని పట్టణములు:-** ఆషెరు అనగా సంతోషము అని అర్థము. యెహో 19 అ.లో ఆషేరీయులకు కలిగిన స్వాస్థ్యము ఇరువది రెండు పట్టణములు.

1) న్యాయా 1:31-32వ. ఆషేరీయులు అక్కో నివాసులను సీదోను నివాసులను అహ్లాబు వారిని అక్జీబు వారిని, హెల్బావారిని, అఫెకు వారిని, రెహోబు వారిని ఆషేరీయులు దేశ నివాసులైన కనానీయులను వెళ్లగొట్టక వారి మధ్య నివసించిరి.

**IV. జెబూలూనీయుల స్వాధీన పరచుకొనని పట్టణములు :-** జెబూలూను అనగా నివాస స్థలము అని అర్థము. యెహో 19 అ.లో జెబూలూనీయులకు కలిగిన స్వాస్థ్యము పండ్రెండు పట్టణములు.

1) న్యాయా 1:30వ. జెబూలూనీయులు కిత్రోను నివాసులను, నహలోలు నివాసులను, వెళ్లగొట్టలేదు, కనానీయులు వారితో నివసించి వారికి వెట్టి పనులు చేయువారైరి.

**V. నఫ్తాలీయులు స్వాధీన పరచుకొనని పట్టణములు :-** నఫ్తాలీ అనగా పోరాడుట అని అర్థము. యెహో 19 అ.లో నఫ్తాలీయులకు కలిగిన స్వాస్థ్యము పందొమ్మిది పట్టణములు.

1) యెహో 11:13వ. అయితే యెహోషువ హాసోరును (నఫ్తాలీ గోత్రము) కాల్చివేసెను గాని మెట్టల మీద కట్టబడియున్న పట్టణములను ఇశ్రాయేలీయులు కాల్చివేయలేదు.

2) న్యాయా 1:32-33వ. నఫ్తాలీయులు బేత్షెమెషు వారిని, బేతనాతువారిని వెళ్లగొట్టలేదు గాని బేత్షెమెను నివాసులచేతను బేతనాతు నివాసుల చేతను వెట్టి పనులు చేయించుకొనిరి.

**VI. దానీయుల స్వాధీన పరచుకొనని పట్టణములు :-** దాను అనగా న్యాయాధిపతి అని అర్థము. యెహో 19 అ.లో దానీయులకు కలిగిన స్వాస్థ్యము పదునెనిమిది పట్టణాలు.

**1 న్యాయా 1:34వ.** అమోరీయులు దానీయులను పల్లపు దేశమునకు దిగనియ్యక మన్యమునకు వారిని వెళ్లగొట్టిరి.

**VII. ఎఫ్రామీయులు స్వాధీన పరచుకొనని పట్టణములు :-** ఎఫ్రాయిము అనగా రెండంతల ఫలము. కాని వీరి జీవితములో ఫలము లేదు. ప్రత్యేకత లేదు.

1) యెహో 16:10 గెజెరులో నివసించిన కనానీయులను వారు స్వాధీన పరచుకొనలేదు. నేటివరకు ఆ కనానీయులు ఎఫ్రామీయుల మధ్య నివసించుచు పన్నుకట్టు దాసులైయున్నారు.

**VIII. మనష్షీయులు స్వాధీనపరచుకొనని పట్టణములు :-** మనష్షే అనగా మరచుట అని అర్థము.

2) న్యాయా 1:27-28వ. మనష్షీయులు బేత్షెయానును దాని పల్లెలను, తయినాకును దాని పల్లెలను, దోరు నివాసులను దోరుపల్లెలను, ఇబ్లెయామును దాని పల్లెను, మెగిద్దో నివాసులను, మెగిద్దో పల్లెలను, స్వాధీన పరచుకొనలేదు. ఏలయనగా కనానీయులు ఆ దేశములో నివసింపవలెనని పట్టుపట్టియుండిరి. ఇశ్రాయేలీయులు బలవంతులైన తరువాత కనానీయుల చేత వెట్టి పనులు చేయించుకొనిరి కాని వారిని బొత్తిగా వెళ్లగొట్టలేదు.

3) న్యాయా 1:35వ. అమోరీయులు అయ్యాలోను నందలి హెరెసు కొండలోను షయల్బీములోను నివసింపవలెనని గట్టిపట్టు పట్టియుండగా యోసేపు ఇంటివారు బలవంతులై వారి చేత వెట్టి పనులు చేయించుకొనిరి, కాని వెళ్ళగొట్టలేదు.

**IX. తూర్పున ఉన్న మనష్షే అర్ధగోత్రమువారు స్వాధీన పరచుకొనని పట్టణములు:-**

1) యెహో 13:13వ. ఇశ్రాయేలీయులు గెషూరీయుల దేశమునైనను మయాకాతీయుల దేశమునైనను పట్టుకొనలేదు. గెషూరీయులు మయకాతీయులు నేటివరకు ఇశ్రాయేలీయుల మధ్య నివసించుచున్నారు.

**X. రూబేనీయులు :- గాదీయులు స్వాధీనపరచుకొనని పట్టణములు :-** క్రింది రెండు లేఖనములను పరిశీలించిన రూబేను, గాదు గోత్రముల అంచున ఉన్న ధీబోను రెండు గోత్రముల మధ్య మారుతున్నట్లున్నది. ఇటువంటి పట్టణములను స్వాధీనపరచుకొనకుండ విడిచిపెట్టుటకు ఆస్కారమున్నది.

యెహో 13:15-17వ. వారి వంశములను బట్టి మోషే రూబేనీయులకు స్వాస్థ్యమిచ్చెను. వారి సరిహద్దు - పట్టణములన్నియు, దీబోను బామోత్బయలు.. సంఖ్యా 32:34వ. గాదీయులు దీబోను అతారోతు అరోయేరు అత్రోతు షోపాను...

**XI. యెహో 19 అ.లో ఇశ్శాఖారీయులకు కలిగిన స్వాస్థ్యము - పదిహేడు పట్టణములు:-** ఇశ్శాఖారీయుల స్వాధీనపరచుకొనని పట్టణములు బైబిలులో కనిపించవు.

**XII. షిమ్యోనీయులకు యెహో 19 అ.లో షిమ్యోనీయులకు కలిగిన స్వాస్థ్యము పదిహేడు పట్టణములు :-** షిమ్యోనీయులు స్వాధీనపరచుకొనని పట్టణములు కనుపించవు.

I) యూదా గోత్రీకులు స్వాధీనపరచుకొనని గాజా, గాతు, అష్డోదు (1 యెహో 11:22వ., 15:47వ.) మొదలగు పట్టణస్థుల వలన కలిగిన నష్టములు చూతము. II) బెన్యామీనీయులు స్వాధీనపరచుకొనని యెబూసీయుల (1 న్యాయా 1:21వ.) వలన కలిగిన నష్టములను చూతము. III) ఆషేరీయులు స్వాధీనపరచుకొనని అక్కో, సీదోను, అహాబు, అక్జీబు, హెల్బా, అఫేకు రెహోబు అను పట్టణముల (న్యాయా 1:31-32 వ.) వలన కలిగిన నష్టములను చూతము. IV) జెబూలూనీయులు స్వాధీనపరచుకొనని పట్టణములు :- జెబూలూనీయులు కిత్రోను, నహలోలు నివాసులను వెళ్ళగొట్టలేదు. V) నఫ్తాలీ గోత్రీకులు స్వాధీనపరచుకొనని పట్టణములను చూతుము)

## స్వాస్థ్యముగా పొందిన పట్టణములు–స్వాధీనపరచుకొనని పట్టణములు

**అంశము :– యెహో 13:1 యెహోషువ బహుదినములు గడచిన వృద్ధుడు కాగా యెహోవా అతనికి ఈలాగు సెలవిచ్చెను. నీవు బహుదినములు గడచిన వృద్ధుడవు. స్వాధీనపరచుకొనుటకు అతి విస్తారమైన దేశము ఇంకా మిగిలియున్నది.**

**I.** యెహో 15అ.లో యూదా కలిగిన స్వాస్థ్యము తొంబై ఒక పట్టణములు.

1. యెహో 11:22వ ఇశ్రాయేలీయుల దేశమందు అనాకీయులలో ఎవడును మిగిలి యుండలేదు; గాజాలోను గాతులోను అష్డోదులోను (యెహో 15:47వ.) మాత్రమే కొందరు మిగిలియుండిరి. అనగా యెహోషువ ఫిలిష్తీయులను సంపూర్ణముగా స్వాధీనపరచు కొనలేదు.

13:2–3వ. మిగిలిన దేశము ఏదనగా, ఫిలిష్తీయుల ప్రదేశములన్నియు, గెషూరీయుల దేశమంతయు, ఎక్రోనీయుల సరిహద్దు వరకును ఫిలిష్తీయుల అయిదుగురు సర్దారులకు చేరిన గాజీయుల యొక్కయు అష్డోదీయుల యొక్కయు అష్కెలోనీయుల యొక్కయు గాతీయుల యొక్కయు ఎక్రోనీయుల యొక్కయు దేశమును స్వాధీనపరచు కొనలేదు.

1 సమూ 17:4–10వ. గాతువాడైన గొల్యాతు అను శూరుడొకడు ఫిలిష్తీయుల దండులో నుండి బయలుదేరుచుండెను. అతడు ఆరు మూళ్ల జేనెడు ఎత్తు మనిషి అతని తలమీద రాగి శిరస్త్రాణమును, యుద్ధ కవచమును ధరించి యుండెను, అతడు నిలిచి ఇశ్రాయేలీయుల దండువారిని పిలిచి యుద్ధ పంక్తులు తీర్చుటకై మీరెందుకు బయలుదేరి వచ్చితిరి? నేను ఫిలిష్తీయుడను కానా? మీరు సౌలు దాసులు కారా? మీ పక్షముగా ఒకనిని ఏర్పరచుకొని అతని నాయొద్దకుపంపుడి; అతడు నాతో పోట్లాడి నన్ను చంపగలిగిన యెడల మేముమీకు దాసుల మగుదుము; నేనతని జయించి చంపిన యెడల మీరు మాకు దాసులై మాకు దాస్యము చేయుదురు. ఈ దినమున నేను ఇశ్రాయేలీయుల సైన్యములను తిరస్కరించుచున్నాను. మీరు ఏర్పరచిన వాడును నేనును పోట్లాడుదుమని ఆ ఫిలిష్తీయుడు చెప్పుచు వచ్చెను. క్రీ.పూ. 1370 లో యెహో 15:47వ. ప్రకారము గాతులోను కొందరు మిగిలి యుంచినందున ఈ ఫిలిష్తీయుడగు గొల్యాతు క్రీ.పూ.1020లో అనగా దావీదు కాలములో ఇశ్రాయేలీయుల సైన్యములను తిరస్కరించుచూ వారిని దాసులుగా వుండమంటున్నాడు.

1 సమూ 17:17–29లో దావీదు యుద్ధములో సహోదరులు క్షేమముగా నున్నారో లేదో సంగతి తెలిసికొనుటకు రాగా ఇశ్రాయేలీయుల సైన్యము ఫిలిష్తీయుల సైన్యము పంక్తులుగా తీరి, జయము జయమని అరుచుచు యుద్ధమునకు సాగుచుండిరి. సైన్యము

సైన్యమునకు ఎదురై ఇశ్రాయేలీయులును ఫిలిష్తీయులును యుద్ధసన్నద్ధులై బయలు దేరుచుండిరి.

అంతలో గాతు ఫిలిష్తీయుడైన గొల్యాతు అను శూరుడు ఫిలిష్తీయుల సైన్యములో నుండి వచ్చి పై చెప్పిన మాటల చొప్పున పలుకగా దావీదు వినెను. దావీదు జీవముగల దేవుని సైన్యములను తిరస్కరించుటకు ఈ సున్నతి లేని ఫిలిష్తీయుడు ఎంతటివాడు? వాని చంపి ఇశ్రాయేలీయుల నుండి యీనింద తొలగించిన వానికి బహుమతి యేమని తన యొద్ద నిలిచినవారి నడుగగా వానిని చంపినవానికి రాజు బహుగ ఐశ్వర్యము కలుగజేసి తన కుమార్తె నిచ్చి పెండ్లిచేసి వాని తండ్రి ఇంటి వారిని ఇశ్రాయేలీయులలో స్వతంత్రులుగా చేయునని చెప్పెను. అతడు వారితో మాటలాడునది అతని పెద్దన్న యగు ఏలీయాబు విని దావీదు మీద కోపపడి అతనితో నీవిక్కడి కెందుకువచ్చితివి? అరణ్యములోని ఆ చిన్న గొఱ్ఱమందను ఎవరి వశము చేసితివి? నీ గర్వమును నీ హృదయపు చెడుతనమును నేనెరుగుదును; యుద్ధము చూచుటకే గదా నీవు వచ్చితివనెను. దావీదు నేనేమి చేసితిని? మాట మాత్రము పలికితినని చెప్పి తరువాత రాజు నొద్దకు వెళ్ళి రాజు సెలవుతో ఆ ఫిలిష్తీయుని చంపాడు. దావీదు ఆ ఫిలిష్తీయుని చంపకపోతే ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులకు దాస్యము చేయవలసినది.

**II. బెన్యామీనీయులు యెబూసీయులను వెళ్లగొట్టి యెబుసును స్వాధీన పరచుకొనలేదు :-** న్యాయా 1:21వ. ప్రకారము యెబూసీయులు బెన్యామీనీయులతో నేటివరకు యెరూషలేములో నివసించుచున్నారు. క్రీ.పూ 1380లో బెన్యామీనీయులకు 26 పట్టణములు ఇవ్వబడినను కీ.పూ. 1002 వరకు స్వాధీన పరచుకొనలేదు. 2 సమూ 5:6-9వ. యెబూసీయులు దేశములో నివాసులై యుండగా దావీదురాజు అతని పక్షము వారును యెరూషలేమునకు వచ్చిరి. యెబూసీయులు దావీదు లోపలికి రాలేదని తలంచి నీవు వచ్చిన యెడల ఇచ్చటి గ్రుడ్డివారును కుంటివారును నిన్ను తోలివేతురని దావీదునకు వర్తమానము పంపియుండిరి. అయినను దావీదు పురమున బడిన సీయోను కోటను దావీదు స్వాధీనపరచుకొనెను. ఆ దినమున అతడు యెబూసీయులను హతము చేయవలెనని చెప్పెను. అందునుబట్టి గ్రుడ్డివారును కుంటివారును ఉన్నారు; అతడు ఇంటిలోనికి రాలేదని సామెత పుట్టెను. దావీదు ఆ కోటలో కాపురముండి దానికి దావీదు పురమను పేరు పెట్టెను. మిల్లో నుండి దిగువకు దావీదు ఒక ప్రాకారమును కట్టించెను. బెన్యామీనీయులు 380 సంవత్సరములు ఈ గొప్ప పట్టణమును స్వాధీనపరచుకొనకుండా అలక్షము చేసిరి. ఇది తప్పు.

యెబూసీయులలో కొందరు మంచివారున్నారు. దావీదు జన సంఖ్యలు చేసి పాపము చేసిన దినమున గాదు దావీదు నొద్దకు వచ్చి నీవు పోయి యెబూసీయుడైన అరౌనా యొక్క కళ్లములో యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించుమని అతనితో చెప్పగా దావీదు గాదుచేత యెహోవా యిచ్చిన ఆజ్ఞ చొప్పున పోయెను. (2 సమూ 24,18-19వ.)

2 సమూ 24:20-25వ అరౌనా రాజును అతని సేవకులును తన దాపునకు వచ్చుట చూచి రాజునకు సాష్టాంగ నమస్కారము చేసి నీవు నీ దాసుడనైన నాయొద్దకు వచ్చిన నిమిత్తమేమని అడుగగా దావీదు ఈ తెగులు మనుష్యులకు తగలకుండ నిలిచిపోవునట్లు యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించుటకై నీ యొద్దకు ఈ కళ్లమును కొనవలెనని వచ్చితి ననెను. అందుకు అరౌనా యేది నీకు అనుకూలమో దాని తీసికొని బలి అర్పించుము; చిత్తగించుము, దహనబలికి ఎడ్లున్నవి. నూర్పు కఱ్ఱ సామానులు కట్టెలుగా అక్కరకు వచ్చును రాజా, యివన్నియు నేను రాజునకు ఇచ్చుచున్నానని చెప్పి నీ దేవుడైన యెహోవా నిన్ను అంగీకరించును గాక అని రాజుతో అనగా రాజు వెల యియ్యక నేను తీసికొనని దానిని యెహోవాకు దహనబలిగా అర్పించనని చెప్పి ఆ కళ్లమును ఎడ్లను ఏబది తులముల వెండికి కొనెను. అక్కడ దావీదు యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టించి దహన బలులను సమాధాన బలులను అర్పించెను; యెహోవా దేశము కొరకు చేయబడిన విజ్ఞాపనలను ఆలకింపగా ఆ తెగులు ఆగి ఇశ్రాయేలీయులను విడిచిపోయెను.

**III. యెహో 19అ.లో ఆషేరీయులకు కలిగిన స్వాస్థ్యము. ఇరువది రెండు పట్టణములు :-**
ఆషేరు అను పేరుకు సౌభాగ్యవతి, సంతోషము అని అర్థము.

1. న్యాయా 1:31-32వ. ఆషేరీయులు అక్కో నివాసులను (సముద్రతీరమున ఉన్న రేవు.) సీదోను నివాసులను (చేపలు పట్టు స్థలము, అహ్లాబు వారిని (ఫలవంతమైనది), అక్జీబువారిని (సముద్ర తీరమున ఉన్న పట్టణము - శూన్యము), హెల్బా వారిని (ఫలవంతమైనది), అఫెకువారిని (కోట), రెహోబు వారిని (విశాలమైనది), 32 ఆషెరీయులు దేశనివాసులైన కనానీయులను వెళ్లగొట్టక వారి మధ్య నివసించిరి.

**1. న్యాయా 1-31వ. ఆషేరీయులు అక్కో నివాసులను (ఒక రేవు):-** బహుశా ఇది అపోస్తలుల కార్యము 21:7లో నున్న తొలెమాయి ఓడ రేవు కావచ్చును. అక్కడ సంఘము సహోదరులు ఉన్నారు. ఆషేరీయులు కనానీయులను వెళ్ళగొట్టియుంటే మంచిది.

**2. అక్జీబు వారిని (ఓడరేవు పట్టణము):-** యొప్పే కావచ్చును. రవాణాకు అనుకూలమైనది. అక్జీబు అనగా శూన్యము అని అర్థము. తన్ను తానే రిక్తునిగా చేసికొనిన క్రీస్తును సూచించు చున్నది. ఫిలి 2:5-8వ. క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.

ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగాపుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. ఇశ్రాయేలీయులు తమ్మును తాము తగ్గించుకొని రిక్తునిగా చేసుకొనలేదు కనుక ఆషేరీయులు అక్జీబును స్వాధీనపరచుకొనకపోయిరి.

**3. సీదోను నివాసులను (చేపలు పట్టు స్థలము):-** మార్కు 1:17వ. యేసు నా వెంబడిరండి. మిమ్మును మనుష్యులనుపట్టు జాలరులనుగా చేసెదను అన్నాడు. సీదోను స్వాదీనపరచు కొనకుండుట సువార్త ప్రకటనలో వెనుకబడి మనుష్యులను పట్టకుండుటయే.

**4. అహ్లాబు వారిని (ఫలవంతమైనది):-** రోమా 1:13వ. సహోదరులారా, నేను ఇతరులైన అన్యజనులలో ఫలము పొందినట్లు మీలో కూడ ఫలమేదైనదను పొందవలెనని అనేక పర్యాయములు మీయొద్దకు రానుద్దేశించితిని. అహ్లాబును స్వాధీనపరచుకొనకుండుట అన్యులను ప్రభువుకొరకు సంపాదించుట లేదని తెలుపుచున్నది.

**5. హెల్బా వారిని (ఫలవంతమైనది):-** ఆత్మఫలము. గల 5:22-25వ. అయితే ఆత్మఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసియున్నారు. మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము.

**వెలుగు ఫలము:-** ఎఫే 5:8-13వ. మీరు పూర్వము మందు చీకటియై యుంటిరి. ఇప్పుడైతే ప్రభువు నందు వెలుగైయున్నారు. వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనము, నీతి, సత్యమను వాటిలో కనబడుచున్నది. నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారైయుండక వాటిని ఖండించుడి. ఏలయనగా అట్టి క్రియలు చేయువారు రహస్యమందు జరిగించు పనులను గూర్చి మాటలాడుట యైనను అవమానకరమైయున్నది. సమస్తమును ఖండింపబడి వెలుగుచేత ప్రత్యక్షపరచబడును. కనుక ఈ పట్టణములను స్వాధీనపరచుకొనకపోవుట ఆయా గుణములు లేకపోవుటయే అని తలంచాలి.

**IV. యెహో 19అ.లో జెబూలూనీయులకు కలిగిన స్వాస్థ్యము పంద్రెండు పట్టణములు :-** న్యాయా 1:30వ. జెబూలూనీయులు నహలోలు నివాసులను వెళ్ళగొట్టలేదు. కనానీయులు వారి మధ్య నివసించి వారికి వెట్టిపనులు చేయువారైరి. నహలోలు అనగా బీడు భూమి అని అర్థము.

**1. న్యాయా 1:30వ. జెబూలూనీయులు – బీడు భూమి స్వాధీనపరచు కొనకుండుట:–**
నిర్గ 23:11వ. ఏడవ సంవత్సరము నీ భూమిని బీడు విడువవలెను. అప్పుడు నీ ప్రజలలోని బీదలు తినిన తరువాత మిగిలినది అడవి మృగములు తినవచ్చును.

లేవీ 25:3–7వ. ఆరు సంవత్సరములు నీ చేను విత్తవలెను. ఆరు సంవత్సరములు నీ ఫలవృక్షముల తోటను దాని ఫలములను కూర్చుకొనవచ్చును. ఏడవ సంవత్సరముగా భూమిమి మహా విశ్రాంతి కాలము అనగా యెహోవా పేరట విశ్రాంతి సంవత్సరముగా ఉండవలెను. అందులో నీ చేను విత్తకూడదు; నీ కారు చేల పంటను కోసికొనకూడదు. అది భూమికి విశ్రాంతి సంవత్సరము భూమి యొక్క విశ్రాంతి సంవత్సరము సస్యము నీకును నీ దాసునికి, దాసికి, నీ జీతగానికి నీతో భూమిలో నివసించు పరదేశికిని ఆహారమగును. మరియు నీ పశువులను నీ దేశజంతువులకును దాని పంట అంతయు మేతగా ఉండును. కాని ఇశ్రాయేలీయులు క్రీ.పూ. 606 వరకు భూమికి విశ్రాంతిని ఇవ్వలేదు.

2దిన 36:21వ యిర్మీయా ద్వారా పలుకబడిన యెహోవా మాట నెరవేరుటకై విశ్రాంతి దినములను దేశము అనుభవించు వరకు ఇది సంభవించెను. దేశము పాడుగానున్న డెబ్బది సంవత్సరముల కాలము అది విశ్రాంతి దినముల ననుభవించెను.

క్రీ.పూ. 967 నుండి క్రీ.పూ. 960 వరకు యెరూషలేములో మందిరము నిర్మించి క్రీ.పూ. 959లో సొలొమోను మందిరమును ప్రతిష్ఠించాడు ఆ సందర్భమున జనులలో పాపము చేయని వారు లేరని తప్పు చేసినవారు ప్రార్థించిన యెడల వారి తప్పులు క్షమించుమని దేవుని ప్రార్థించాడు. కాని అదే సంవత్సరము క్రీ.పూ. 959 నుండి క్రీ.పూ. 606వరకు ప్రజలు భూమికి విశ్రాంతినివ్వలేదు. 70 సంవత్సరములు భూమికి విశ్రాంతిబాకీ పడగా దేవుడు ప్రజలను బబులోనుకు చెరకు క్రీ.పూ. 606 నుండి క్రీ.పూ. 536 వరకు పంపి భూమికి విశ్రాంతి నిచ్చాడు. ఈ కాలములో రెండుమూడు తరములవారు చెరలో వుండి బాధింప బడ్డారు. నహలోలు అనగా బీడు భూమి అను అర్ధముగల పట్టణమును ఇశ్రాయేలీయులు స్వాధీనపరచుకొనలేదు. కనుక భూమిని బీడుగా వుంచలేదు. దేవుడు చెప్పినట్లు చేయకపోతే ఎంతటి దు:ఖకరమైన స్థితియో చూడండి.

3. యిర్మీ 4:3వ యూదా వారికిని యెరూషలేము నివాసులకును యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. ముళ్లపొదలలో విత్తనములు చల్లక మీ బీడుపొలమును దున్నుడి. హోషే 101:112వ. ఇదివరకెన్నడు దున్నని బీడు భూమి దున్నుడి.

మత్త 13:22వ. విత్తువాడు విత్తుచుండగా కొన్ని ముండ్లపొదలలో పడెను; కొన్ని మంచి నేలను పడి, ఒకటి నూరంతలుగాను, ఒకటి ఆరు వదంతలుగాను, ఒకటి ముప్పదంతలుగాను ఫలించెను. చెవులు గలవాడు వినునుగాక అని చెప్పెను. ముండ్లపొదలలో విత్తబడినవాడు వాక్యము వినువాడేగాని ఐహిక విచారమును ధన మోసమును ఆ వాక్యమును అణచి వేయును గనుక వాడు నిష్ఫలుడవును. ఇదివరకెన్నడు దున్నని బీడు భూమి దున్నుడి అని దేవుడు చెప్పగా ప్రపంచములో ఉన్న సువార్త ప్రకటింపబడని పట్టణములలో సువార్త ప్రకటించాలి. అయినను లోకములో నేటికీ జరుగవలసినంత సువార్త ప్రకటన జరుగలేదు.

4. హోషే 10:12వ. నీతి ఫలించునట్లు మీరు విత్తనము వేయుడి, ప్రేమ అను కోత కోయుడి. యెహోవాను వెదకుటకు ఇదే సమయము కనుక ఆయన ప్రత్యక్షమై మీ మీద నీతి వర్షము కురిపించునట్లు ఇదివరకు యెన్నడు దున్నని భూమి బీడు భూములు దున్నుడి అన్నాడు. యెహోవాను వెదకిన యెడల నీతి అను ఫలము ఫలించి ప్రేమ అనుకోత కోయుదుము.

**V. యెహోవా 19అ.లో నఫ్తాలీయులకు కలిగిన స్వాస్థ్యము పందొమ్మిది పట్టణములు.** నఫ్తాలీ అనగా పోరాడి గెలుచుట అని అర్ధము. 2తిమో 2:5వ ప్రకారము జెట్టియైనవాడు పోరాడునప్పుడు, నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు నియమ ప్రకారము పోరాడువాడే గెలుచును. బైబిలులో గెలిచినవారు కలరు, ఓడినవారు కలరు.

2. సమూ 24:10-13వ. జనసంఖ్య చూచినందుకై దావీదు మనస్సు కొట్టుకొనగా అతడు నేను చేసిన పని వలన గొప్ప పాపము కట్టుకొంటిని. యెహోవా, కరుణించి, నా దోషమును పరిహరింపుమని యెహోవాతో మనవి చేశాడు. 2 సమూ 24:13లో పాపము చేసిన దావీదు శత్రువుల యెదుట నిలువలేక నీవు మూడు నెలలు ఓడిపోయి పారిపోవుటకు ఒప్పుకొందువా? అని దేవుడు అడిగాడు. దావీదు ఆలాగు వద్దన్నాడు. పాపమునుబట్టి ఓటమి కలుగును.

ఆలాగే యెహో 7:4వ. లో యెహోషువ ఇంచుమించు మూడు వేలమంది జనులతో హాయి మీదికి యుద్ధమునకు వెళ్లెను గాని వారు హాయివారి యెదుట నిలువలేక పారిపోయి ఓడి పోయిరి. యెహోషువ తన బట్టలు చింపుకొని, తానును పెద్దలును సాయంకాలము వరకు యెహోవా మందసము నెదుట నేల మీద ముఖములు మోపుకొని తమ తలల మీద ధూళి పోసికొనుచు అయ్యో, ప్రభువా కనికరించుము; ఇశ్రాయేలీయులు తమ శత్రువుల యెదుట నిలువలేక వెనుకకు తిరిగినందుకు నేనేమి చెప్పగలను. అని ప్రార్థింపగా యెహోవా

యెహోషువతో ఇట్లనెను. నీవేలయిక్కడ ముఖము నేలమోపికొందువు? ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు. నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు. నీవులేచి జనులను పరిశుద్ధ పఱచి ఇశ్రాయేలీయుల మధ్య శాపగ్రస్తమైన దానిని నిర్మూలము చేయు వరకు మీ శత్రువుల యెదటు ఓడిపోవుదురు అన్నాడు. యెహోషువ పోరాడి ఓడిపోయాడు.

1. యెహో 11:13వ. యెహోషువ హాసోరును (నఫ్తాలి గోత్రపు పట్టణము) కాల్చివేసెను గాని అందులో మెట్టలమీద కట్టబడి బలమైనవిగాయున్న పట్టణములను ఇశ్రాయేలీయులు కాల్చివేయలేదు. దీని భావము బలమైనవిగా యున్న పట్టణములను స్వాధీనపరచుకొనక ఓడిపోయిరి. పాపమునకు అనుదిన జీవితములో తావిచ్చిన కారణమున, ఆత్మీయ జీవితము బలముగా లేదు. బలహీనముగా ఉన్నది. అందుకే బలమైన పట్టణములను జయించలేక ఓడిపోయిరి. మన ఆత్మీయ జీవిత మెట్టున్నదో పరీక్షించుకొందము. బలహీనముగా కాక బలమైనదిగా వుంచుకొనవలెనని పాఠము నేర్చుకొందము.

2. న్యాయా 1:32-33వ. నఫ్తాలీయులు బేత్షెమెషు బేతనాతు వారలను స్వాధీనపరచుకొనలేదు. బేత్షెమెషు అనగా సూర్యుని గృహము అని అర్థము. బేతనాతు అనగా అనాతు అను దేవాలయము అని అర్థము. బేత్షెమెషు నివాసులచేత బేతనాతు నివాసుల చేత దేశములో విగ్రహారాధనకు తావిచ్చిరి. దేవుని చిత్త ప్రకారము చేయుట కంటే తమ స్వంత ఇష్టములకు ప్రాముఖ్యత నిచ్చుటయే విగ్రహారాధన. అందుకే స్వాధీనపరచు కొనలేకపోయిరి. ఇందులో విశ్వాసులమైన మనకు పాఠమున్నది.

## ఐగుప్తు నుండి కనాను చేరువరకు కాల వివరములు

| వ. నెం. | రెఫరెన్సు | ప్రయాణము | ప్రయాణ కాలము | మొత్తము కాలము |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1) | నిర్గ 12:7వ. సంఖ్యా 33:3వ. | ఐగుప్తులో రామసేను నుండి బయలుదేరుట | -- | 1-1-15 |
| 2) | నిర్గమ 19:1వ. | రామసేను నుండి సీనాయి అనబడిన హోరేబుకు చేరుట | 2 నె | 1-3-15 |
| 3) | సంఖ్యా 10:11వ. | హోరేబులో నున్న పాలము కాదేషుకు బయలుదేరుట | 11నె 5ది | 2-2-20 |
| 4) | ద్వితి 1:2వ. | హోరేబు నుండి కాదేషుకు 11 రోజుల ప్రయాణం | 11 ది. | 2-3-01 |
| 5) | సంఖ్యా 11:20వ. | కిబ్రోతు హత్తావాలో మాంసము తినుచు గడిపిన ఒక నెల | 1 నెల | 2-4-01 |
| 6) | సంఖ్యా 12:15వ. | హజేరోతులో మిర్యాము కుష్టును బట్టి ఏదు దినములు నిలుచుట | 7 ది. | 2-4-8 |
| 7) | సంఖ్యా 13:25వ. | కనాను వేగుచూచుట | 40 ది. | 2-5-18 |
| 8) | | కాదేషులో వృధాయైన కాలము | 37 సం॥ల 6 నె.+12ది. | 40-1-1 |
| 9) | సంఖ్యా 20:1-28వ. | కాదేషు నుండి బయలుదేరుట | | 40-1-1 |
| 10) | యెహో 4:19వ. | ప్రయాణ కాలము యోర్దాను దాటి గిల్గాలులో దిగుట | 1 సం. 15 ది. | 41-1-15 |

# దేవుని కృప ద్వారా వ్రాయబడిన గ్రంథములు

**కొత్త నిబంధన గ్రంథములు**

1. సువార్త గ్రంథముల పరిచయము
2. పౌలు పత్రికల పరిచయము (అపో. నుండి హెబ్రి వరకు)
3. సార్వత్రిక పత్రికల పరిచయము (యాకోబు నుండి యూదా వరకు)
4. ప్రకటన గ్రంథ పరిచయము

**పాత నిబంధన గ్రంథములు**

5. రూతు గ్రంథ పరిచయము
6. కీర్తనల గ్రంథ పరిచయము (మొదటి భాగము)
7. ప్రసంగి గ్రంథ పరిచయము
8. పరమగీత గ్రంథ పరిచయము
9. యెషయా గ్రంథ పరిచయము
10. యిర్మీయా గ్రంథ పరిచయము
11. యెహెజ్కేలు గ్రంథ పరిచయము
12. దానియేలు గ్రంథ పరిచయము
13. ప్రవక్తల చిన్న గ్రంథముల పరిచయము
14. పాత నిబంధన గ్రంథముల పరిచయము
15. సంఘ చరిత్ర
16. ఇశ్రాయేలు దేశము
17. విశ్వాసపరులగు సైలస్ ఫాక్స్, జార్జి ముల్లర్, హన్ది బర్డ్, అగ్రిప్ప
18. క్రొత్త నిబంధనయందలి పత్రికలలో పరిశుద్ధాత్మని ప్రస్తావన
19. గాస్పల్ అసెంబ్లీ, అనంతపూర్ సంఘచరిత్ర
20. రూతు గ్రంథ ధ్యానము (కెజియా కుమారి)
21. ఎస్తేరు గ్రంథ ధ్యానము (కెజియా కుమారి)
22. ప్రభువు – పరిశుద్ధ స్త్రీలు (కెజియా కుమారి)
23. ప్రభువు – పరిశుద్ధ స్త్రీలు – రెండవ భాగము (కెజియా కుమారి)
24. యెహోషువ గ్రంథ పరిచయము
25. ఎజ్రా గ్రంథ పరిచయము

గమనిక :– ఇంటర్‌నెట్‌లో మా ఆడియో, వీడియో ప్రసంగములు బైబిలు స్కూలు విద్యార్థుల సాక్ష్యములు, పైనున్న పుస్తకముల డౌన్‌లోడ్ కొరకు www.telugubiblestudy.org సందర్శించండి.